తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

బుధవారం 14.02.2024 | సంపుటి : 10 సంచిక : 215 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# మేడిగడ్డకు బీటలు

## నీళ్ల పేరుతో నిధులు దోచేశారు


### కోటి ఎకరాలకు కాదు.. లక్ష ఎకరాలకు కూడా సాగునీరు ఇవ్వలేదు

- నాలుగు కోట్ల ప్రజల ఆశలను వమ్ము చేశారు
- కాళేశ్వరంకోసం రూ.లక్ష కోట్లు ఖర్చు
- నిర్మాణంలో తేటతెల్లమైన నాణ్యతాలోపం
- డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెప్పినప్పటికీ చక్కదిద్దలేదు
- ఏటా విద్యుత్ బిల్లులే రూ.10,500 కోట్లు
- మేడిగడ్డను మోసాలను కేసీఆర్ కప్పిపుచ్చారు
- రీడిజైన్ పేరుతో చేపట్టిన ప్రాజెక్టులో భారీగా అవినీతి
- ప్రజా కోర్టులో చర్చిద్దామని ఆహ్వానించాం
- ప్రాజెక్టు పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**మహదేవపూర్(జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టినా లక్ష ఎకరాలకు కూడా నీరు అందలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో దెబ్బతిన్న ఏడో బ్లాక్‌లోని పియర్స్‌ను మంగళవారం సాయంత్రం ప్రజా ప్రతినిధుల బృందం పరిశీలించింది. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు స్థితిగతులపై ఇన్‌ఛార్జి చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గతేడాది అక్టోబరు 21న మేడిగడ్డ పిల్లర్లు కుంగాయని ఇంజినీర్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. లక్ష ఎకరాలకు నీరు అందక పోయినా.. కేసీఆర్ మాత్రం కోటి ఎకరాలకు నీరు ఇచ్చామని గొప్పలు చెప్పారని విమర్శించారు. నిర్మాణంలో నాణ్యతాలోపం ఉందని డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెప్పినప్పటికీ.. సమస్యను చక్కదిద్దే పని చేయకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏటా విద్యుత్ బిల్లులే రూ.10,500 కోట్లు వస్తున్నాయని తెలిపారు. ప్రాజెక్టు రుణాలు, ఇతర ఖర్చులు కలిపి ఏటా రూ.25వేల కోట్లు అవసరమవుతాయని వివరించారు. "కుంగిన మేడిగడ్డను ఎవరూ చూడకుండా కేసీఆర్ కప్పిపుచ్చారు. ఈసీ అనుమతి పొంది రాహుల్ గాంధీ, నేను మేడిగడ్డను పరిశీలించాం. జరిగిన అవకతవకలపై నీటిపారుదల శాఖ మంత్రి విచారణకు ఆదేశించారు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణలో భారీగా లోపాలు ఉన్నాయని విజిలెన్స్ కమిటీ చెప్పింది. రీడిజైన్ పేరుతో కాళేశ్వరం చేపట్టి భారీగా అవినీతికి పాల్పడ్డారు. తన బండారం బయటపడుతుందని కేసీఆర్ గ్రహించారు. అవినీతి బయటపడకుండా ప్రజల దృష్టి మళ్లించేందుకే నల్గొండలో సభ పెట్టారు. చావు నోట్లో తల పెట్టానని కేసీఆర్ పదే పదే అంటున్నారు. అలా అని భావించే ప్రజలు రెండుసార్లు అవకాశం ఇచ్చారు. ప్రజలు రెండు

మిగతా 2లో..


మేడిగడ్డ బ్యారేజీకి సందర్శనకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్, జూపల్లి, తుమ్మల, ఎమ్మెల్యేలు తదితరులు


కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ బ్యారేజీలోని పదో నంబరు పియర్ దెబ్బతినగా ఏర్పడిన బీటలను చూపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.చిత్రంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు



## భారాస నేతలకు ఏటీఎంలా కాళేశ్వరం

- మేడిగడ్డ నిర్మాణంలో ఎన్నో లోపాలున్నాయి
- తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలి
- రెండు మూడు రోజుల్లో శ్వేత పత్రం
- కేసీఆర్, హరీశ్‌లు మేడిగడ్డకు రావాలి.. హెలికాప్టర్ సిద్ధంగా ఉంది
- ప్రాజెక్టు పర్యటనకు ముందు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో ఎన్నో లోపాలున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 5వ రోజు అసెంబ్లీ సమావేశాలు మొదలవ్వగా.. మంత్రి భట్టి విక్రమార్క ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పై చర్చ మొదలుపెట్టారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలోనూ లోపాలున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు మేడిగడ్డ వాస్తవాలను కళ్లారా చూసేందుకు బీఆర్ఎస్ సభ్యులు కూడా రావాలని కోరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డుతగిలారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..

మిగతా 2లో..



## అంచనా రూ. 2472కోట్లు.. ఖర్చు రూ. 4321కోట్లు

### మేడిగడ్డపై విజిలెన్స్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు

### 133.67 శాతం అంచనాలు పెంచిన గత ప్రభుత్వం

**హైదరాబాద్(జనంసాక్షి):** మేడిగడ్డ బ్యారేజ్‌కు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తెలంగాణ సర్కార్ విజిలెన్స్ విచారణ చేపట్టడంతో అనేక అక్రమాలు బయటపడ్డాయి. కేసీఆర్ సర్కార్ భారీగా అంచనాలను పెంచేసినట్టు విజిలెన్స్ విచారణలో తేలింది. మేడిగడ్డ ప్రాజెక్టు మొదట అంచనా రూ. 2 వేల 472 కోట్లు. ఏకంగా 133.67 శాతం అంచనాలు గత ప్రభుత్వం పెంచేసింది. 4 వేల 321 కోట్లు ఖర్చు చేసింది కేసీఆర్ సర్కార్. ఈ విషయాలను ఆధారాలతో సహా విజిలెన్స్ బయటపెట్టింది.డ్యామ్ కుంగిపోవ డానికి గల అనేక కారణాలు, అనుమానాలను తెరపైకి తీసుకొచ్చింది విజిలెన్స్. డ్యామ్ నిర్మాణం పూర్తయ్యాక కాఫర్ డ్యామ్, షీట్ పైల్స్‌ను తొలగించలేదు. అందువల్లే పియర్స్ కుంగి ఉండొచ్చన్న

మిగతా 2లో..

## కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదు

### ఒక బ్యారేజీ పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారు: హరీశ్

**హైదరాబాద్(జనంసాక్షి):** శాసనసభలో సభా సంప్రదాయాలను ఉల్లంఘించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావుఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారపక్షం మాట్లాడిన తర్వాత ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకపోవడం సభా సంప్రదాయాలకు విరుద్ధమని చెప్పారు. మేడిగడ్డ పర్యటన ద్వారా తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని

మిగతా 2లో..



## కుంగితే ఏమైతది?

### మరమ్మతులు చేసుకుని నీళ్లివ్వండి

- ఇది రాజకీయ సభ కానేకాదు.. పోరాట సభ
- ఆరునూరైనా తెలంగాణకు అన్యాయం జరగనివ్వను
- కృష్ణా జలాలకై చావో రేవో తేల్చుకోవాలి
- నీళ్లు లేకపోతే తెలంగాణ ప్రజలకు బతుకు లేదు
- 24 ఏళ్లుగా పక్షిలాగా తిరిగి రాష్ట్రం మొత్తం చెప్పాను
- తెరాస ప్రభుత్వం వచ్చాకే ఫ్లోరైడ్ సమస్య పోయింది
- ఇప్పుడు నల్గొండ ఫ్లోరైడ్ రహిత జిల్లాగా మారింది
- అన్యాయాన్ని ఊరుకునేది లేదు
- చివరిశ్వాస వరకు పులిలా కొట్లాడతా
- నల్లగొండ సభలో భారాస అధినేత కేసీఆర్



**నల్లగొండ(జనంసాక్షి):** నల్లగొండ వేదికగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. పదవులు శాశ్వతం కాదు.. తెలంగాణ ప్రజల హక్కులు శాశ్వతం.. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షానే ఉంటాం.. అంటూ కేసీఆర్ పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నల్లగొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్‌కు వార్నింగ్‌లు ఇచ్చారు గులాబీ బాస్. ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందేనని అప్పటిదాకా వెంటపడి కొట్లాడుతామన్నారు. వేటాడుతామన్నారు. రైతు బంధు నుంచి పంట బోనస్‌ల దాకా దేన్నీ వదలబోమన్నారు. తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని.. చివరిశ్వాస వరకు పులిలా కొట్లాడతా అంటూ కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పదవులు తప్ప ప్రజల సమస్యలు పట్టవంటూ విమర్శించారు. రైతులను చెప్పుతో కొడుతావా..? తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌నే తిరగనివ్వరా..? ఎన్ని గుండెలు మీకు అంటూ కేసీఆర్ కాంగ్రెస్ పై ధ్వజమెత్తారు. ప్రజలకు తన మీద ఏం కోపం వచ్చిందో తెలియదు కానీ.. పాలిచ్చే ఆవును వదిలేసి దున్నపోతును తెచ్చుకున్నారని కేసీఆర్ కామెంట్ చేశారు. తెలంగాణ వచ్చిన తరువాత విద్యుత్ కోతలు లేకుండా చూశామని కేసీఆర్ అన్నారు. తాము అధికారం నుంచి దిగిపోయిన వెంటనే కరెంట్ కోతలు మొదలయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని

మిగతా 2లో..


ఢిల్లీలోని నిరసనలకు తరలిస్తున్న రైతులపై సరిహద్దు వద్ద నిలువరిస్తూ భాష్పవాయువను ప్రయోగిస్తున్న పోలీసులు

## కదం తొక్కిన కర్షకులు

- ఢిల్లీలో భారీ నిరసనకు అన్నదాత సన్నద్ధం
- శంభు సరిహద్దు వద్ద ఉద్రిక్తత
- రైతులపై బాష్పవాయువు ప్రయోగం
- రాజధాని సరిహద్దుల్లో భారీ ట్రాఫిక్‌జామ్
- సుదీర్ఘ నిరసనకు సిద్ధమైన రైతులు
- ఆరు నెలలకు సరిపడా నిత్యావసరాల సమకూర్పు
- రైతన్నలను ఇబ్బంది పెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోం: రైతునేత టికాయత్ హెచ్చరిక

**ఢిల్లీ(జనంసాక్షి):** తమ డిమాండ్లను నెరవేర్చుకునే లక్ష్యంతో మంగళవారం దేశ రాజధాని ఢిల్లీ దిశగా అన్నదాతలు కదిలారు. ఈ ఉదయం పంజాబ్, హరియాణా నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో నగరానికి బయల్దేరారు. ఈ క్రమంలో కొన్ని కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన నిఘా నివేదిక ప్రకారం.. ఒక్క పంజాబ్నుంచే వందల సంఖ్యలో ట్రాక్టర్లు, వాహనాలు బయల్దేరతాయని, వాటిలో అన్నదాతలు ఆరు నెలలకు సరిపడా ఆహారం, ఇతర సామగ్రిని తీసుకువస్తారని తెలిపింది. కొందరు రైతులు మీడియాతో మాట్లాడుతూ ఇదే విషయాన్ని వెల్లడించారు. ప్రభుత్వం, పోలీసులు తమ సహనానికి పరీక్ష పెట్టినా డిమాండ్లు నెరవేరేవరకు నిరసన కొనసాగిస్తామన్నారు. 'సుత్తి, రాళ్లను పగలకొట్టే పరికరాలతో సహా కావాల్సినవన్నీ మా ట్రాలీల్లో ఉన్నాయి. ఆరు నెలలకు సరిపడా రేషన్, డీజిల్‌తో మేం మా ప్రాంతాల నుంచి బయలుదేరాం' అని ఓ రైతు మీడియాకు

మిగతా 2లో..

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎంఎస్‌పీకి చట్టబద్ధత

### ధర్నా చేస్తుంటే రైతుల్ని పట్టించుకోరా?

### డిమాండ్లు పరిష్కరించాలని మాత్రమే అడుగుతున్నారు

### కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** డిమాండ్ల పరిష్కారం కోసం ఢిల్లీలో నిరసన చేపడుతున్న అన్నదాతలపై టియర్ గ్యాస్ ప్రయోగించడాన్ని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ తప్పుపట్టారు. రాహుల్ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో కొనసాగుతోంది. తాజాగా ఆయన ఓ బహిరంగ సభలో మాట్లాడుతూ రైతులు చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమంపై స్పందించారు. రైతులు కేవలం తమ డిమాండ్లు పరిష్కరించాలని మాత్రమే అడుగుతున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ఎంఎస్ స్వామినాథన్‌కు భారతరత్న ప్రకటించారు కానీ ఆయన

మిగతా 2లో..



## బలప్రయోగం చివరి అస్త్రం కావాలి

సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలి

రైతుల ఆందోళనపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

## తెలంగాణలో బదిలీల పర్వం

40 మంది మున్సిపల్ కమిషనర్లకు స్థాన చలనం

## ఉక్రెయిన్‌పై రష్యా జిర్కాన్ క్షిపణిని ప్రయోగం

## మా భూభాగం నుంచి ఐరాస ఏజెన్సీలు తొలగించండి

ఇజ్రాయెల్ హౌసింగ్, నిర్మాణశాఖ మంత్రి ఆదేశాలు జారీ

## రైతు రుణమాఫీపై అధికారుల అధ్యయనం

రైతుల అప్పుల వివరాలు సేకరిస్తున్న అధికారులు

డేటా రాగానే రుణమాఫీ అమలుచేస్తాం

ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తాం

ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి కీలక ప్రకటన

పై వార్తలు 2లో




## ప్రజల శ్రేయస్సు కోసమే 'పీఎం సూర్య ఘర్'

- ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నదే లక్ష్యం
- నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో సబ్సిడీల జమ
- పథకాన్ని ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(జనంసాక్షి):**సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా ఈసారి బడ్జెట్‌లో కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే.దాని అమలుదిశగా కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్తును అందించేందుకు వీలుగా 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని ప్రారంభించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీస్వయంగా ప్రకటన చేశారు. ఇందుకోసం సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. "మరింత స్థిరమైన అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన' పథకాన్ని

మిగతా 10లో..

# అసైన్డ్ భూములపై రియల్ గద్దలు

**ఖమ్మం జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు...ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. ఖమ్మం డివిజన్‌లో వందలాది ఎకరాల భూములు ప్రైవేటు వ్యక్తుల చేతిలో ప్లాట్లుగా మారాయి. అసైన్డ్‌మెంట్ భూముల సర్వే నెంబర్లను విభజిస్తూ రియల్టర్లు ఎక్కడిక్కడ ఇండ్ల నిర్మాణ వ్యాపారానికి తెరలేపారు. 38 ఎకరాల ప్రభుత్వ భూమిని అసలు యజమానులకు తెలియకుండానే అమ్మేస్తున్నారు. ఈ విధంగా దాదాపు రూ.100 కోట్ల భూములను హాంఫట్ చేసినట్టు సమాచారం.**

– ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :



- గత ప్రభుత్వంలో రూ.100 కోట్ల భూముల కబ్జా
- మాజీ మంత్రి జోక్యంతోనే నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు
- రెవెన్యూ మంత్రి దృష్టిసారిస్తేనే బాధితులకు న్యాయం!

### పేదలకు పంచిన భూముల వివరాలు

| క్రసం. | రైతు పేరు | విస్తీర్ణం(ఎకరాల్లో) | సర్వేనెం. | కులం |
|---|---|---|---|---|
| 1) | అక్కి భాగ్యమ్మ | 2.17 | 189/3 | బీసీ |
| 2) | అక్కి తులస్యమ్మ | 4.13 | 189/4 | బీసీ |
| 3) | బడగండ్ల లచ్చయ్య | 3.29 | 198/2 | బీసీ |
| 4) | లావుద్య మంగమ్మ | 2.8 | 184/2 | ఎస్టీ |
| 5) | దారావత్ కమ్ని | 2.13 | 184/3 | ఎస్టీ |
| 6) | వాంకుడోత్ .. | 1.39 | 184/4 | ఎస్టీ |
| 7) | వాంకుడోత్ .. | 1.33 | 184/5 | ఎస్టీ |
| 8) | బాణోత్ బాజీ | 2.36 | 184/6 | ఎస్టీ |
| 9) | బాణోత్ కేస్లీ | 2.11 | 184/7 | ఎస్టీ |
| 10) | బాణోత్ మంగతాయి | 1.29 | 184/8 | ఎస్టీ |
| 11) | బాణోత్ జానకి | 1.37 | 189/2 | ఎస్టీ |
| 12) | బోడా గంసీ | 1.06 | 187/2 | ఎస్టీ |
| 13) | బాణోత్ చుక్కమ్మ | 4.24 | 196/1 | ఎస్టీ |
| 14) | బాణోత్ సక్కుబాయి | 4.25 | 196/2 | ఎస్టీ |



ఖమ్మం అర్బన్ మండలంలోని మల్లెమడుగు రెవిన్యూ పరిధిలో ఆయా సర్వే నెంబర్లలో 38 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. 3045/75 సీలింగ్ ద్వారా తీసుకున్నారు. 3057/89 ద్వారా 14 మందికి అసైన్‌మెంట్ పట్టాలు ఇచ్చారు. హెచ్5/201/1990 ద్వారా గ్రామ నక్షాలో కేటాయింపులు జరిపారు. హక్కుదారులకు సప్లమెంటరీ సేత్వార్ జారీ చేసారు. అప్పటి నుంచి ప్రభుత్వం ఇచ్చిన భూమిని సాగు చేసుకున్నారు.వ్యవసాయ యోగ్యం కాని భూములను యజమానులు సాగు చేయకుండా వదిలేసారు. అర్బన్ మండలం మల్లె మడుగు రెవెన్యూలో సిరిపురపు నర్సయ్య నుంచి సీలింగ్ యాక్టు కింద 1975లో అప్పటి ప్రభుత్వం 38 ఎకరాల భూమిని ఫైల్ నం. 3045/ కెఎమ్ ఎమ్/75 ద్వారా సీలింగ్ విధించింది. ఈ భూమిని ఆర్డీఓ కార్యాలయంలోని ఫైల్ నం.3057/89 ద్వారా 17-8- 1989 నుంచి 1990 వరకు ఫైల్ ప్రకియ ముగిసింది. పేదలకు పట్టాలిచ్చారు. ఈ మొత్తం భూమిని 14 మంది పేదలకు ఈ భూమిని పంచారు.

ఖమ్మం దినదినాభివృద్ధి చెందుతుండటంతో భూములకు డిమాండ్ పెరిగింది. దాంతో కొందరు భూఖబ్జాదారులు ఈ భూములపై కన్నేశారు. కొంతమంది రియల్టర్లు ప్రభుత్వ భూములను కబ్జా చేసారు. భూ యజమానులు మృతి చెందడంతో అప్పటి పరిస్థితుల వల్ల ప్రభుత్వం ఇచ్చిన భూమి తమ ఆధీనంలోనే ఉంటుందని భావించారు. వాస్తవానికి ప్రభుత్వం ఇచ్చిన ఏ తరహా భూములైన క్రయ, విక్రయాలు చేయడానికి వీలు లేదు. కొంత కాలం నుంచి రియల్టర్లు ప్రభుత్వ భూముల్లో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. 38 ఎకరాల ప్రభుత్వ భూమిని అసలు యజమానులకు తెలియకుండానే ప్లాట్లుగా మార్చేసారు. వాస్తవానికి ప్రభుత్వ భూములు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిషేధిత జాబితాలో నమోదు చేస్తారు. ఈ భూములను ఎవరు అమ్మినా, కొన్నా అవి రిజిస్ట్రేషన్ కాకుండా నిలిపి వేస్తారు.

జిల్లాలో కొన్ని శాఖల అధికారులు కాసులకు కక్కుర్తి పడి నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూములకు ఎసరు పెట్టారు. ప్రస్తుతం అసైన్‌మెంట్ భూములున్న ప్రాంతంలో ఎకరానికి రెండు కోట్ల రూపాయల పైగా ధర పలుకుతున్నది. తిమ్మిని బమ్మిని చేయడంలో కొందరు అధికారులు సిద్దహస్తులుగా అవతారం ఎత్తడంతో అసైన్డ్ చేసిన భూములు ఇళ్ల స్థలాలుగా మారాయి. సంబంధిత అసైన్డ్ పొందిన రైతు కుటుంబ బాధ్యులు తమ భూములు తమకు ఇప్పించాలని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కొందరు అధికారులు, రియల్టర్లు మాత్రం ప్రభుత్వ భూములకు బై నెంబర్లు వేసి కోట్ల రూపాయలు జేబులు నింపుకున్నారు. మల్లెమడుగు రెవెన్యూ పరిధిలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వం భూమిలేని నిరుపేదల అభ్యున్నతి కోసం భూములు కేటాయిస్తే అధికారులు అడ్డదారుల్లో అక్రమార్కులకు కొమ్ముకాసి ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదల భూములను గుర్తించి అసలైన వారసులకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది. ఈ భూములను సాగు చేయాలంటే ఇక్కడ నీళ్ల సౌకర్యం లేదు. అడవిలాగా ఉన్న సమయంలో ఇంటి పెద్ద దిక్కు ఆరోగ్యం క్షీణించడంతో వారి సేవ చేసుకుంటు ఉండాల్సి రావడం, భర్త లేకపోవడంతో వలస వెళ్లి పిల్లల చదవు పూర్తి చేయించి, తిరిగి వచ్చి చూస్తే తమ భూముల్లో భాగాలుగా చేసి రాళ్లు పాతి ఉండటంతో లబ్దిదారులు బోరుమంటున్నారు. ఏ అధికారిని కలిసినా గాని ఫలితం లేకుండా పోయిందని, కొందరు అధికారులు అందరు భూ ఖబ్జా దారులకు అమ్ముడు పోయారని బాధితులు వాపోతున్నారు. రాజకీయ అండను అడ్డు పెట్టుకొని పేదల జీవితాలతో చెలగాటం ఆడారు. ఈ భూములు పేదలకు పంచారని కాణిగెట్టు రైతులే సాక్ష్యంగా ఉన్నారు. బీసీల భూములు అలాగే ఉన్నప్పటికి, ఎస్టీల భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఈ ఆక్రమణలకు సంబంధించి అనేక మంది అధికారుల ప్రమేయం కూడా వుంది. ప్రభుత్వం వెంటనే రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా దీనిపై విచారణ జరిపి ఎస్టీల భూములు తిరిగి కేటాయించాలి. ఎస్టీల పక్షపాతిగా నేటి ప్రభుత్వం నిలవాలనే డిమాండ్ బలంగా వినపడుతున్నది. గతం నుంచి నేటి వరకు పలు రాజకీయ పార్టీలు మారిన కొందరు నాయకులు ఈ ఖబ్జాకు తెరలేపినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 38 ఎకరాల్లో దాదాపుగా 29 ఎకరాలు, కోట్లు విలువ చేసే భూమి ఖబ్జా కోరల్లో చిక్కుకొని వుంది. ఈ భూమిని ప్లాట్లు చేసి అనేక మంది పేదల డబ్బులను మింగేశారు. ఈ విలువైన భూమి అమ్ముకొని వచ్చిన డబ్బుతో దర్జాగా కూర్చొని రాజకీయాలు చేస్తున్నారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం పీడీ యాక్టు కింద కేసు నమోదు చేయాల్సి ఉంది.

### స్వాధీనం చేసుకోకుండా ఆగిపోయిన జిల్లా యంత్రాంగం

అన్యాక్రాంతం అయిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటూనే మధ్యలో ఆగిపోయింది. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, గతంలో పని చేసిన అర్బన్ తహసిల్దార్ శైలజ, ఆర్డీఓ రవీంద్రనాథ్‌లు నాడు ప్రభుత్వంలోని ముఖ్యనేతకు భయపడి స్వాధీనం చేసుకోకుండా మధ్యలో వదిలేసారని సమాచారం. చిన్న షెడ్లను కూల్చడంతో పాటు నకిలి పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించేందుకు సహకరించిన అధికారుల పై చర్యలు తీసుకునేందుకు నేటి ప్రభుత్వం సిద్ధ పడాలి. భూ వ్యవహారాల్లో కబ్జాలకు పాల్పడిన అనేక మందికి ఊచలు లెక్కపెట్టిస్తున్న ప్రభుత్వం ఈ భూమి విషయంలో మీనమేషాలు లెక్కపెట్టడం వెనుక ఉన్న ఆంతర్యం అర్థం కాకుండా ఉంది. ఇందులో ఉన్నతాధికారులకు సైతం వాటాలున్నట్లు సమాచారం. ఇప్పటికే అనేక మంది ఖమ్మం నగరానికి కూత వేటు దూరంలో వున్న మల్లె మడుగు రెవిన్యూలో సర్వే నం.196, 189 ల్లో 19.05 ఎకరాలను గత ప్రభుత్వం పేదలకు పంచిన సుమారు రూ.100 కోట్ల విలువైన అన్యాక్రాంతం అయిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వ అసవరాలకు వినియోగించుకొనే అవకాశం ఉంది. సంబంధిత బాధితులకు న్యాయం చేస్తే ఈ ప్రభుత్వానికి రుణపడి ఉంటారు.

# భూములు కోల్పోతున్న రైతుల నిరసన



**ముత్తారం, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** జాతీయ రహదారి ఎన్‌హెచ్ 163జి ద్వారా భూములు కొల్పోతున్న ముత్తారం మండల కేంద్రంలోని రైతులు మంగళవారం నిరసనకు దిగారు. ముత్తారం గ్రామ శివారులోని వ్యవసాయ భూముల రైతులతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం ఒంటి గంటకు ఆర్‌డిఓ హనుమాన్ నాయక్ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని తెలిపారని, అనుకున్న సమయం కంటే ఒక గంట ముందు వచ్చి సమావేశాన్ని ఏర్పాటు చేసి, రైతులతో కాకుండా అక్కడున్న ఇద్దరు ముగ్గురుతోనే సమావేశం నిర్వహించారని మిగతా రైతులు ముందు తెలిపిన సమాచారం ప్రకారం భూములు కోల్పోతున్న రైతులు గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకునే సరికి అక్కడ ఉన్న వారితో ఫొటోలు తీసుకొని వెళ్లిపోతుంటే, అప్పుడే చేరుకున్న రైతులు సమావేశం అని తెలిపి, అసలు రైతులకు నష్టపరి హారంపై ఏమీ చెప్పడకుండా వెళ్లిపోతున్నారని నిలదీశారు. దీంతో ఆర్డీఓ తమ చేతుల్లో ఏమీ లేదని, అంతా చట్ట ప్రకారం జరుగు తుందని బదులిచ్చారని, గత సంవత్సరం ఇదే గ్రామ పంచాయతీలో జరిగిన సమావేశంలో ఆర్డీఓ సర్వేలో జరిగిన తప్పుల గురించి రైతుల నుంచి అర్జిలు తీసుకొని వాటిని ఇంత వరకు పరిష్కరించలేదని రైతులు మండిపడ్డారు. ఇప్పటి వరకు పలు మార్లు ఈ విషయంలో అర్జిలు ఇచ్చిన కూడా ఎలాంటి పరిష్కారం చూపకుండా ఇప్పుడు రైతులతో సమావేశమని చెప్పి, అందరూ రైతులు రాక ముందే అక్కడున్న ఒకరిద్దరు రైతులతో ముందుగా సమావేశం ఏర్పాటు చేసి తూతూ మంత్రంగా చేపట్ట డం, దీనిపై ప్రశ్నిస్తే కోర్టుకు వెళ్లి తేల్చుకోండని నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయంగా నష్టపరిహారం ఇచ్చేంత వరకు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని కరాకండిగా చెప్పారు. కార్యక్ర మంలో రైతులు పి.సుధాకర్ రెడ్డి, నూనేటి క్రిష్ణ, ఎం.లింగయ్య, ఎ.మధునయ్య, పి.కమల, తాటిపాముల శంకరయ్య, పి.శ్రీను, పి.వరారెడ్డి, ఎస్.రాజమల్లు, పింగిలి ప్రభార్ రెడ్డి, మందల శ్రీనివాస్, మందల సుగుణ, పందుల రాజు తదితరులున్నారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు బైంసా ఆల్ఫోర్స్ విద్యార్థిని ఎంపిక



**భైంసా ఫిబ్రవరి 13(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్మల్‌లోని జేవిఎన్ఆర్ పాఠశాలలో జిల్లా స్థాయి పాటల పోటీలలో బైంసా పట్టణ ఆల్ ఫోర్స్ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని కోమల్ ప్రథమ బహుమతి సాధించింది. 28న రవీంద్ర భారతిలో నిర్వహించే కార్యక్రమంలో విద్యార్థిని పాల్గొననుంది. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన కోమల్‌ను ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అభినందించారు.



### సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్‌కు సన్మానం

**నల్లగొండ, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులుగా నల్గొండ జిల్లా నుండి మహబూబ్ నగర్ కు బదిలీ అయిన పి.శ్రీనివాస్‌కు అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్(రెవెన్యూ),జిల్లా అధికారులు సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయం లో ఘనంగా సన్మానించారు. వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారిగా 5 సంవత్సరాల 9 నెలలు జిల్లాలో సేవలు అందించారని కొనియాడారు. పి.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు, అందరి సహకారంతో విధులు నిర్వర్తించానని, సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

### తెల్లచేపల పెంపకంలో మెళకువలపై శిక్షణ





**ఖమ్మం, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** పాలేరు మత్స్య పరిశోధన కేంద్రంలో తెల్లచేపల పెంపకంలో మెరుగైన యాజమాన్య పద్ధతులపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. యన్. రాజన్న, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ .ఎం. శ్యాం ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా తెల్ల చేపల పెంపకంలో మెరుగైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ కరదీపికను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.రాజన్న మాట్లాడుతూ తెలంగాణలో చేపల పెంపకం ప్రాముఖ్యత చేపలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వలన కలుగు ఉపయోగాల గురించి, తెలంగాణ రాష్ట్రం చేపల ఎగుమతుల, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని వినియోగించుకొని లబ్ధి పొందాలని రైతులకు తెలియజేశారు. డాక్టర్ ఎం.శ్యాంప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణలో చేపల పెంపకం ప్రస్తుత పరిస్థితి అనుకూల అంశాలు వనరుల గురించి, చేపల పెంపకం ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వివరించారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా డాక్టర్ జి.గణేష్, మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ తెలంగాణలో తెల్ల చేపల పెంపకంలో తెల్ల చేపల రకాలు వాటి ఆహారపు అలవాట్ల గురించి రైతులకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.రాజన్న, కృషి విజ్ఞాన కేంద్రం, ప్రధాన శాస్త్రవేత్త, డాక్టర్ ఎం.శ్యాంప్రసాద్, మత్స్య పరిశోధన కేంద్రం, పాలేరు సీనియర్ సైంటిస్ట్, డాక్టర్ జి.గణేష్, మత్స్య శాస్త్రవేత్త, డాక్టర్ రాజు, డాక్టర్. శశాంక్, డాక్టర్ సాయికిరణ్ పాల్గొన్నారు.

### ఏసీబీ వలలో శామీర్‌పేట తహాశీల్దార్



**శామీర్‌పేట్, ఫిబ్రవరి (జనం సాక్షి):** శామీర్ పేట్ తహాశీ ల్దార్ సత్యనారాయణ మంగళవారం భూమి పాస్ బుక్ కొరకు 10 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబి అధికారులకు ఎమ్మార్వో కార్యాలయంలో పట్టుబడ్డాడు. గచ్చిబౌలికి చెందిన మొవ్వ రామ శేషగిరి వ్యక్తికి చెందిన భూమి శామీర్ పేట్ మండలంలోని లాల్ గడి మలక్‌పేట్‌లో 29 ఎకరాల భూమిఉంది. దానికి సంబంధించిన ధరణిలో అప్‌లోడ్, పట్టాదారు పాస్ బుక్ జారీ చేసేందుకు ఎమ్మార్వో సత్యనారాయణ 10 లక్షల రూపాయలు లంచం అడిగాడు. దాంతో బాధితుడు శేషగిరి ఏసీబీకి ఆశ్రయించాడు. ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎమ్మార్వో సత్యనారాయణ ఆదేశాల మేరకు డ్రైవర్ భద్రి లంచం తీసుకుంటుండగా అధికారులు అతడిని రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఎమ్మార్వో సత్యనారాయణ, డ్రైవర్ భద్రిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఎమ్మార్వో తూంకుంటలో ఉంటున్న ఇళ్లును, అతని స్వగ్రామంలో ఉంటున్న ఇళ్లను తనిఖీలు చేపడుతున్నట్లు ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీ తెలిపారు.

బాధితుడు రామ శేషగిరి మాట్లాడుతూ లాల్ గడి మలక్ పేట్ లో ఉన్న 29 ఎకరాల భూమిని ధరణిలో నమోదుకు, పాస్ బుక్ కొరకు శామీర్ పేట్ ఎమ్మార్వో సత్యనారాయణ ను గత సంవత్సరం సంప్రదించగా ఓ హెూటల్‌లో 10 లక్షలు తీసుకొని సంవత్సరామంతా కార్యా లయం చుట్టూ తిప్పించుకొని పని చెయ్య లేదన్నారు. మళ్ళీ ఎమ్మార్వో ను కలిస్తే ఇంకా 30 లక్షలు ఇమ్మని డిమాండ్ చెయ్యడంతో ఏసీబీ ని ఆశ్రయించి మంగళవారం రోజు 20 లక్షల చెక్కు,10 లక్షల రూపాయలు తీసుకురాగా ఎమ్మార్వో సత్యనారాయణ ఆదేశాలతో డ్రైవర్ భద్రి డబ్బులు తీసుకొని కారులో పెడుతుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

### భూమ్మీద పడే ప్రతి వర్షపు నీటిబొట్టును ఒడిసి పట్టుకోవాలి


- భూగర్భ జల శాఖ సహాయ సంచాలకులు సతీష్ యాదవ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 (జనం సాక్షి) :** భూమ్మీద పడే ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టుకుని భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ భూగర్భ జల శాఖ సహాయ సంచాలకులు సతీష్ యాదవ్ అన్నారు. భూగర్భ జల శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు క్రింద భూగర్భ జలాల నిర్వహణ, నియంత్రణ, స్థిరమైన అభివృద్ధి అంశాలపై మంగళవారం మాచారెడ్డి మండలం భవానిపేట లో నిర్వహించిన అవగాహన సదస్సులో మాటాడుతూ నీటిని పొదుపుగా వాడుకుంటూ భావితరాలకు అందించవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా నీటి ఆవశ్యకత, భూగర్భ జలాల సంరక్షణ, పెంపుదలకు తీసుకోవలసిన పద్ధతులు, వాల్టా చట్టం, తదితర అంశాలపై రైతులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,, జిల్లా పశు వైద్య అధికారి సింహారావు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజు, ఎంపీటీసీ,మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### గ్రామీణ భారత్ బంద్‌లో ఉపాధి కూలీలు పాల్గొనాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



**కరీంనగర్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** ఈ నెల 16న జరుగు గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ నెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొంటారని పనులు బంద్ చేయాలని కోరుతూ డిఆర్డీవో శ్రీలతకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇచ్చారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పక్కన పెట్టి రైతు,వ్యవసాయ,కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ పెట్టుబడిదారీ వర్గాలకు కొమ్ము కాస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిందని, పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసి 4 లేబర్ కొడులను తెచ్చారని, ఉద్యోగాల భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకుండా పోయాయని,పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో బతుకు భారం అయ్యి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు.రైతు సంక్షేమాన్ని వదిలి కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా రైతులు వరి వ్యవసాయ భూముల్లో కూలీలుగా మారే చట్టాలు తెచ్చిందని విమర్శించారు. దేశంలోని పేద వర్గాలకు చేతి నిండ పని కల్పించాలనే లక్ష్యంతో పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను నరేంద్రమోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తోందని అందులో భాగంగానే ప్రతి బడ్జెట్లో కేటాయింపుల్లో కోత పెడుతున్నారని,కూలీలను ఉపాధి పనులకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేల 16 దేశ వ్యాప్తంగా జరుగుతున్న కార్మికుల సమ్మె,గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో అన్ని స్థాయిల్లో రైతులు, వ్యవసాయ కూలీలు,ఉపాధి కూలీలు, వివిధ రంగాల్లో పని చేస్తున్న కూలీలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు నాయకులు కంది రవీందర్ రెడ్డ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ మంచిని కోరుతుంది.. హింసను కాదు!



ఏదో పాశ్చాత్య సంస్కృతిలో ఏదో ఒక ప్రత్యేక సందర్భాన్ని తీసుకుని భారతీయ వ్యవస్థలోని ఆధునిక పోకడలు దానికి శాస్త్రీయతను అడ్డుపెట్టుకుని ప్రేమ వివాహాలు కుటుంబ బంధాల్లో కార్చిచ్చు లేపుతున్నాయి.

ప్రేమ ముసుగులో టీనేజ్ కుర్రాళ్ళు తమ భవిష్య త్తును అంధకారంలోకి నెట్టేస్తున్నారు. అసలు ప్రేమ లేక ముందు జీవన విధానం కొనసాగలేదా? ప్రేమకు ఆకర్షణకు తేడాను గమనించలేదు. మనదేశంలో కుల వివక్షను నిర్మూలించడానికి కులాంతర వివాహాల ను ప్రోత్సహించి నగదు పురస్కారాన్ని అందించారు. ఒకప్పుడు ఇప్పుడు మీడియా, సినిమా, సోషల్ మీడియా ప్రభావితంతో స్కూల్ పిల్లలు సైతం ప్రేమ గురించి చర్చించుకుంటున్నారు. కాలేజీ జీవితంలో ప్రేమ, బాయ్ ఫ్రెండ్, గర్ల్ ఫ్రెండ్ తప్పని సరిగా మారింది. సైకో మనస్తత్వంతో ఎదుటి వారి ప్రేమ ను అర్థం చేసుకోకుండా, అభిప్రాయాలను గౌరవించకుండా తనకు దక్కకపోతే ప్రాణాలను సైతం తీసేస్తున్నారు. అసలు ప్రేమించే ధైర్యం ఉంటే వ్యక్తీకరించి నిలుపుకోవాలి. అసలు ఆర్థిక స్థిరత్వం లేకుండా, ఆకర్షణతో ఒక్కటి అయ్యి వాస్తవం లోని జీవిత నికి లంకెకుదురక,దానికి తోడు అపనమ్మకంతో విడాకులు లేదా వియోగం తట్టుకోలేక బలవన్మరణాలు చెందుతున్నారు. కొందరు ప్రేమించి మోసం చేస్తున్నారు. ప్రియుడు ఇంటి ముందు ధర్నాలు మనం చూస్తూనే ఉన్నాం. కొందరు దళిత స్త్రీలను లైంగిక అవసరాలు తీరిన తర్వాత పెళ్లి పేరు ఎత్తగానే బెదిరిస్తున్నారు. కొందరు తల్లిదండ్రులు కుల దురహంకారంతో పరువుహత్యలు, సుపారీ హత్యలు చేస్తున్నారు. ఒక లైలా ఒక మజ్ను, ఒక దేవదాసు కాదు మనకు కనిపించని, బయట ప్రపంచానికి తెలియని నిజమైన ప్రేమికులు ఎందరో ఉన్నారు. ప్రేమించడం ఒక వ్యామోహంగా కాకుండా త్యాగాన్ని గుర్తించని నిలుపుకోవాలి. తల్లిదండ్రులను ఒప్పించి పెళ్లి చేసుకోవాలి. ప్రభుత్వం కళాశాలలో మానసిక వైద్యులను నియమించాలి. ప్రేమ కోసం ఉన్మాదాన్ని సృష్టించే సినిమాలు నిషేధించాలి. ప్రేమ అనేది అత్యంత పవిత్రమైనది. తల్లిదండ్రులు ఒక వయస్సు వచ్చే వరకు మిమ్మల్ని ఒక స్థాయికి తెచ్చిన వారిని గౌరవించండి. ఎట్టి పరిస్థితుల్లో తల్లిదండ్రులు భయం పెట్టకుండా వారి అభిప్రాయాలను గౌరవించాలి. ఒక రాముడు సీత దాంపత్యం, కృష్ణుడు రుక్మిణిల ప్రేమ శంకరుడు పార్వతి ఇలా ఎందరో పవిత్ర ప్రేమకు నిదర్శనం.

ప్రేమ ఒక్కరోజు ప్రదర్శించే వస్తువు కాదు ఎడు ఆడుగులతో ఆస్తి అంతస్తులు, కుల మతం కొలమానం కాకుండా రెండు హృదయాలు శాశ్వతంగా పెను వేసుకొనే ఆత్మీయ బంధం. పవిత్రమైన మనుషుల మనుసుల కలయిక.



**ఉమాశేషారావు వైద్య,**
**లెక్చరర్**

# సీఎంపీఎఫ్‌లో 900 కోట్ల కుంభకోణం!

*కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపీఎఫ్)లో భారీ కుంభకోణం జరిగింది. దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్( డిహెచ్‌ఎఫ్‌ఎల్)లో సిఎంపీఎఫ్ 900 కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెట్టారు. ఇప్పుడు ఆ ఫైనాన్స్ సంస్థ దివాలా తీయడం తో అసలుకే మోసం అయిపోయింది. కేంద్ర సర్కార్ ఇప్పుడు ఆ మొత్తం ను రైట్ అఫ్ చేస్తాము అంటోంది. కేంద్రం అలాంటి సందర్బంగా ఆ మొత్తం సిఎంపీఎఫ్ కు ఇవ్వాలని ఇప్పుడు బిఎమ్మెఎస్ డిమాండ్ చేస్తుంది.ఈ అవినీతిపై సిబిఐ దర్యాప్తు జరిపించాలని బిఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.*







సోమవారం సిఎంపీఎఫ్‌లో జరిగిన 900 కోట్ల రూపాయల కుంభకోణంపైన సీబీఐ ద్వారా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కార్మికుల కష్టార్జితమైన సిఎంపీఎఫ్ సొమ్మును దోచుకోవడానికి ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించబోమని తెలిపారు. అలాగే సిఎంపీఎఫ్ కార్యాలయం మొత్తం కూడా ప్రక్షాళన చేయాలని కోరుతూ అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో ఝార్ఖండ్‌లోని రాంచీ సిఎంపీఫ్ ప్రాంతీయ కార్యాలయం వద్ద భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు.

సిఎంపీఎఫ్‌లో జరిగిన అవినీతి సొమ్మును రాబట్టి అవినీతికి పాల్పడిన అధికారులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ అవినీతి పోరాటంపై మిగతా కార్మిక సంఘాలు రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలని బిఎంఎస్ కోరింది. తమ పోరాటానికి మద్దతుగా నిలవాలని పేర్కొన్నారు.ఈ అవినీతిపై పి.మాధవ నాయక్ కార్యదర్శి ఎబికెఎమ్మెఎస్ -బిఎమ్మెఎస్ , కార్యదర్శి యాదగిరి సత్తయ్య అధ్యక్షులు టీ.ఎస్.పవన్ కుమార్ ప్రధాన కార్యదర్శి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నేతలు మాట్లాడుతూ ఈ సిఎంపీఫ్ అవినీతికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి కార్మికులు, అధికారులు, అధికార సంఘాలు నోరు మెదపకపోవడం శోచనీయమని వారు పేర్కొన్నారు.

సీఎంపిఎఫ్‌లో జరుగుతున్న అవినీతి కేవలం కార్మికుల సొమ్ము మాత్రమే కాదు, ఇది అధికారులు కార్మికులు ఉమ్మడిగా కష్టపడి రక్తాన్ని చెమటగా మార్చి దాచుకున్న డబ్బు అనేది స్పష్టం!ఈ పోరాటాన్ని ఉధృతం చేసి సీఎంపిఎఫ్‌లో జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేసి సిబిఐ విచారణ జరిపించాలని బిఎమ్మెస్ నేతలు పేర్కొన్నారు. కార్మికులు అందరు సిఎంపీఎఫ్ అవినీతి పైన జరుగుతున్న పోరులో కలిసి రావాలి.

### 4 లక్షల కోట్ల మిస్లినీయస్?

గతంలోనూ వందల కోట్ల సిఎంపీఎఫ్ సస్పెన్షన్ అకౌంట్స్ లోని (కొద్ది రోజులు బొగ్గు సంస్థల్లో ఉద్యోగాలు చేసి, డిస్మిస్ అయిన, పనులు వదిలేసి, వారికి రావాల్సిన పీఎఫ్ లను తీసుకొని కార్మికుల డబ్బులు) మొత్తం పైనా మాయమైన ఆరోపణలున్నాయి. దశాబ్దాల క్రితం పీఏ సంగ్మా బొగ్గు శాఖ మంత్రిగా ఉన్న సమయంలో పార్లమెంట్ లో ఆయనే ప్రస్థావించారు.ఆ మిస్లేనియస్ అమౌంట్ నాలుగు లక్షల కోట్లు అయిందని తెలుస్తున్నది.ఈ లెక్కలను కూడ తేల్చాలి!సిఎంపీఎఫ్ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలకు సంబంధించి వాటి భవనాలు, భూమికి సంబందించిన ఆస్తుల పైనను వివరాలు సేకరించి ప్రకటించాలి.ప్రతీ ఒక్కటి ఆన్లైన్ చేస్తున్న సందర్భంగా చాలా అవకతవకలు, కుంభకోణాలు వెలుగు చూసే పరిస్థితి ఉన్నది.



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# కెసిఆర్ పరిపాలకుడా! ఉద్యమకారుడా!

*భారతదేశ చరిత్రలో సుదీర్ఘకాలం ప్రజా పోరాటం చేసిన చరిత్ర కలిగిన తెలంగాణ ఉద్యమం 1969 లో ప్రారంభమయ్యింది. ఈ ఉద్యమం ఆంధ్ర వలసవాద పెత్తందారి పరిపాలనకు వ్యతిరేకంగా సుమారు 60 సంవత్సరాల పాటు 1969 నుండి 2014 వరకు సాగిన మహాప్రస్థానం తెలంగాణ ఉద్యమం. ఈ ఉద్యమంలో మొదటి దశ 1969 నుండి 2000వరకు, 2001 నుండి 2014 వరకు రెండో దశ ఉద్యమం కొనసాగింది. మొదటి దశ ఉద్యమంలో 369 మంది విద్యార్థులు యువకులు ఆత్మ బలిదానం చేశారు. మలిదశ ఉద్యమంలో 1200 మంది తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి అసువులు భాషరు. ఇంతమంది ఆత్మ బలిదానాల పునాదులపై నిర్మింపబడ్డ తెలంగాణ రాష్ట్ర సాధన 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఆవిర్భవించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర నిర్మాణం, పరిపాలన వ్యవహారం ఉంటుందని తెలంగాణ ప్రజలు పది సంవత్సరాలుగా ఎదురుచూశారు.2014లో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు(కెసిఆర్) తమ 14 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమానికి బహుమతిగా రాష్ట్ర పరిపాలన వ్యవహారాల పగ్గాలను చేతబట్టినారు.*



తెలంగాణ మలిదశ ఉద్యమం, మొదటి దశ దగా పడ్డ తెలంగాణ ఉద్యమం ఈ రెండు ఉద్యమాలను కలిగల్పి నీళ్లు నిధులు నియామకాలు పేరుతో వచ్చిన తెలంగాణ రాష్ట్రం దగా పడ్డ తెలంగాణ ప్రజల ఆశయాలు అని చెప్పాలి. ఎంతో కాలంగా సుమారు 60 సంవత్సరాల పాటు ప్రజా ఉద్యమం కొనసాగిన చరిత్ర ప్రపంచంలో తెలంగాణ ఉద్యమం ఒకటే అని చెప్పవచ్చు. తెలంగాణ ఉద్యమం ఫ్రెంచ్ విప్లవం ఒకే మాదిరిగా ఉంటాయి 1769లో వచ్చిన ఉద్యమం అక్కడ నియంత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం పేరుతో వచ్చింది. తెలంగాణ ఉద్యమం కూడా నీళ్లు ,నిధులు, నియమాకాలు ఈ మూడిటి పైన సాగిన ఆంధ్ర వలస పాదం పరిపాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కొనసాగింది!

1.జీవితం తొలి దశలో:చంద్రశేఖర్ రావు రాఘవరావు మరియు వెంకటమ్మ దంపతులకు 1954 ఫిబ్రవరి 17న హైదరాబాద్ రాష్ట్రం (ప్రస్తుత తెలంగాణ) లోని చింతమడక గ్రామంలో జన్మించారు. ఇతను వెలమ కులస్థుడు. రావుకు తొమ్మిది మంది సోదరీమణులు మరియు ఒక అన్నయ్య ఉన్నారు. అతను ఉస్మానియా విశ్వవిద్యాలయం , హైదరాబాద్ నుండి తెలుగు సాహిత్యంలో ఎంఎ డిగ్రీని పొందాడు. తొలి రాజకీయ జీవితం రావు తెలంగాణలోని మెదక్ జిల్లాలో యూత్ కాంగ్రెస్ పార్టీతో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు .తెలుగుదేశం పార్టీ1983లో, రావు తెలుగుదేశం పార్టీ (టిడిపి)లో చేరారు, అయితే ఎన్నికల్లో ఎ. మదన్ మోహన్ చేతిలో ఓడిపోయారు. అతను 1985 మరియు 1999లో సిద్దిపేట నుండి వరుసగా నాలుగు అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించాడు. 1987 నుండి 1988 వరకు, అతను ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మంత్రివర్గంలో కరువు ,సహాయ మంత్రిగా పనిచేశాడు . 1990లో మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు టీడీపీ కన్వీనర్‌గా నియమితులయ్యారు. 1996లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు. అతను 2000 నుండి 2001 వరకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి డిప్యూటీ స్పీకర్‌గా కూడా పనిచేశాడు.

2.తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోరుతూ రాజకీయ, బహిరంగ సభల్లో పొడుస్తున్న పొద్దు మీద అనే జానపద కళాకారుడు గద్దర్ రాసిన జానపద గీతం దాదాపుగా ఉద్యమానికి గీతంగా మారింది. జానపద గాయని రసమయి బాలకృష్ణ, విమలక్క వేలాది మంది కళాకారులు రూపొందించిన ధూమ్ ధామ్ ఉద్యమం తన నిరసన పాటల ద్వారా రాష్ట్ర సాధన ఆందోళనకు జీవం పోసిన సాంస్కృతిక సంస్థ. జానపద గేయాలు ఉద్యమ సందేశాలను గ్రామాలకు, పట్టణాలకు తీసుకెళ్లి లక్షలాది మంది అభిప్రాయాలను రూపొందించాయి. ప్రజల సెంటిమెంట్‌ను పెంచి ఉద్యమాన్ని సజీవంగా ఉంచారు. తెలంగాణ సాంస్కృతిక గుర్తింపును ప్రచారం చేయడం నుండి నిరసనల వాహనాలుగా మారడం వరకు, జానపద గాయకులు రాష్ట్ర సాధన కోసం ఆందోళనలకు ఆజ్యం పోశారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే 2014లో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) ధూమ్‌ధామ్ అనే సాంస్కృతిక గొడుగు కింద కచేరీ చేసిన జానపద గాయకులకు నెలవారీ వేతనం అందజేస్తామని ప్రకటించారు. అతను సాంస్కృతిక సారథి (సంస్కృతి యొక్క రథసారథులు) అనే సంస్థను ప్రారంభించాడు దాని ద్వారా 600 మందికి పైగా గాయకులకు ప్రభుత్వ పథకాలను ప్రకటించాడు. ఈ సంస్థ ఏర్పాటు చిన్న సంఘటన కాదు, కేసీఆర్ రాజకీయ చతురతను ఎత్తిచూపే అధ్యాయంగానే చూడాలి. దాదాపు 638 మంది గాయకులను కో-ఆప్ట్ చేయడం ద్వారా స్థాపనకు వ్యతిరేకంగా పాటలు పాడిన కేసీఆర్.. తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం తిరగకూడదని, తనకు వ్యతిరేకంగా పాటలు ఉండవని కేసీఆర్ భరోసా ఇచ్చారు.

3.తెలంగాణ రాష్ట్ర సాధనలో మలిదశ ఉద్యమం ప్రపంచంలోనే ఒక అద్భుతమైన మా సంగ్రామం అని చెప్పవచ్చు.1969లో ప్రారంభమైన ఉద్యమం అనేక ఆటుపోట్లు ఎదుర్కొని చివరికి 2014 వరకు సుదీర్ఘకాలంగా సాగిన ఉద్యమానికి ప్రజలు సమిధులు అయినారు. తొలితర ,ఉద్యమం మలితర ఉద్యమంలో ఏ ఉద్యమమైన ప్రజల అండదండలేనిది ఏది సాగలేదు. మొదటి దశ ఉద్యమం కూడా రాష్ట్రం సాధించే చివరి అంచు వరకు వచ్చింది. కానీ కొంతమంది స్వార్థ బుద్ధితో మొదటి దశ ఉద్యమం తెలంగాణ ప్రజల మనోభావాలను ఆంధ్ర వ్యతిరేక పాలనకు పురిగొల్పింది. మలిదశ ఉద్యమం 2001 నుండి 2014 వరకు సాగింది. దీనికి డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ నాయకత్వన వరంగల్ లో ప్రారంభమై కెసిఆర్ ఆధ్వర్యంలో సాగిన ఉద్యమం పూర్తిగా గాంధీయ పద్ధతిలో, అహింస మార్గాన రాష్ట్రాన్ని సాధించడం జరిగింది. అయితే ఇక్కడ ప్రధానంగా కొట్టవచ్చే నాయకులలో కెసిఆర్ అని చెప్పవచ్చు. కెసిఆర్ నాయకత్వం క్రింద తెలంగాణలోని విద్యార్థులు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించడానికి ప్రధానమైన కారణం ఇది చివరి దశ ఉద్యమంగా భావించి ప్రతి ఒక్కరూ నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతో సాగించిన ఉద్యమంలో ముఖ్యంగా ఆచార్య కోదండరాం నాయకత్వం లో ఏర్పడిన జేఏసీ రూపకల్పన తర్వాత రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమం మరింత ఊపు ఎక్కింది. ప్రతి పల్లె ప్రతి గ్రామం ప్రతి సమస్త ప్రతి వాడ ప్రతి ఇల్లు జేఏసీ నాయకత్వం లో పని చేశాయి. ఎక్కడ చూసినా జేఏసీ పేరే వినిపించింది. దీనికి ప్రధానమైన కారణం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యమాన్ని తీసుకుపోయే విధంగా కేంద్ర ప్రభుత్వంతో చర్చించడంలో ఆచార్య జయశంకర్, అప్పటి సీనియర్ పార్లమెంటు సభ్యులు జైపాల్ రెడ్డి, మధు ఆస్కి, పొన్నం ప్రభాకర్, తదితరులు ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తులు తీసుకురావడానికి విశేష కృషి చేసినారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర, న్యాయవాదుల పాత్ర, డాక్టర్ల పాత్ర, ఒక్క మాటలో చెప్పాలంటే సకుల ఉద్యోగస్తుల సహాయ సహకారాలు, మొత్తం సకల జనులతో ముడిపడిన తెలంగాణ ఉద్యమం చివరికి 1200 మంది ఆత్మబలిదానంతో 2014 జూన్ 2న ఆవిర్భవించింది. అయితే ఈ ఉద్యమంలో కీలకమైన భూమిక పోషించిన కెసిఆర్ తన పార్టీని ఉద్యమ పార్టీ నుంచి రాజకీయ పార్టీగా మార్చుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అధికార బాధ్యతలు చేపట్టినారు. కెసిఆర్ 2014 నుండి 2023 వరకు రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టి పది సంవత్సరాలు పరిపాలించాడు. తన పరిపాలన కాలంలో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు ప్రధానంగా నీళ్లు నిధులు నియామకాలు వీటన్నింటిపై నీళ్లు చల్లి తన అనుచరులు తన కుటుంబ సభ్యులను పరిపాలనలో భాగస్వామ్యం చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేసినట్టు ఇటీవల కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన వైట్ పేపర్ ద్వారా వెల్లడయింది. కెసిఆర్ పరిపాల కూడా, ఉద్యమకారుడా అని చర్చిస్తే ఉద్యమకారుడు అనే ఎక్కువమంది అంటున్నారు. ఎందుకంటే 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలిస్తే రాష్ట్రం అధోగతి పట్టే విధంగా తయారు చేసినాడు. ఆర్థికంగా మిగులు రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుంది. పరిపాలన వ్యవహారాలను చక్కదిద్దడంలో కెసిఆర్ కు అచ్చిరాని వ్యవహారమని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. కేవలం ప్రజాస్వామ్యబద్ధంగా, గాంధీయ మార్గంలో ఉద్యమాలు చేయించడంలో తనకు తానే సాటి అని అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే మంచి మాటకారి, బౌభాష కోవిదుడు, స్పష్టమైన మాట పలకడం అతని గొప్పతనం. ఎంతటి వారైనా తన మాటలతో చల్లబడగొట్టే అంత శక్తి యుక్తులు ఉన్న గొప్పవాడు. కాబట్టి కెసిఆర్ ను ఉద్యమకారు డుగానే పేర్కొనడం సముచితమైన విధానమని చెప్పవచ్చు. పరిపాలన రంగం పట్ల తనకు ఆసక్తి లేకపోవడం, ఏ ఒక్క రోజు కూడా సచివాలయానికి (సెక్రటేరియట్ కు) రాణి ముఖ్యమంత్రి అంటే ఒక కేసీఆర్ అని చెప్పవచ్చు. అంతేకాకుండా తన పదేళ్ల పరిపాలన కాలంలో నిర్మించిన అనేక సాగునీటి ప్రాజెక్టులు నాణ్యత లోపాలు స్పష్టంగా కనబడుతున్నాయి. దీన్ని బట్టి చూస్తే అతనికి పరిపాలనా రంగం అనుభవం లేదని చెప్పాలి. కేవలం ఉద్యమాలకు ఉసికొల్పే విధంగా, సెంటిమెంట్ ను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తారు తప్ప పరిపాలన వ్యవహారాలు సమర్థవంతంగా నిర్వహించలేని వ్యక్తి అని ప్రజలు అంటున్న మాటలు ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరణ చేపట్టడానికి ప్రస్తుతం ప్రభుత్వం అనేక ఇబ్బందులను ఎదుర్కొం టుంది. ఆర్థికంగా సామాజికంగా, వ్యవసాయపరంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ముందు కు తీసుకుపోవడానికి చేస్తున్న కృషి అభినందనీయమని చెప్పాలి.



**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
కాకతీయ విశ్వవిద్యాలయం

## పీవీకి భారతరత్న

# తెలుగు జాతికి గర్వకారణం!



ఆర్థిక సంస్కరణల రూపశిల్పి పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పౌర పురస్కారం లభించడం ఎంతైనా సముచితమే - అందుకు ఆయన అన్ని విధాల అర్హుడు!తెలుగుతేజం,తెలంగాణ బిడ్డ , బహు భాషా కోవిదుడు, గొప్ప రాజనీతితెలిసిన వ్యక్తి, విశిష్ట పండితుడు, అపర మేధావి, దివంగత భారత ప్రదాని అయిన పాములపర్తి వెంకట నరసింహారావు గారికి ఎట్టకేలకు దేశ అత్యున్నత పౌర పురస్కారం లభించడంతో యావత్ తెలుగు జాతి గర్విస్తున్నది. అదేమాదిరి ఈ అత్యున్నత, అత్యంత ప్రతిష్టాత్మకమైన పురస్కారం పీవీ కి వరించడం వెనుక ఆయన యొక్క గొప్ప ఘనత, ప్రత్యేకత, అపర చాణక్యుడు లాంటి మేధావితనం ఎంతో దాగిఉంది. ఎందుకంటే పీవీ భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించే నాటికి దేశం చాలా గడ్డు పరిస్థితుల్లో వుంది. విదేశీ మారక ద్రవ్యం నిల్వలు బిలియన్ డాలర్ల కంటే తగ్గిపోయాయి. విదేశాలకు చెల్లించాల్సిన అప్పులు, దిగుమతుల కోసం చేయాల్సిన చెల్లింపులు పేరుకుపోయాయి. ద్రవ్యోల్బణం అత్యంత దారుణంగా, గరిష్టంగా రెండంకెలకు చేరిన దయనీయ స్థితి. ఒకమాటలో చెప్పాలంటే ఆ సందర్భంలో అంటే సరిగ్గా దేశం దివాలా అంచున వున్న సమయంలో, దేశాన్ని ముందుకు నడిపించేందుకు ఒక ఆపద్భాందవుడిలా, ఒక లోక రక్షకుడిగా పీవీ సిద్ధమయ్యి కదన రంగంలోకి దూకారు. అందులో భాగంగా వెనువెంటనే దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే పనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. అంతటితో ఆగక అప్పట్లో ఆర్బిఐ గవర్నర్ గా వున్న అత్యంత సమర్థత కలిగిన మన్మోహన్ సింగ్ కు కేంద్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు అప్పగించడంతో పాటు, మన్మోహన్ తో కలుపుకొని ఇతర ఆర్థిక వేత్తలతో చర్చించి మరీ సంస్కరణలను అమలు లోకి అత్యంత సమర్థవంతంగా, దిగ్విజయంగా తేగలిగారు పీవీ.అలాగే ఎగుమతులు పెరిగి విదేశీ మారక ద్రవ్యం సమకూరేందుకు వీలుగా రూపాయి విలువను తగ్గించారు. తాను ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే రిజర్వుబ్యాంకు వద్ద వున్న బంగారు నిల్వలను బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ లో తాకట్టు పెట్టి 400 మిలియన్ డాలర్ల ఋణం తెచ్చారు. అత్యంత చరిత్రాత్మిక, సంచలనాత్మక రీతిలో కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటించారు, విదేశీ పెట్టుబడులకు తలుపులు తెరిచారు, లైసెన్సుల విధానాన్ని సరళీకృతం చేశారు. ఇంకా చెప్పుకుంటూ పోతే జాతీయ భద్రత అంశాలు మినహా అన్ని రంగాలలో ప్రభుత్వ సంస్థల గుత్తాదిపత్యాన్ని తగ్గిస్తూ ప్రైవేట్ సంస్థల స్థాపన కు అవకాశం కల్పించారు.ఆ విధమైన స్ఫూర్తిదాయకమైన పంథాలో విదేశాలలో చెల్లింపులు చేయలేక దివాలా అంచుల్లో వున్న దేశాన్ని ఆర్థిక సంస్కరణలతో గట్టెకించిన ఘనపాటి, సమర్థుడు, గొప్ప నాయకుడు మన భారతదేశ మాజీ ప్రదాని, పదహారణాల తెలుగువాడు ఈ పాములపర్తి వెంకట నరసింహారావు అనడంలో ఎలాంటి సందేహం లేదు.అంతేగాకుండా పీవీ గారు కేవలం ఆర్థిక సంస్కరణలకు అద్యుడిగానే కాదు, దేశానికి గాంధీ, నెహ్రూ కుటుంబేతర వ్యక్తుల్లో పూర్తికాలం పనిచేసిన తొలి ప్రధానిగా, మైనారిటీ ప్రభుత్వాన్ని విజయవంతంగా అత్యంత సమర్థనీయంగా ఐదేళ్లు కొనసాగించగలిగిన ఓ గొప్ప మేధో రాజకీయ సంపన్నుడిగా పీవీ గారు విశేషంగా ఖ్యాతి నొందారు, అపార పేరు సంపాదించారు. అదేవిధంగా ఆయన ఘనతలు అన్నీ ఇన్నీ కావు అంటే దక్షిణ భారతదేశం నుంచి ప్రదాని అయిన తొలి వ్యక్తి కూడా పీవీ నే కావడం ఒక గొప్ప విశేషం. అంతేకాదు పీవీ గారు ఉమ్మడి ఏపీ మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ప్రదానిగా తాను పనిచేసిన అన్ని పదవులకు వన్నె తెచ్చారు, సరిఅయిన న్యాయం సైతం చేకూర్చారు. ఇంకా పీవీ గారు సాధించిన అనేక ఘనతలు, విజయాల విషయానికి వస్తే ఆయన సీఎం గా పలు భుసంస్కరణలు ప్రవేశపెట్టారు, భుగరిష్ట పరిమితి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయించారు, గురుకుల విద్యా వ్యవస్థకు పునాది వేశారు. ఇక పీవీ గారి రాజకీయ కెరీర్ విషయానికి వస్తే 1969 లో కాంగ్రెస్ పార్టీ చీలిన సమయంలో ఇందిరాగాంధీ వెన్నంటి నిలిచి,1978 లో ఇందిరాగాంధీ స్థాపించిన కాంగ్రెస్ (ఐ)లో చేరారు.1977 లో తొలిసారిగా హన్మకొండ ఎంపీ గా గెలిచిన ఆయన 1984,1989,1991,1996లో జరిగిన ఎన్నికల్లో మహారాష్ట్ర లోని రాంటెక్, కర్నూలు జిల్లా నంద్యాల, ఒడిశా లోని బరంపురం లోక్ సభ స్థానాల నుంచి ప్రాతినిధ్యం వహించారు. కేంద్రం లో హోం, రక్షణ, విదేశాంగ శాఖల మంత్రిగా పనిచేసిన అపార అనుభవం ఆయన సొంతం. ఇక ఆయన ప్రదాని పదవి పొందడం వెనుక గల ప్రదాన కారణాన్ని పరిశీలించి చూస్తే ఆయన రక్షణ మంత్రిగా పనిచేసిన అనుభవం తో పార్టీ లోని ఇతర పోటీదారులను వెనక్కి నెట్టి మరీ మైనారిటీ లో వున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడిపించే ఒక సువర్ణ అవకాశాన్ని దక్కించుకున్న ఓ అదృష్టజాతకుడు, సమర్థత మెండుగా గల ఓ విశిష్ట నాయకుడు పీవీ నరసింహారావు .ఏదిఏమైన 1991 జూన్ 21 న పీవీ గారు భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి, అప్పటికి ఆయన ఎంపీ కాకపోవడంతో నంద్యాల లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో 5 లక్షల ఓట్ల భారీ మెజారిటీ తో గెలిచి ఏకంగా గిన్నిస్ రికార్డు ల్లోకి ఎక్కి అందరిచే శెభాష్ అనిపించుకున్నారు మన అచ్చ తెలుగువాసి పీవీ నరసింహారావు గారు. అంతేకాదు 1995 మే 16 వరకు మైనారిటీ ప్రభుత్వాన్ని విజయవంతంగా నడిపిన ఓ రాజకీయ దురంధరుడిగా అపార ఖ్యాతి, అనంత కీర్తి ప్రతిష్టలు ఆర్జించారు. ఏమైనా రంగం ఏదైనా అది ఆర్థిక రంగమైన, రాజకీయ రంగమైన, అభివృద్ధి పథమైన, సంక్షేమ బాటలో నైనా, తాను నిర్వహించిన అన్ని పదవులను నీతి, నిజాయితీగా, క్రమశిక్షణ, చాలా నిబద్ధత తో నిర్వహించడమే కాదు అయా పదవులకు గొప్ప వన్నెలు, సొగసులు అద్దారు, అయా రంగాలలో తనదైనా పాత్రను చాలా అమోఘంగా పోషించి అంతర్జాతీయ స్థాయిలో మన భారతదేశానికి ఎనలేని కీర్తి, ప్రతిష్టలు తీసుకురాగలిగారు మన పీవీ నరసింహారావు. చివరకు తన 83 ఏళ్ల వయసులో దేశ సేవలో అలిసి, సోలిసి 2004 డిసెంబర్ 23 న ఢిల్లీ లో కన్నుమూశారు. అయితే కాస్తంతా లేటు అయిన ఇంత కాలానికి అంటే దాదాపు 19 ఏళ్ళ అనంతరం పీవీ గారు భారతదేశానికి చేసిన వెలకట్టలేని, అపూర్వమైన, అసాధారణమైన సేవలకు గాను ఆయనకు కేంద్రప్రభుత్వం వారు భారతరత్న ప్రకటించడం ఎంతైనా అభినందనీయం. అందునా అంతటి మేధోసంపన్నుడు, మహానుభావుడు, మహొన్నతుడు, రాజకీయ దిగ్గజం అయిన పీవీ గారు మన తెలుగు వారు కావడం మనందరం చేసుకున్న ఓ గొప్ప అదృష్టంగా చెప్పుకోవచ్చు. జయజయహో! అమర్ రహే, అమర్ రహే భారతరత్న కిరీటాదారి,పదహారణాల అచ్చ తెలుగువాసి,తెలంగాణ బిడ్డ అయిన మన దివంగత భారత ప్రదాని పీవీ నరసింహారావు.



**కామిడి సతీష్‌రెడ్డి,**
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు
9848445134

# అక్రమ మైనింగ్‌పై ఉక్కు పాదం మోపాలి

- ప్రభుత్వ భూములు, జల వనరులను పరిరక్షించాలి
- రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి
- మెడికల్ కళాశాల భవన నిర్మాణాలు పూర్తి చేయాలి
- సబ్ సెంటర్స్ భవన నిర్మాణాలను వేగవంతం చేయాలి
- ప్రజలకు నమ్మకం కలిగించేలా వైద్య సేవలు అందించాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి టౌన్ జనం సాక్షి:**
జిల్లాలో అక్రమ మైనింగ్‌పై ఉక్కు పాదం మోపాలని, నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ జరుగుతున్న క్వారీలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం మంత్రి జిల్లా కలెక్టర్‌తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అక్రమ మైనింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్ రెవెన్యూ పోలీస్ శాఖలు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని ఆదేశించారు. ఇప్పటివరకు సేకరించిన వివరాలు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విలువైన ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవిన్యూ శాఖదన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా క్షేత్రస్థాయిలో పరిరక్షించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములు కాపాడాలన్నారు. జల వనరులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. అక్రమ మైనింగ్, ప్రభుత్వ భూములు, వాటర్ బాడీస్ ఆక్రమణలను అరికట్టడంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాలన్నారు. జోగిపేట –అకోలా జాతీయ రహదారి 161 పై చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, అండర్ పాస్ లు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రతా చర్యలు కచ్చితంగా అమలయ్యేలా చర్యలు చేపట్టి, ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులకు సూచించారు. ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లాలో కార్పోరేట్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయాలు ఉన్నాయన్నారు. వైద్యులు వైద్య సిబ్బంది ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచిం చారు. మెడికల్ కళాశాల భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలని, సబ్ సెంటర్ల భవనాల నిర్మాణాలపై దృష్టి సారించాలని సంబంధిత అధికారుల కు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, అదనపు కలెక్టర్లు చంద్ర శేఖర్, మాధురి, అదనపు ఎస్పి అశోక్, ఆయా శాఖల అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీలలో జిల్లా కానిస్టేబుల్‌కి కాంస్య పతకం

జిల్లా ఎస్పీ బాలస్వామి

**మెదక్ బ్యూరో ఫిబ్రవరి 13 జనంసాక్షి:**
మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పి .బాలస్వామి 5వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్ పోటీలలో జిల్లా పోలీస్ సాయుధ దళ కానిస్టేబుల్ టి.ప్రభాకర్ గౌడ్ పాల్గొని కాంస్య పతకం సాదించిన సందర్భంగా కానిస్టేబుల్ టి.ప్రభాకర్ గౌడ్‌ని శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ..జిల్లా పోలీస్ సాయుధ దళ కానిస్టేబుల్ టి.ప్రభాకర్ గౌడ్, తేదీ: 30,31.12.2023లలో జీహెచ్ఎంసీ బాలయోగి స్టేడియం గచ్చిబౌలి, హైదరాబాద్ నందు నిర్వహించిన రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీలలో మెదక్ జిల్లా తరపున 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో రెండవ బహుమతి వెండి పతకం సాదించి 5వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనాడని అలాగే ఈ నెల తేదీ:08.02.2024 నుండి 11.02.2024 వరకు జీహెచ్ఎంసీ బాలయోగి స్టేడియం గచ్చిబౌలి, హైదరాబాద్ నిర్వహించిన 5వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్ పోటీలలో తెలంగాణా రాష్టం తరపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరచి జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాదించి మే నెలలో శ్రీలంకలో జరగబోయే అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్ పోటీలకు దేశం తరపున పాల్గొనడానికి ఎంపికవడం జిల్లా మరియు రాష్ట్ర పోలీస్ శాఖకు గర్వకారణమని అన్నారు. ఇక ముందు కూడా క్రీడా పోటీలలో పాల్గొని మరెన్నో పతకాలు సాదించి జిల్లా మరియు రాష్ట్ర పోలీస్ శాఖకు పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. అలాగే జిల్లా పోలీస్ శాఖ క్రీడాకారులకు క్రీడా పోటీలలో పాల్గొని పతకాలు సాదించడానికి అన్నీ సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ శ్రీఎస్ మహేందర్, సాయుధ దళ డిఎస్పి శ్రీరంగ నాయక్ ,తూప్రాన్ డిఎస్పి శ్రీ.యాదగిరి రెడ్డి, యంటిఆర్ఐ శ్రీ నాగేశ్వర్ రావ్ పాల్గొన్నారు.

# మీ లక్ష్యాన్ని చేరుకునేవరకు పోరాడండి



చింతల అరుణ సురేంద్ర నాథ్ యాదవ్

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 13, (జనం సాక్షి):**
పోరాడండి మీకు శక్తి ఉన్నంత వరకు మీ లక్ష్యాన్ని చేరుకునేవరకు అని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్ర నాథ్ యాదవ్ అన్నారు. నాగోల్ డివిజన్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ మార్చిలో 10వ తరగతి విద్యార్థులు రాయబోయే పరీక్షలు ఎలాగా రాయాలి, మన లక్ష్యాన్ని ఎలాగా చేరుకోవాలి అనే అంశం పైన విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రతి మనిషికీ తాను అనుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన ఉంటుంది. కానీ వారిలో కొంత మంది మాత్రమే తాము అనుకున్న లక్ష్యం వైపు నిష్టగా పయనించి చివరకు విజయం సాధిస్తారు. కొందరైతే దీనికి కారణం లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలకు భయపడి కనీసం చేయాల్సిన పనిని కూడా చేయరు. లక్ష్యం గురించి ఆలోచించేవారు అవరోధాల దాటుకుంటూ లక్ష్య సాధనకు అనువైన మార్గం గురించి శోధించాలి. అప్పుడే విజయం సాధ్యమవుతుంది. లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలను సాదరంగా ఆహ్వానించాలి. ప్రతికూల పరిస్థితులు లేదా అవరోధాలు ఎదురవుతాయన్న భయం ఏమాత్రం ఉండ కూడదు. వాటికి ఎదుర్కొనడానికి శక్తి మేరకు ప్రయత్నించాలి. తద్వారా అవరోధాలపై విజయం సాధించడం మరింత సులభతరం అవుతుంది. విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు బాగా రాసి ఉన్నంత స్థాయిలో ఉండాలని కోరుకొంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ (మోటివేషన్ ట్రైనర్), ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిదేవి ఉపాధ్యాయులు,10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**పాపన్నపేట ఫిబ్రవరి 13 జనం సాక్షి:**
గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పోడిచన్ పల్లి తండా, నర్సింగి గ్రామాల్లో ఎంజీఎన్ఆర్ఆజీఎస్ నిధులతో మంజూరైన సిసి రహదారుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. పొడిచన్ పల్లి తాండ, నార్సింగి ఒక్కో గ్రామానికి రూ. 10 లక్షల చొప్పున నిధులు మంజూరు కాగా ఎమ్మెల్యే రోహిత్ పాల్గొని భూమి పూజ చేశారు. అనంతరం నార్సింగి గ్రామంలోని ఓ కార్యకర్త గృహప్రవేశానికి కూడా హాజరయ్యారు. సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ..పాపన్నపేట మండలానికి ఎంజీఎన్ఆర్ఆజీఎస్ ద్వారా రూ.3 కోట్ల వరకు నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులతో మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు హామీలకే పరిమితమయ్యాయని, ఇచ్చిన నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయని పేర్కొన్నారు. 6 గ్యారెంటీలను త్వరలోనే అమలుపరిచి తీరుతామని, మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తామని తెలిపారు. పొడిచన్ పల్లితండా అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలకు పలు వసతులు కల్పించాలని గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు కోరగా.. వెంటనే స్పందించి రూ.3 లక్షల నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, పాపన్నపేట ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస, మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 'అంతరంగాలు' పద్య కావ్యము ఆవిష్కరణ

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13:(జనంసాక్షి)**
మహారాష్ట్ర ప్రభుత్వ తెలుగు పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు గందూరి లక్ష్మీనారాయణచే విరచితమైన 'అంతరంగాలు' పద్య కావ్యము ఆవిష్కరణ కర్మన్ ఘాట్ శుభం హెరిటేజ్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య మసన చెన్నప్ప మరియు శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య గౌరీ శంకర్ ప్రముఖ అతిథిగా హాజరయ్యారు. చెన్నప్ప పుస్తక పరిచయం చేస్తూ.. అనేక పద్యములు చదివి వినిపిస్తూ, సమకాలీన సామాజిక ఆధ్యాత్మిక పద్యాంశాలు వివరిస్తూ, ఛందోబద్ధ కవిత్వంలో అందరికీ అర్థమయ్యే విధంగా కవి గందూరి రాశారని, ఈ పుస్తకాన్ని అందరూ చదువతగిందని అన్నారు. అదేవిధంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ... కవి గందూరి కఠినమైన చందోబద్ధ పద్య సాహిత్యం ఎన్నుకొని, తమ మనోభావాలను ప్రస్తుత సామాజిక రాజకీయ పరిస్థితుల గూర్చి నిక్కచ్చిగా వివరించారన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన టీజీవో ప్రెసిడెంట్ గందూరి వెంకట్ మహారాష్ట్రలో తెలుగులో పద్య కవిత్వం రాయడం ప్రశంసనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ తెలుగు స్కూల్స్ కోఆర్డినేటర్, హెడ్ మాస్టర్ అంతరంగాల ముఖపుష్ప వేసిన ప్రముఖ చిత్రకారుడు గందూరి శ్రీనివాస్, పుస్తక పబ్లిషర్ స్ఫూర్తి టెక్నాలజీ ఎమ్ డి గందూరి రమేష్ ,డాక్టర్ పామ్ మనోహర్, టిఎన్ఆర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధి బాబురావు, జియాలజిస్ట్ జవహర్, సంగిశెట్టి లక్ష్మీ రిటైర్డ్ ఉపాధ్యాయురాలు, ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ లైబ్రేరియన్ రమేష్ పాల్గొన్నారు.








## మొబైల్ ప్రపంచానికి దూరంగా ఉంటూ క్రీడా ప్రపంచం వైపు దృష్టి సారించాలి

- జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన సీఆర్పీఎఫ్ విద్యార్థులు
- సీఆర్పీఎఫ్ ప్రిన్సిపల్ డి. అపర్ణ

**జవహర్నగర్, ఫిబ్రవరి 13 (జనం సాక్షి)**
ఆధునిక కాలంలో విద్యార్థులు మొబైల్ వాడకం ఎక్కువైందని, ఫోన్లకు దూరంగా ఉంటూ క్రీడా ప్రపంచంవైపు దృష్టి సారించాలని సీఆర్పీఎఫ్ ప్రిన్సిపల్ డి. అపర్ణ సూచించారు. జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన సీఆర్పీఎఫ్ విద్యార్థులకు మంగళవారం క్యాంపస్‌లో అభినంద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అపర్ణ మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ముందుండటం అభినందనీయమని, చిన్నప్పటి నుంచే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని అన్నారు. సీఆర్పీఎఫ్ పాఠశాలలో చదువు, క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని తెలిపారు. అనంతరం గుజరాత్‌లో నిర్వహించే అంతర్జాతీయ అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన వసంత్, రషీత్లకు ప్రిన్సిల్ అపర్ణ, ఫిజికల్ డైరెక్టర్ కూరపాటి రాజశేఖర్, పాఠశాల బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకట్రాజు, ఆశాజికుమార్, కిషోర్, గోపాలకృష్ణ, దివ్య, సబీనా, నవనీతరాణి, చంద్రశేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధి సంస్థ బ్యాంక్ లింకేజిలో రాష్ట్రంలో మెదక్ ప్రథమ స్థానం

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మెదక్ బ్యూరో ఫిబ్రవరి 13 జనంసాక్షి:**
స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం జిల్లా బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ 2023 వ త్రైమాసికానికి సంబందించి జిల్లా గ్రామీణ అభివృద్ది సంస్థ 100 శాతం లక్ష్యం సాధించి, రాష్ట్రంలో ప్రథమ స్థానం రావడం జిల్లాకు గర్వకారణం అన్నారు. పట్టణ అభివృద్ది సంస్థ కూడా 100 శాతం లక్ష్యం సాధించిందన్నరు. మొత్తం ఋణ ప్రణాళికలో వ్యవసాయ, వ్యాపార, ముద్ర, వీదివిక్రేతలకు, మహిళ, యువతకు ఉపాధి కోసం ఋణలు పంపిణీ చేశామన్నారు. మొత్తం ఋణ ప్రణాళికలో 3796.28 కోట్ల లక్ష్యానికి గాను 2874.32 కోట్ల లక్ష్యం సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానం రావడం గొప్ప విషయమన్నారు. అనంతరం 2024-2025వ సం:నికి నాబార్డ్ బ్యాంక్ సౌజన్యంతో రూపొందించిన 'పోటేన్సియాల్ లింకుడ్ క్రెడిట్ ప్లాన్ 'బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, మెప్మా పిడి ఇందిరా, జిల్లా ఎస్సీ ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి విజయ లక్ష్మి, జిల్లా లీడ్ మేనేజర్ పియన్ మూర్తి, జిల్లా లీడ్ అధికారి రెహ్మాన్, నాబార్డ్ సేసిల్ తిమోతి ,రిజనల్ మేనేజర్ అరుణ జ్యోతి, రీజనల్ మేనేజర్ ఉదయ్ కిరణ్,తదితర బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.




# అనాథ పిల్లలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసిన మహబూబ్ నగర్ జడ్పిటిసి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం అందించాలన్న సదుద్దేశంతో మహబూబ్ నగర్ జెడ్పిటిసి పుల్లూరు వెంకటేశ్వరమ్మ రవీందర్ రెడ్డి దంపతులు మంగళవారం జిల్లా కలెక్టర్ రవినాయక్, జడ్పీ చైర్మెన్ స్వర్ణ సుధాకర్ రెడ్డిల చేతుల మీదుగా రెడ్ క్రాస్ సొసైటీకి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తూ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ జెడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ అనాథలను ఆదుకునే రెడ్ క్రాస్ సొసైటీ లాంటి సంస్థలకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్, రెడ్ క్రాస్ కమిటీ సీనియర్ సభ్యులు అనంతరెడ్డిలు కలెక్టర్, జడ్పీ చైర్మన్‌తో కలిసి జడ్పిటిసి పుల్లూరు వెంకటేశ్వరమ్మ, రవీందర్ రెడ్డి దంపతులను సన్మానించారు.

# గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

- కాంగ్రెస్ గ్యారంటీల అమలుకు 2 లక్షల కోట్లు కావాలి
- రాష్ట్రంలో అత్యధిక స్థానాలు బిజెపికే
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన ప్రేమ్ నగర్ తో పాటు , నర్వ మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం డీకే అరుణ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు కావాలంటే 2 లక్షల కోట్ల బడ్జెట్ కావాలని, కానీ మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందన్నారు. కనీసం 30% కూడా పథకాలు కూడా అమలు కావన్నారు. కాంగ్రెస్ పథకాల అమలు కాగితాలకే పరిమితం అవుతుందన్నారు . ఎన్నికల ముందు ప్రియాంక గాంధీ ప్రకటించిన నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. గృహ లక్ష్మీ, 2 లక్షల రుణమాఫీ, నూతనంగా పెళ్లి అయిన వారికి తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. ఇప్పుడే కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడో పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, మరి ఎండాకాలంలో మనమంతా అంధకారంలో ఉండాల్సింది అని అన్నారు. మహబూబ్నగర్ జిల్లాలో చాలా ప్రాజెక్టు పనులు పెండింగ్లో ఉన్నాయని అవి పూర్తి చేయకుండా కొత్త ప్రాజెక్టుకు ఆమోదం తెలపడం ఏంటని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీళ్లు అందించాలని ఆమె డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు నీళ్లపాలు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వాలు అక్రమాలు అవినీతి అంటూ చెప్పడానికి రెండు నెలలు గడిచిపోయిందన్నారు. గతం ప్రభుత్వం తప్పులు చేసింది కాబట్టి తెలంగాణ ప్రజలు ఆ పార్టీని ఓడ కొట్టారని, వారు తప్పులు చేశారని చెప్పడానికే మీరు అధికారంలోకి వచ్చినట్లు కనిపిస్తుందన్నారు. వారి తప్పులను పక్కకు పెట్టి తెలంగాణ ప్రజలకు మీరు ఏం చేస్తారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. దేశంలోని యువత నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటురన్నారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో అత్యధికంగా బిజెపి గెలుచుకుంటుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు ఏపీ మిథున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమం ఊపిరిగా రాష్ట్రాన్ని సాధించాం

- అదే స్ఫూర్తితో రైతుల ప్రయోజనాలను కాపాడుతాం
- ఎమ్మెల్యేలతో కలసి సాదా సీదాగా బస్సులో నల్లగొండ తరలిన నీళ్ళ నిరంజనుడు





**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 13 (జనం సాక్షి)**

రైతుల ప్రయోజనాలను ఢిల్లీకి తాకట్టు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఛలో నల్గొండ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గుప్పెడు మందితో ఉద్యమం ప్రారంభించి రాష్ట్రాన్ని సాధించిన కెసిఅర్ కి తెలంగాణ హక్కులు కాపాడుకోవడం చిన్న విషయమని ,బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి రైతుల ప్రయోజనాలను ఢిల్లీకి తాకట్టు పెట్టిన కాంగ్రెస్ కుటిల నీతిని ప్రజలకు వివరించాలని ఛలో నల్గొండ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రాజెక్టుల నిర్వహణ కృష్ణా రివర్ బోర్డ్ కు అప్పజెప్పడం వల్ల దక్షిణ తెలంగాణలో నల్గొండ,పాలమూరు రంగారెడ్డి, హైదరాబాద్ సాగు త్రాగు నీటికి తీవ్ర ఇబ్బందులు వస్తాయని వ్యవసాయం తీవ్ర సంక్షోభానికి గురికాక తప్పదు అని అన్నారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి రైతుల ప్రయోజనాల కోసం తీర్మానం వెనక్కి తీసుకోవాలని ,6నెలలో ట్రిబ్యునల్ మన నీటివాట తేల్చాలని డిమాండ్ చేశారు.

### కృష్ణా జలాల హక్కుల సాధన కోసం ఛలో నల్గొండ తరలిన బిఅరెస్ శ్రేణులు

తెలంగాణ రైతుల ప్రయోజనాలను ఢిల్లీకి తాకట్టు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఛలో నల్గొండ బహిరంగ సభకు వనపర్తి పట్టణ ,నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నాయత్వములో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ 10ఏండ్లుగా కె.సి.అర్ ప్రాజెక్టుల హక్కులు కాపాడి రైతులకు న్యాయం చేశారని కానీ కాంగ్రెస్ వచ్చిన రెండు నెలల్లో కృష్ణా జలాల హక్కులు కృష్ణా రివర్ బోర్డ్ కు అప్పజెప్పి రైతులను నిలువునా మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ఎండగట్ట డానికి బిఅరెస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసిందని అన్నారు. నల్గొండ తరలిన వారిలో పి.రమేష్ గౌడ్, మాణి క్యం, వాకిటి. శ్రీధర్, కోళ్ల వెంకటేష్, నందిమల్ల అశోక్, దర్శా నాయక్, గంధం పరంజ్యోతి, కంచె రవి, స్టార్ రహీమ్, మాధవ్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, నందిమల్ల రమేష్, ఎండి గౌస్, చిట్యాల రాము, జోహెబ్, నిరంజన్, మంద రాము, అనపటి రాము, జెడ్పిటిసిలు, కౌన్సిలర్స్, సర్పంచులు, రైతు సమితి అధ్యక్షులున్నారు.



## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

సంప్రదాయ చేతి వృత్తుల వారిని, హస్తకళాకారులను అన్నివిధాలుగా ప్రోత్సహిస్తూ, వారి యొక్క నైపుణ్యాలను పెంపొందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన(పథకం)పై ప్రజల్లో అవగాహన కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులకు సూచించారు . మహబూబ్ నగర్ లోని క్రిస్టియన్ పల్లిలో గల ఏఎస్ఎన్ ఫంక్షన్ హాల్లో మంగళవారం మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ హైదరాబాద్, మహబూబ్ నగర్ జిల్లా పరిశ్రమల కేంద్రం సహకారంతో నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ పథకం ఉద్దేశ్యాలు, ప్రయోజనాలను వివరిస్తూ, అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆన్ లైన్లో ఎలా దరఖాస్తు చేసుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. కమ్మరులు, స్వర్ణకారులు, కుమ్మరులు, వడ్రంగులు, శిల్పులు, చేతి వృత్తుల వారు, హస్తకళాకారులు వంటి 18 కేటగిరీలలో పని చేస్తున్న వారు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందవచ్చని ఆయన తెలిపారు. వడ్రంగులు, పడవల తయారీదారులు, తాళాల తయారీదారులు, బంగారం/వెండి ఆభరణాల పని చేసేవారు, చర్మకారులు, తాపీ పనివారు, చీపురు తయారీదారులు, రజకులు, దుస్తులు కుట్టే దర్జీలు, చేపల వలలు తయారుచేసే వారు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి ఏర్పర్చుకోవాలనుకునే చేతివృత్తిదారులు, హస్త కళాకారులకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. ఈ సదస్సులో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి. బాబురావు, ఎంఎస్ఎం ఈ అధికారులు శ్రీనివాస్ రావు, బి. శ్రీధర్, జిల్లా డిఆర్డిఏ అధికారి యాదయ్య, జిల్లా పంచాయతి అధికారి వెంకటేశ్వర్లు, కార్మిక శాఖాధికారి యాదగిరి, లీడ్ బ్యాంకు అధికారి భాస్కర్, ఎస్బిఐ ఎజిఎం అనిల్ కుమార్, యుబిఐ క్రెడిట్ అధికారి మురళీ మోహన్, ఏపీజీవీబీ క్రెడిట్ అధికారిణి శ్రీమతి మెర్సీ, సి.ఎస్.సి ఆపరేటర్లు, 662 మంది విశ్వకర్మలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు




## ఎన్ని అవాంతరాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవాలి

### జిల్లా ఎస్పీ రితిరాజ్

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 13 జనం సాక్షి:**

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బోయల గూడెం ప్రభుత్వ పాఠశాలలో 335 మంది విద్యార్థులకు వివేక్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ గద్వాల వారి ఆధ్వర్యంలో అట్లాస్, స్టడీ ప్యాడ్స్, జామెట్రీ బాక్స్, ఇంగ్లీష్ డిక్షనరీస్, జనరల్ నాలెడ్జి బుక్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న మార్గంలో పోయే క్రమంలో ఎన్నో అవరోధాలు వస్తాయని వాటిని అధికమిస్తేనే లక్ష్యాలను చేరుకుంటారని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశలో క్రమ శిక్షణ అలవర్చుకోవాలని, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని, లక్ష్య సాధనకు మెంటల్గా దృఢంగా ఉండాలని సూచించారు. బాగా చదువుకుంటానని బాల్య వివాహాలు, కూలి పనులకు వద్దు అని తమ చదువుల పై తల్లిదండ్రులకు నమ్మకం కల్గించే బాధ్యతా విద్యార్థులదేనన్నారు. వివేక్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ గురించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సుమారు 40 వేళ రూపాయాల విలువగల మెటీరియల్ అందించడం ఎంతో అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమకు ఉన్న సందేహాలను ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎస్సై రామ కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీదర్ రెడ్డి, ఎన్ టి ఎస్ ఎఫ్ లక్ష్మీ నారాయణ, సాగర్, పాఠశాల స్టాప్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 13 జనం సాక్షి:**



రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరుగుతున్న ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ పరిశీలించారు. మంగళవారం జిల్లా కల్లెక్టరేట్ కార్యాలయంలో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్ను ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, 826 ఈవీఎంలు బ్యాలెట్ యూనిట్స్, 769 కంట్రోల్ యూనిట్స్, 930 వివి ప్యాట్స్ మొదటి లెవల్ చెకింగ్ పూర్తి చేయడం జరిగిందని, ఈసీఐఎల్ ఇంజనీర్ల 7 మంది బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ పూర్తి అయినదన్నారు. ఎఫ్ఎల్సి ముగిసిన వెంటనే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండం పద్దతిన మాక్ పోల్ నిర్వహించడం జరిగిందని, పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తప్పకుండ పాటిస్తూ ఓటింగ్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రతలు తీసుకున్నామన్నారు. కలెక్టర్ గారితో పాటు తహసిల్దార్లు వెంకటేశ్వర్లు, మంజుల, సి సెక్షన్ సూపరిండెంట్ నరేష్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసిలు అందజేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

### ఆసుపత్రి అత్యవసర సేవలపై తక్షణమే స్పందిస్తున్న ఎమ్మెల్యే



**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి13 (జనం సాక్షి)**

ప్రమాద, ఇతర బాధితుల వైద్య సేవలు అందించడంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తక్షణమే స్పందిస్తూ వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సహకరిస్తున్నారు. ఈ క్రమంలో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా గోపాల్పేట మండల కేంద్రానికి చెందిన, సంజీవ్ కుమార్కు 2 లక్షల 50 వేలకు సంబంధించిన ఎల్ఓసినీ కుటుంబ సభ్యులు ప్రకాష్కు అందజేశారు. ఖిల్లా గణపురం మండలం సల్కలాపురం గ్రామానికి చెందిన నాగేశ్వరమ్మకు 1 లక్ష రూపాయల ఎల్ఓసినీ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన భూసని అశోక్ కుమారుడు గౌతమ్ కు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు రూ. 60 వేలకు సంబంధించిన ఎల్ఓసి బాధితుడి తండ్రి అశోక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడి కొందరు, దీర్ఘకాలిక రోగాల నుంచి మరి కొందరు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం నుంచి అందించేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తున్నాని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాదితులు ఎవరికీ ఆర్థిక ఇబ్బందులు రాకుండా తాను చూసుకుంటానని మనోధైర్యాన్ని కల్పించారు.

# సమయపాలన పాటించకపోతే చర్యలు



### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు. మంగళవారం ఆయన నారాయణపేట జిల్లాలోని మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ..మద్దూరు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో పని చేస్తున్న ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎంలు సమయ పాలన పాటించడం లేదనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, ఇకపై అదే మళ్ళీ పునరావృతమైనా, సిబ్బంది పనితీరు మారక పోయినా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అక్కడి మెడికల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. మద్దూరు పరిధిలోని మొత్తం 11 సబ్ సెంటర్లలో 14 మంది ఏఎన్ఎంలు ఎన్ని సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అందరూ చాలా అనుభవం కలిగిన సిబ్బంది ఉన్నా.. వైద్య సేవల పరంగా అనుకున్నంత పని జరగడంలేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కొందరు ఉదయం వచ్చి మధ్యాహ్నానికే ఇళ్లకు వెళ్ళిపోతున్నారన్నారు. ఇకపై వైద్యులు, సూపర్ వైజర్లు,ఏఎన్ఎంలు, ఇతర సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆయన ఆదేశించారు. ఏఎన్ ఎంల పనితీరును క్షేత్రస్థాయిలో సూపర్ వైజర్లు పర్యవేక్షించాలన్నారు.గ్రామాల వారీగా ఏఎన్సీ నమోదును అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు వైద్య పరీక్షల కోసం 102 వాహనం అందుబాటులో ఉంటుందా అని, ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని ఏఎన్ఎంలను అడిగారు. ప్రతి నెలలో ఎన్ని కాన్పులు జరుగుతున్నాయి? గర్భిణీలను కాన్పుల కోసం ఏ ఆసుపత్రి కి పంపిస్తున్నారని ప్రశ్నించారు. హై రిస్క్ కేసుల విషయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. బర్త్ ప్లాన్ ఎలా చేస్తున్నారని, ప్రణాళిక ప్రకారమే చేయాలన్నారు. గర్భిణీల నమోదు తో పాటు కాన్పు జరిగే వరకు వారికి ప్రభుత్వ పరంగా అందించిన వైద్య సేవల వివరాలన్నీ రికార్డులో ఉండాలన్నారు. ఇమినైజేషన్ వంద శాతం పూర్తి చేయాలన్నారు. మండలంలోని దమ్ గాన్ పూర్, రెనివట్ల గ్రామాలకు చెందిన గర్భిణీలకు ప్రైవేటు డెలివరీలు ఎందుకు అయ్యాయని, ప్రైవేట్ డెలివరీల వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పల్లెర్ల, పెదిరిపాడు గ్రామాలకు సంబంధించి గత నెల ఎన్ని డెలివరీ లు అయ్యాయని, ఈ నెలలో ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు డెలివరీలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు చేసుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఎన్ సి డి కార్యక్రమంలో ఏఏ టెస్టులు చేస్తున్నారని, ఎన్సిడి ఎంత వరకు వచ్చిందన్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించేలా వైద్య సిబ్బంది తమ పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ అసదుల్లా

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి13 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు స్థానంలో మంగళవారం మొహమ్మద్ అసదుల్లా వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూగా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా అదనపు కలెక్టర్కు ఎఒ భాను ప్రకాష్ పూల మొక్కను ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కొత్తగా బాధ్యతలు చేపట్టిన మొహమ్మద్ అసదుల్ల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అదనపు కలెక్టర్గా పనిచేసిన ఎస్. తిరుపతి రావు కొత్తగా వచ్చిన అదనపు కలెక్టర్ రెవెన్యూ కు బాధ్యతలు అప్పగించి కూర్చోబెట్టారు.



## అగ్ని వీర్ మహిళా పోలీస్కు ఎంపికైన హెచ్ సునీతను సన్మానించిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

జిల్లాలోని ప్రభుత్వ కళాశాల బాలికల వసతి గృహంలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న హెచ్ సునీత అగ్నివీర్ మహిళా పోలీస్ విభాగంకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్లు అనితను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు వి. పాండు, వసతి గృహ సంక్షేమ అధికారి స్వప్న ప్రియలు పాల్గొన్నారు.

### భూ కొలతల కొరకు వచ్చిన ధరకాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా సర్వే అధికారి వి. శ్రీరామ్

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 13 (జనం సాక్షి)**

వనపర్తి జిల్లాలోని మండల్ సర్వేయర్ల సర్వే పనులపై జిల్లా సర్వే అధికారి వి.శ్రీరామ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా సర్వే అధికారి, వి. శ్రీరామ్ మాట్లాడుతూ ఆయా మండలాలో రైతులు భూమి కొలతల కొరకీ పెట్టుకున్న ఆర్జిలను పరిశీలించారు. ప్రజవాణిలో యిచ్చిన దరఖాస్తులను పరిశీలించి వీటిని ఏలాంటి జాప్యం చేయకుండా పనిని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని మండలాల సర్వేయర్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్లు, బాస్కర్, నిర్మలబాయి, పెన్నయ్య పాల్గొన్నారు.

# వైద్య వృత్తి అత్యంత ఉన్నతమైనది



- వైద్య విద్యార్థులు మంచి డాక్టర్లుగా ఎదిగి ప్రజలకు సేవలందించాలి
- సంగారెడ్డి మెడికల్ కళాశాల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి టౌన్ జనం సాక్షి:**

వైద్య వృత్తి అత్యంత ఉన్నతమైనదని, విద్యార్థులు సబ్జెక్ట్పై పూర్తి అవగాహన కలిగేలా బాగా కష్టపడి చదివి, నైపుణ్యం గల డాక్టర్లుగా ఎదిగి ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి వైద్య విద్యార్థులకు ఉద్బోధించారు. మంగళవారం కలెక్టర్ సంగారెడ్డి మెడికల్ కళాశాల పనుల పురోగతిని, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించి పరిశీలించారు.మెడికల్ కళాశాల రెండో బ్లాక్లో నిర్మాణంలో ఉన్న కొత్త హాస్టల్ భవనాలు, పరిపాలన భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి స్వాధీనం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, ఆర్అండ్బి అధికారులకు సూచించారు. అదేవిధంగా మెడికల్ కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కాంపౌండ్ వాల్ పూర్తి చేయాలని చెప్పారు. మెడికల్ కళాశాల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ వృత్తి గౌరవ ప్రదమైనదని, విద్యార్థులకు సబ్జెక్టుపై పూర్తి నాలెడ్జ్ ఉన్నప్పుడే, రాబోయే రోజుల్లో డాక్టరుగా రోగుల ఆరోగ్య సమస్యలను పరిష్కరించ గలుగుతారని, అందుకు బాగా చదివి,మంచి డాక్టర్లుగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి ఆస్పత్రి మొత్తం కలియతిరిగి పరిశీలించారు. అన్నివార్డులను, ఆపరేషన్ థియేటర్లను, ఓపి, డయాలసిస్ సెంటర్, ఎంసిహెచ్, స్కానింగ్, రేడియాలజీ విభాగం, ల్యాబ్స్, తదితర అన్నింటిని తిరిగి చూసారు. ఆస్పత్రికి వచ్చిన పేషెంట్తో, నవజాత పిల్లల తల్లులతో, గర్భిణులతో మాట్లాడారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. డయాలసిస్ సెంటర్లో నమోదైన పేషెంట్ వివరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, ఆర్అండ్బి అధికారులు, తహాశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ విధులు అత్యంత బాధ్యతాయుతమైనవి

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్




**మక్తల్ ఫిబ్రవరి 13 (జనం సాక్షి)**

పోలీస్ శాఖ విధులు అత్యంత బాధ్యతాయుతమైనవి అని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. మంగళవారం నర్వ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ముందుగా పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారానికోసారి శ్రమదానం కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ విధులు నిర్వర్తించే సమయంలో ప్రతి ఒక్కరు క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని సూచించారు. యూనిఫామ్ నిట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని, ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా ఆఫీసులో నన్ను సంప్రదించాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్లోని రికార్డ్సని పరిశీలించారు. పెండింగ్లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను ఎస్ఐ, సిఐలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో రోజువారిగా నమోదవుతున్న ఫిర్యాదులు, కేసుల వివరాలు, రికార్డులను పరిశీలించి పోలీస్ స్టేషన్లో 5 ఇంప్లిమెంటేషన్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ అత్యంత బాధ్యతాయుతమైన వ్యవస్థ అని అన్నారు. విధుల పట్ల అంకితభావంగా ఉండి ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని అన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని, ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. దొంగతనాల నిర్మూలన కొరకు నిఘా ఏర్పాటు చేయాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. రహదారి వెంట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలని తెలియజేశారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని అన్నారు. సైబర్ నేరాలపై, 1930 టోల్ ఫ్రీ నెంబర్పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు తీసుకొచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు భద్రతా, భరోసా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతన సీఐ కుర్మయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిజాలు చెప్పాల్సిన అవసరం తమపై ఉంది

## కేంద్రం పెత్తనాన్ని బీఆర్ఎస్ గత పదేండ్లుగా అడ్డుకున్నది

## అంధకారంలో తెలంగాణ రైతాంగం భవిష్యత్తు

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్ర విమర్శలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** తెలంగాణ నదీ జలాలపైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ చలో నల్లగొండ సభకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో కేటీఆర్ తో పాటు సహచర ఎమ్మెల్యేలందరూ బహిరంగ సభకు ప్రత్యేక బస్సుల్లో తరలారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాకుండా.. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు కూడా ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయమైన తెలంగాణ భవన్ నుంచి నల్లగొండ సభకు వెళ్లే క్రమంలో మాజీ మంత్రి కడియం శ్రీహరి మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెత్తనాన్ని గత పది సంవత్సరాలుగా అడ్డుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం అని చెప్పారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాత్రం కేవలం రెండు నెలల్లోనే కృష్ణ, గోదావరి నది జలాల బోర్డులకు నదుల నిర్వహణను అప్పజెప్పిందని తెలిపారు.తెలంగాణ రైతాంగం భవిష్యత్తును అంధకారం చేసే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ గళం ఎత్తిందని పేర్కొన్నారు. నది జలాల పరిరక్షణ కోసం, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈరోజు నల్గొండ జిల్లాలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నిర్వహించే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ భయపడిందని, మంగళవారం జరిగిన అసెంబ్లీలో తమపై అబద్దాలు ప్రచారం చేసిందన్నారు. తెలంగాణ ప్రజలకు నిజానిజాలు తెలియజేయాల్సిన అవసరం తమపై ఉందన్నారు మాజీ మంత్రి కడియం శ్రీహరి. ఈరోజు మా పార్టీ అధ్యక్షులు తెలంగాణ ప్రజలకు నది జలాల పైన, వాటిని కేంద్రానికి అప్పజెప్పితే వచ్చే నష్టాల పైన సభలో వివరిస్తారని తెలిపారు. తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెద్దనాన్ని ఎట్టి పరిస్థితులలో ఒప్పుకోమన్నారు. ఈరోజు ప్రారంభమైన జల ఉద్యమం మొదటి అడుగు మాత్రమే అని హెచ్చరించారు. భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.

### అనారోగ్యంతో డిప్యూటీ సీఎం భట్టి సోదరుడు మృతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. హోమియో ఎండీ చదివిన మల్లు వెంకటేశ్వర్లు.. ఆయుష్ శాఖలో ప్రొఫెసర్ గా, అడిషినల్ డైరెక్టర్ గా పనిచేసి రిటైర్ అయ్యారు. వైరా 1వ వార్డులో ఉన్న తన నివాసంలోనే హోమియో ఆస్పత్రిని నిర్వహిస్తూ.. ప్రజలకు వైద్యం అందిస్తూ వచ్చారు. మల్లు వెంకటేశ్వర్లుకు హోమియో వైద్యంలో మంచి పేరుంది. అతని వద్ద వైద్యం చేయించుకునేందుకు రాష్ట్రంలో మిగతా ప్రాంతాల నుంచీ రోగులు వచ్చేవారు.మూడు నెలలుగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన ఆరోగ్యం.. మరింత క్షీణించడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేర్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగానే మూడు రోజుల క్రితం ఆయనకు గుండెపోటు వచ్చింది. కాలేయ సమస్య, గుండెపోటు కారణంగా ఆయన మంగళవారం ఉదయం కన్నుమూశారు. సాయంత్రం 5 గంటలకు స్వగ్రామమైన లక్ష్మీపురంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కాగా.. భట్టి మరో సోదరుడైన మల్లురవి కాంగ్రెస్ పార్టీలోనే ఉండి.. ఢిల్లీలోని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు.

# ఔటర్ రింగ్ రోడ్డుపై మెడికో ఆత్మహత్య

### కారులో ఆత్మహత్య చేసుకున్న పీజీ వైద్య విద్యార్థి



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** కుటుంబాల్లో మనస్పర్ధలతో కొందరు, అనారోగ్యం, పేదరికం, అప్పులబాధతో మరికొందరు, నిరుద్యోగం, పరీక్షల్లో ఫెయిల్.. ప్రేమలో విఫలం. ఇష్టంలేని పెళ్లితో ఇంకొందరు.. వరకట్న వేధింపులు,.అవమానం, డిప్రెషన్ ఇలా కారణాలు ఏదైతేనేం. క్షణికావేశంలో తిరిగి రాని లోకాలకు వెళ్లిపోతున్న వారి సంఖ్య రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది తప్ప తగ్గడం లేదు. తాజాగా పీజీ వైద్య విద్యార్థిని లక్ష్మీరచనారెడ్డి(25) ఔటర్ రింగ్‌రోడ్డుపై కారులో ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపుతోంది. ప్రాణాంతక ఇంజక్షన్ తీసుకోవడం వల్లే ఆమె మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం కాలనీలో నివాసముండే 26ఏళ్ల డాక్టర్ లక్ష్మీరచనారెడ్డి అనే మహిళ.. బాచుపల్లి మమత వైద్య కళాశాలలో పీజీ గైనకాలజీ ఇంటర్న్‌షిప్ చేస్తోంది. ఆమె తండ్రి మోతె ప్రకాష్‌రెడ్డి వ్యాపారి. రోజూ ఆమె కాలేజీకి కారులో వెళ్లి వచ్చేది. సోమవారం ఉదయం 8 గంటలకు ఇంటి నుంచి బయలుదేరిన రచనా ఔటర్ రింగ్‌రోడ్డుపై కారు పక్కకి నిలిపి.. డ్రైవింగ్ సీట్లోనే ఇంజక్షన్ తీసుకుని అపస్మారక స్థితిలోకి వెళ్లారు. కిష్టారెడ్డిపేట గ్రామ శివారులోని ఔటర్‌రింగ్ రోడ్డుపై కారులో ఓ యువతి అపస్మారక స్థితిలో ఉందని అమీన్‌పూర్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న లక్ష్మీరచనారెడ్డిని ఆమె చదువుకుంటున్న మమత ఆస్పత్రికే తరలించారు. ఆమె ప్రాణాలు కాపాడేందుకు డాక్టర్లు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో మృతి చెందింది. ప్రాణాంతక ఇంజక్షన్ తీసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పటాన్‌చెరు ఏరియా ఆసుపత్రికి తరలించి.. ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకునేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.లక్ష్మీ రచనారెడ్డి ఆత్మహత్య ఘటన.. మమతా ఆస్పత్రిలో, తోటి విద్యార్థుల్లో విషాదాన్ని నింపింది. ఆమె తల్లిదండ్రులు మాత్రం.. తమ కూతురికి ఎలాంటి ఇబ్బందులు లేవంటున్నారు. చదువంటే చాలా ఇష్టమని, డాక్టర్ అవ్వాలన్నది తన గోల్ అని, డాక్టర్ కావడమే జీవిత ఆశయంగా పెట్టుకుందని పేర్కొన్నారు. చదువు ఒత్తిడి తట్టుకోలేక ఈ నిర్ణయం తీసుకుందా ? లేక తనను ఎవరైనా వేధిస్తున్నారా అన్న కోణాల్లోనూ పోలీసులు విచారణ చేస్తున్నారు. రచనారెడ్డి అపస్మారక స్థితిలో ఉన్నపుడు కారులో డ్రైవర్ సీటులో సీటుబెల్ట్ పెట్టుకుని ఉందని, చేతికి కాన్యులా ఉండటంతో పాయిజన్ తీసుకుని ఉంటుందని భావిస్తున్నారు.

# కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజే కాదు

- ఒక బ్యారేజీ పిల్లర్లు కుంగితే ఇష్యూ చేస్తున్నారు
- శాసనసభలో సభా సంప్రదాయాలను ఉల్లంఘిస్తున్నారు
- ప్రధాన ప్రతిపక్షానికి మైక్ ఇవ్వకపోవడం అప్రజాస్వామికం



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** శాసనసభలో సభా సంప్రదాయాలను ఉల్లంఘించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావుఆగ్రహం వ్యక్తంచేశారు. అధికార పక్షం మాట్లాడిన తర్వాత ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకపోవడం సభా సంప్రదాయాలకు విరుద్ధమని చెప్పారు. మేడిగడ్డ పర్యటన ద్వారా తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్ రావు మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల లబ్ధిపొందిన ప్రజలను అడగాలని ప్రభుత్వానికి సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కాళేశ్వరాన్ని వాడుకుంటున్నారని చెప్పారు. అయినా కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదని.. అది 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్‌లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల ఉపయోగం కలగలిసిన సమూహమే కాళేశ్వరం ప్రాజెక్టు అని చెప్పారు. ఒక్క బ్యారేజీలో ఒకటి రెండు కుంగిపోతే కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేడిగడ్డ సందర్శనలో భాగంగా మీరు వెళ్లే దారిలో రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కుడెల్లి వాగు, పచ్చటి పొలాలు చూడాలన్నారు. కాళేశ్వరం ఫలితాలను గురించి రైతులను అడగాలని సూచించారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రంగనాయకసాగర్‌ను చూసి అద్భుతమని మెచ్చుకున్నారని గుర్తుచేశారు. ప్రాజెక్టును సరిదిద్దే ప్రయత్నం చేయాలని సూచించారు. విచారణ చేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. చాప్రాల్ వైల్డ్ లైఫ్ ప్రాంతంలో ప్రాణహిత కట్టాలని చూస్తే అనేక అడ్డంకులు వస్తాయని చెప్పారు. నాడు కేంద్రం, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. ప్రాణహిత చేవెళ్లను ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. తాము నీళ్లు లేని ప్రాంతం నుంచి ప్రాజెక్టును తరలించి పంటలకు నీళ్లు అందించామన్నారు. మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట పండిందంటే ఆ జలాల వల్లే జరిగిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో పంజాగుట్ట ఫ్లై ఓవర్ కూలి 20 మంది చనిపోయారని, దేవాదుల పైపులు పేలి నీళ్లు ఆకాశమంత ఎగిరాయన్నారు. అలాంటి ఘటనలు జరగడం బాధా కరమని చెప్పారు. కానీ తాము ముందుకు వెళ్లాం కదా అని తెలిపారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించొద్దని తాము నిద్ర లేపితే లేచారని, ఈ రోజు బీఆర్ఎస్ సభ ఉందని మీరు డైవర్ట్ చేయడం కోసం పోటీ కార్యక్రమం పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నీతిని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ సభలో వెల్లడించిన ప్రతి అంశాన్ని తూర్పారబట్టారు. ఆధారాలతోసహా కాంగ్రెస్ వాదన అబద్ధమని నిరూపించారు. దీంతో ఏం చేయాలో తెలియక కాంగ్రెస్ మంత్రులు, నేతలు హరీశ్‌రావుపై ముప్పేటదాడికి దిగారు. ఒకరి తర్వాత ఒకరు లేస్తూ హరీశ్‌రావును అడ్డుకొనేందుకు తీవ్రంగా యత్నించారు. అంశాన్ని పక్కదోవ పట్టించేందుకు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. హరీశ్‌రావు మాట్లాడుతుండగానే మంత్రి ఉత్తమ్‌కుమార్ పదే పదే లేస్తూ అడ్డుతగిలారు. అనంతరం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు పదే పదే లేస్తూ చర్చకు ఆటంకం కలిగించారు. మంత్రులే కాదు ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, ఆది శ్రీనివాస్ తదితరులు సైతం తమ స్థానాల నుంచి లేచి హరీశ్‌రావు ప్రసంగానికి అడ్డుతగిలే యత్నం చేశారు. కాంగ్రెస్ మంత్రులు లేవడం.. హరీశ్‌రావు మైక్‌ను స్పీకర్ కట్ చేయడం సభలో చర్చ సందర్భంగా పరిపాటిగా మారిపోయింది.

# రైతు రుణమాఫీపై అధికారుల అధ్యయనం

### రైతుల అప్పుల వివరాలు సేకరిస్తున్న అధికారులు

### డేటా రాగానే రుణమాఫీ అమలుచేస్తాం

### ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తాం

### ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి కీలక ప్రకటన




**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** రైతు రుణమాఫీపై ధరణి కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల అప్పుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారని తెలిపారు. డేటా రాగానే రుణమాఫీ చేస్తామని స్పష్టంచేశారు. ధాన్యానికి మద్దతు ధర ఇస్తామని చెప్పారు. అలాగే బోనస్ కింద రూ. 500 చెల్లిస్తామన్నారు. వరికి మద్దతు ధర ప్రస్తుతం రూ. 2060 రూపాయలుగా ఉంది. తాము రూ. 2600 చెల్లిస్తామని కోదండరెడ్డి హామీ ఇచ్చారు. కాగా తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు వేగంగా చర్యలు తీసుకుంటోంది. 6 గ్యారంటీల్లో ఇప్పటికే రెండు అమల్లోకి తీసుకొచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. అలాగే ఆరోగ్యశ్రీ పథకం పరిధిని రూ. 10 లక్షలకు పెంచింది. ఇప్పుడు ఎంతో కీలకమైన రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రకటించింది. ఈ స్కీమ్ ద్వారా ఎకరాకు రూ. 15 వేలు ఆర్థికసాయం అందిస్తామని తెలిపింది. రైతు కూలీలను ఆదుకుంటామని భరోసా ఇచ్చింది. వారికి ఏటా రూ. 12 వేలు ఇస్తామని భరోసా కల్పించింది. రైతుల రుణాలను మాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఒకేసారి రూ. 2 లక్షల రుణాన్ని మాఫీ చేస్తామని ప్రకటించింది. ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకునే దిశగా చర్యలు ప్రారంభించింది. రైతు రుణమాఫీపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని.. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పారు.మరోవైపు 6 గ్యారంటీల్లో మిగిలిన పథకాలను అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. ఇచ్చిన హామీలను 100 రోజుల్లోపే అమలు చేస్తామని సీఎం చాలాసార్లు చెప్పారు. ఆ మాట నెలబెట్టుకునే దిశగా కార్యాచరణ మొదలుపెట్టారు. త్వరలో గృహజ్యోతి పథకాన్ని అమలు చేయనున్నారు. ఇప్పటికే ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్హులను నిర్ణయించే ప్రక్రియ కొనసాగుతుంది. గృహజ్యోతి స్కీమ్ ద్వారా 200 యూనిట్ ఉచిత విద్యుత్ ను పేదలకు అందిస్తారు. అలాగే రూ. 500కే గ్యాస్ సిలిండర్లు అందించేందుకు చర్యలు చేపట్టారు. మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల పథకంపైనా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇలా 6 గ్యారంటీలను అమలు చేయడానికి చిత్తశుద్ధితో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది.

# సమ్మక్క-సారక్క జాతరకు పోటెత్తిన భక్తులు

## బంగారాన్ని తలపిస్తున్న బెల్లం ధరలు





**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** సమ్మక్క సారక్క అనగానే బెల్లం(బంగారం) గుర్తుకు వస్తుంది. ప్రతి రెండేళ్ళకి ఒకసారి జరిగే ఈ వేడుకను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించుకుంటారు. బెల్లాన్ని అమ్మవారికి సమర్పిస్తారు. కోరిన కోరికలు తీరిన తరువాత నిలువెత్తు బంగారం సమర్పించడం అనవాయితీగా వస్తోంది. జాతర కంటే ముందే ఇరవై రోజులనుండి అమ్మవారికి బెల్లాన్ని సమర్పిస్తుంటారు. ఎప్పుడూ అందుబాటులో ఉండే బెల్లం ధర ఇప్పుడు పెరుగుతు వస్తుంది. మొన్నటి వరకు కిలో రూ.30 ఉండగా ఇప్పుడు రూ. 60కి చేరుకుంది. బెల్లం ధరలు మరింత పెరిగుతుందని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మేడారంతో పాటు అనుబంధ జాతరలకి వెళ్తుంటారు. ముందుగా ఇంటి వద్ద అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. ఆ తరువాత ఇంటి వద్దనే లేదంటే జాతరల వద్ద నిలువెత్తు బంగారాన్ని సమర్పిస్తారు. ఈ విధంగా సమర్పించిన బంగారాన్ని భక్తులకి పంపిణి చేస్తారు. చాలా మంది భక్తులు నిలువెత్తు బంగారాన్ని సమర్పిస్తారు. అయితే ఇదే సమయంలో బెల్లపు ధరలు పెరుగుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 80 ప్రాంతాలలో అనుబంధ జాతరలు జరుగుతుంటాయి. ఈ జాతరలో ఉండే బెల్లం షాపులతో పాటు ఇతర ప్రాంతాల వద్ద భక్తులు బారులు తీరుతున్నారు. ఒకేసారి కిలోకు రూ. 30 వరకు ధర పెరిగింది. భక్తులు ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చెయడంతో కొంత మంది వ్యాపారస్తులు నాణ్యత లోపించిన బంగారం కుడా భక్తులకి అందిస్తున్నారు. హోల్ సెల్?గా కాస్తా తక్కువగా ఉన్నప్పటికీ రిటేల్?లో మాత్రం అధిక ధరకి అమ్ముతున్నారు. పల్లె, పట్నం అనే తేడా లేకుండా సమ్మక్క సారక్కని భక్తి భావంతో పూజిస్తారు. అమ్మవారి పూజ కోసం బెల్లాన్ని ప్రసాదంగా సమర్పిస్తారు. బెల్లం అని అనకుండా బంగారం అని పిలుస్తారు. మరో పది రోజుల పాటు జరుగనున్న జాతర కోసం ఇంకా ఎక్కువగానే బెల్లాన్ని వినియోగిస్తారు. దీంతో ఈ ముడు, నాలుగు రోజులలో బెల్లం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు. అయితే భక్తులు ఇవన్నీ లెక్కజేయకుండా నిలువెత్తు బంగారాన్ని సమర్పించి తమ భక్తి భావాన్ని చాటుకుంటున్నారు.

## గృహజ్యోతి అర్హులలెక్క తేలుస్తున్న అధికారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఒకటైన 'గృహజ్యోతి పథకం' అమలుకు చర్యలు వేగవంతం చేసింది. గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దీనికి అనుగుణంగా కచ్చితమైన అర్హుల లెక్కతేల్చే పనిలో పడ్డారు. ఉదాహరణకు వికారాబాద్ జిల్లానే తీసుకుంటే.. దీని పరిధిలో పరిగి, కొడంగల్, వికారాబాద్, తాండూరు నియోజకవర్గాలున్నాయి. నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడుతున్న నివాసాలు 1.9 లక్షలు ఉన్నట్లు అధికారుల అంచనా. ఆ మేరకు ప్రభుత్వానికి జాబితా పంపించారు. మొత్తం విద్యుత్తు సర్వీసు లెక్కలతో పాటు 200 యూనిట్లలోపు విద్యుత్తును వినియోగించే గృహాల లెక్కలు సైతం తీశారు. మరింత లోతుగా పరిశీలించి వివరాలు సేకరించే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. అర్హులందరికీ ఉచిత విద్యుత్తు అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లో లైన్‌మెన్లు, ఏజెన్సీ బిల్లింగ్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి బిల్లింగ్, ఐఆర్ మిషన్లతో ఇంటింటికీ వెళ్లి, విద్యుత్తు మీటర్ ఎవరి పేరిట ఉందో తెలుసుకొని వివరాలను ఐఆర్ మిషన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.ఆధార్ కార్డు, పాత రేషన్ కార్డు వివరాలు నమోదు చేస్తున్నారు. రేషన్ కార్డు లేకపోతే ఆ కాలమ్‌ను వదిలేస్తున్నారు. అద్దె ఇళ్లలో ఉన్న వారి వివరాలను కూడా సేకరిస్తున్నారు. ఈ నెల 15లోగా అందరి వివరాలు పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జనవరి తాలూకూ ఇళ్ల విద్యుత్తు బిల్లుల వసూళ్లకు వెళ్తున్న సిబ్బంది పనిలో పనిగా వివరాలు సేకరిస్తున్నారు.రు గ్యారంటీ పథకాల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు వంటి పథకాలను అమలు చేసింది. వీటితో పాటు ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల్లో సైతం 200 యూనిట్ల విద్యుత్తు వినియోగానికి సంబంధించిన అంశం పొందుపర్చి వివరాలు సేకరించడంతో ఈ పథకాన్ని సైతం త్వరలో ప్రభుత్వం అమలు చేస్తుందని వినియోగదారులు భావిస్తున్నారు. మరోవైపు ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు ఇంకా ఖరారు కాలేదు. వాటి జారీ అనంతరమే ఉచిత విద్యుత్తు ఎవరికి వర్తిస్తుందనేది తేలుతుంది. అప్పటి వరకు వేచి చూడాల్సిందేనని అధికారులు పేర్కొంటున్నారు.

# హైదరాబాద్-విజయవాడ హైవే మరమ్మతులకు మోక్షం



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిలోని ప్రమాదకర ప్రాంతాల(బ్లాక్ స్పాట్స్) దిద్దుబాటుకు మార్గం సుగమంకానుంది. ఎట్టకేలకు ఆరుగురు గుత్తేదారులు టెండర్ల దాఖలుకు ముందుకు వచ్చారు. గుత్తేదారులు ముందుకు రాకపోవటంతో పలు దఫాలు వాయిదా పడిన ప్రక్రియ ఈ సారైనా కొలిక్కి వస్తుందనే ఆశాభావాన్ని అధికారులు వ్యక్తంచేస్తున్నారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిలో పంతంగి టోల్‌ఎ÷-లాజా నుంచి తెలంగాణ సరిహద్దులోని నల్లబండగూడెం వరకు సుమారు 17 ప్రాంతాల్లో తరచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వాటిని చక్కదిద్దాలని గడిచిన కొన్నేళ్లుగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రం విడిపోయిన కారణంగా వాహనాల రద్దీ తగ్గిన నేపథ్యంలో నాలుగు వరసల రహదారిని ఆరు వరసలకు విస్తరించే అవకాశం లేదని, ప్రమాదకర ప్రాంతాలను సరిదిద్దేందుకు త్వరలో టెండర్లు ఆహ్వానిస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గడచిన ఏడాది లోక్‌సభలో ప్రకటించారు. మేరకు గతేడు జూన్ నెలలో తొలిసారి టెండర్లు ఆహ్వానించారు. గుత్తేదారుల ముందుకు రాలేదు. తర్వాత మరో రెండుసార్లు టెండర్లు పిలిచినా ఇదే పరిస్థితి. నాలుగో దఫా టెండర్లు ఆహ్వానించిన సందర్భంలో ముగ్గురు గుత్తేదారులు టెండర్లు దాఖలు చేయగా సాంకేతిక స్థాయిలో ఒకరు అనర్హతకు గురయ్యారు. ఆర్థిక బిడ్ల సమయంలో మరొకరు అనర్హతకు గురికావడంతో ఒక్కరే పోటీలో మిగిలారు. దీంతో కేంద్రం టెండరు రద్దు చేసింది. మరోదఫా రెండు సార్లు నోటిఫికేషన్ జారీ చేసినా ఫలితం లేకపోయింది. తాజాగా గతేడు డిసెంబరులో మరోదఫా కేంద్రం టెండర్లు ఆహ్వానించింది. టెండర్లు దాఖలు చేసేందుకు ఈ నెల పదో తేదీ చివరి గడువు కావటంతో ఆరుగురు గుత్తేదారులు ముందుకొచ్చారు. సాంకేతికంగా ఆరు టెండర్లు అర్హత పొందినట్లు సమాచారం. 17 ప్రాంతాల్లో దిద్దుబాటు పనులకు రూ.326 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు.

## శివరాత్రికి వేయిస్తంభాల గుడి కల్యాణమండపం రెడీ



**హనుమకొండ, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** హనుమకొండలోని చారిత్రక వేయిస్తంభాల గుడి ఆవరణలో నిర్మిస్తున్న కల్యాణ మండపం పనులు దాదాపు కొలిక్కి వచ్చాయి. వచ్చే శివరాత్రి నాటికి మండపాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లేదా కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు సమాచారం. 2005లో ప్రాచీన కల్యాణమండపాన్ని తొలగించి పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. నిధుల విడుదలలో జాప్యం, స్థపతితో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఏళ్ల తరబడి పనులు కొనసాగాయి. రెండేళ్ల కిందట కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండపాన్ని సందర్శించి తగినన్ని నిధుల విడుదలకు ఆదేశాలివ్వడంతో పనుల్లో వేగం పెరిగింది. వేయిస్తంభాల గుడికి, మండపానికి మధ్యనున్న భారీ రాతిగోడను తాజాగా కూల్చివేసి.. ఈ రెండింటినీ అనుసంధానించారు. కాకతీయుల కాలంలో శాండ్‌బాక్స్ పరిజ్ఞానంతో నిర్మించిన ఈ కట్టడాన్ని మళ్లీ అదే రీతిలో పునర్నిర్మించారు. దీన్ని తిలకించే భాగ్యం పర్యాటకులకు త్వరలో కలగనుంది. ఇంతవరకు కల్యాణమండపానికి కేంద్ర పురావస్తు శాఖ రూ.17 కోట్ల వరకు వెచ్చించింది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం మండపం పనులను పరిశీలించనున్నారు.

# తెలంగాణలో బదిలీల పర్వం

## 40 మంది మున్సిపల్ కమిషనర్లకు స్థాన చలనం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతోంది. తాజాగా 40 మంది మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. బుధవారంలోగా బదిలీ చేసిన కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ 40 మంది మున్సిపల్ కమిషనర్లు బుధవారమే కొత్త కార్యాలయంలో బాధ్యతలు తీసుకోవాలి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదీల ప్రక్రియ కొనసాగుతోంది. చాలా శాఖల్లోనూ అధికారులకు స్థానచలనం కలుగుతోంది. ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖలోకి 395 మంది ఎంపీడీవోలను సర్కార్ వేరే చోటుకి పంపింది. అలాగే ఎక్సైజ్ శాఖలోనూ భారీగా బదిలీలు జరిగాయి.మరో రెండు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ బదిలీలు జరుగుతున్నాయి. ఈసీ మార్గదర్శకాలతో ప్రభుత్వం 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లకు స్థాన చలనం కల్పించింది. ఈ క్రమంలోనే తాజాగా కాంగ్రెస్ సర్కార్ 40 మంది మున్సిపల్ కమిషర్లను బదిలీ చేసింది.రానున్న రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారులకు స్థానచలనం జరిగే అవకాశాలున్నాయి. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందు ఎన్నికల విధులకు అనుబంధంగా ఉండే శాఖల్లోకి అధికారులను బదిలీ చేసే అవకాశం ఉంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వస్తుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో బదిలీల ప్రక్రియను మరింత వేగవంతం చేశారు.

# స్వల్పంగా తగ్గుతున్న బంగారం ధర..

అంతర్జాతీయ మార్కెట్లలో పరిస్థితులకు అనుగుణంగా దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారట్ల బంగారం (తులం) ధర మంగళవారం స్వల్పంగా రూ.50 తగ్గి రూ.63,100 వద్ద స్థిర పడిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ తెలిపింది. సోమవారం ట్రేడింగ్‌లో పది గ్రాముల (24 క్యారెట్స్) బంగారం ధర రూ.63,150 వద్ద ముగిసింది. మరోవైపు కిలో వెండి ధర రూ.75,400 వద్ద కొనసాగుతున్నది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమొడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ స్పందిస్తూ.. -ఢిల్లీ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ధరలు (24 క్యారెట్స్) తులం ధర రూ.50 తగ్గి రూ.63,100 వద్ద ట్రేడ్ అయ్యాయి- అని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్‌లో స్పాట్ గోల్డ్ ఔన్స్ ధర ఒక డాలర్ తగ్గి 2021 డాలర్ల వద్ద ట్రేడయింది. అమెరికా రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాల వెల్లడికి ముందు అమెరికా బాండ్లు, డాలర్ ధర బలోపేతం కావడంతో అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధరలు స్వల్పంగా తగ్గుతున్నాయి. మంగళవారం పొద్దు పోయిన తర్వాత అమెరికా రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలు వెలువడతాయని సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయంగా వెండి ఔన్స్ ధర 22.82 డాలర్లు పలికింది. ఎంసీఎక్స్ మార్కెట్లో బంగారం ఫ్యూచర్స్ (24 క్యారట్స్-తులం) ధర రూ.200 పెరిగి రూ.62,280 వద్దకు చేరుకున్నది. సాంకేతిక కారణాలతో ఎంసీఎక్స్ మార్కెట్లో ట్రేడింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది.



# భారత్‌లో టాప్ బిజినెస్ స్కూల్

### ప్రపంచంలో 31వ ర్యాంకింగ్

**హైదరాబాద్, (జనంసాక్షి) :** మేనేజ్‌మెంట్ విద్యలో మెరికల్లాంటి విద్యార్థులను సానబెట్టి ప్రపంచ సంస్థలకు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) అందిస్తోంది. ఇక్కడ కోర్సులు పూర్తిచేసుకున్నవారు ఆకర్షణీయ వేతనాలతో, వ్యాపార ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తూ, ఉన్నత స్థాయిలో, విశ్వవ్యాప్తంగా రాణిస్తున్నారు.
దేశంలోని బిజినెస్ స్కూల్స్‌లో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) అగ్రస్థానంలో నిలిచింది. ఫైనాన్షియల్ టైమ్స్ (ఎఫ్‌టీ) గ్లోబల్ ఎంబీఏ ర్యాంకింగ్ 2024 విడుదల చేసిన నివేదికలో ఈ విషయం వెల్లడించింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి బిజినెస్ స్కూల్స్‌లో ఐఎస్‌బీ 31వ ర్యాంకింగ్‌ను దక్కించుకుంది. గత ఏడాది ఐఎస్‌బీ 39వ స్థానంలో ఉండగా ఈసారి ఏకంగా 31 స్థానానికి దూసుకుపోయింది. మరోవైపు ఆసియాలోని టాప్ బీ స్కూల్స్‌లో 6 నుంచి 5వ స్థానానికి చేరుకుంది. రీసెర్చ్‌పరంగా భారత్‌లో నంబర్‌వన్ ర్యాంకింగ్‌ను దక్కించుకోగా అంతర్జాతీయంగా 52వ స్థానంలో నిలిచింది. ఈ సంస్థను 2001లో స్థాపించారు. 260 ఎకరాల్లో (110 హెక్టార్లు) ఇది విస్తరించి ఉంది. ఇందులో 130 నుంచి 210 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించేలా ఏర్పాటు చేశారు.

# పట్టణాల్లో నిరుద్యోగిత 6.5..

### మహిళల నిరుద్యోగిత రేటు 8.6 శాతం

న్యేఢిల్లీ, ఫిబ్రవరి 13(ఆర్ఎన్ఎ)ః పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం రేటు మూడో త్రైమాసికంలో (అక్టోబరు-డిసెంబరు 2023) 15 ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న వ్యక్తులకు 6.5 శాతంగా నమోదైంది. మహిళల నిరుద్యోగిత రేటు 8.6 శాతం నమోదైంది. ఈ మేరకు కేంద్ర గణాంకాల, కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో శ్రామికశక్తి భాగస్వామ్య రేటు (ఎల్ఎఫ్‌పిఆర్) 2022 మూడో త్రైమాసికంలో 48.2 శాతం నుండి 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసు గల వ్యక్తుల కోసం 2023 మూడో త్రైమాసికంలో 49.9 శాతానికి పెరుగుతున్న ధోరణిని చూపించిందని మంత్రిత్వశాఖ తెలిపింది. అదే కాలంలో, మహిళా శ్రామికశక్తి భాగస్వామ్య రేటు 22.3 శాతం నుంచి 25 శాతానికి పెరిగింది. ఇది ఎల్ఎఫ్‌పిఆర్‌లో మొత్తం పెరుగుతున్న ధోరణిని ప్రతిబింబిస్తుందని తెలిపింది. వర్కర్-పాపులేషన్ రేషియో (డబ్ల్యుపిఆర్)లో పెరుగుతున్న ట్రెండ్ గుర్తించింది. పట్టణ ప్రాంతాల్లో ఎల్ఎఫ్‌పిఆర్ అక్టోబర్- డిసెంబర్ 2022లో 44.7 శాతం నుండి అక్టోబర్- డిసెంబర్ 2023 నాటికి 46.6 శాతానికి పెరిగింది. పురుషుల్లో ఈ కాలంలో ఇది 68.6 శాతం నుండి 69.8 శాతానికి పెరిగింది. మహిళల్లో ఇది 20.2 శాతం నుండి 22.9 శాతానికి పెరిగింది. లఏప్రిల్-జూన్ 2023లో పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు ఏడాది క్రితం 7.6 శాతం నుండి 6.6 శాతానికి తగ్గింది. ప్రధానంగా దేశంలో కోవిడ్-సంబంధిత పరిమితుల అస్థిరమైన ప్రభావం కారణంగా ఏప్రిల్-జూన్ 2022లో నిరుద్యోగం ఎక్కువగా ఉంది.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 530 | ₹ 64 |
| వరంగల్ | ₹ 532 | ₹ 64 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్
₹62,810 (24 క్యారెట్లు) | ₹59,220 (22 క్యారెట్లు)
చెన్నై
₹58,100 (22 క్యారెట్లు) | ₹46,480 (18 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹75,400

# కొత్త స్టోరేజీ వేరియంట్‌లో పోకో ఎక్స్6 5జీ

ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ షియోమీ సబ్ బ్రాండ్ పోకో తన పోకో ఎక్స్6 5జీ ఫోన్‌లో కొత్త వేరియంట్ భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. గత నెలలో 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ, 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ ఆవిష్కరించిన పోకో.. తాజాగా 12 జీబీ ర్యామ్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్‌ను మార్కెట్లోకి తెచ్చింది. పోకో ఎక్స్6 ఫోన్ స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్2 ఎస్వోసీ చిప్ సెట్, 67 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5100 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటాయి. ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. 64-మెగా పిక్సెల్ సెన్సర్ మెయిన్ కెమెరా, 8-మెగా పిక్సెల్ సెన్సర్ అల్ట్రా వైడ్, 2 -మెగా పిక్సెల్ మాక్రో సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా ఉంటాయి. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 1800 నిట్స్ పీక్‌బ్రైట్ నెస్‌తో 6.67-అంగుళాల అమోలెడ్ డిస్ ప్లే స్క్రీన్ విత్ 1.5 కే రిజొల్యూషన్ ఉంటుంది.
ఫ్లిప్ కార్ట్ ద్వారా పోకో తన పోకో ఎక్స్6 5జీ ఫోన్ విక్రయిస్తుంది. 12 జీబీ ర్యామ్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ ఫోన్ ధర రూ.23,999గా నిర్ణయించారు. మిర్రర్ బ్లాక్, స్నో స్టోర్మ్ వైట్ కలర్ ఆప్షన్లలో ఈ ఫోన్ లభిస్తుంది. ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ కార్డులపైనా, ఈఎంఐ ఆప్షన్లతో కొనుగోలు చేస్తే రూ.3000 డిస్కౌంట్ లభిస్తుంది.
పోకో ఎక్స్6 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.21,999, 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ




స్టోరేజీ వేరియంట్ రూ.24,999లకు లభిస్తాయి. ఈ ఫోన్లు ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హైపర్ ఓఎస్ వర్షన్‌పై పని చేస్తాయి. మూడేండ్ల పాటు ఆండ్రాయిడ్ అప్ డేట్స్, నాలుగేండ్ల పాటు సెక్యూరిటీ అప్ డేట్స్ లభిస్తాయి.

# బ్యాకింగ్ షేర్ల దన్ను..



- లాభాల్లోకి స్టాక్ మార్కెట్లు..
- రిలయన్స్ ఎం-క్యాప్ ఏరూ.20 లక్షల కోట్లు..
- దలాల్ స్ట్రీట్‌లో సరికొత్త చరిత్ర..!

దేశీయ బెంచ్ మార్క్ సూచీలు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ రంగ షేర్లలో కొనుగోళ్ల మద్దతు లాభాల్లో పయనించాయి. మంగళవారం ఉదయం సెన్సెక్స్ 71,292.08 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి నష్టాల్లోకి వెళ్లాయి. కొద్దిసేపటి తర్వాత కోలుకున్న సూచీలు చివరి వరకు లాభాల్లో ట్రేడయ్యాయి. ఇంట్రాడేలో ఒక దశలో 70,924.30 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 71,662.74 గరిష్ఠానికి చేరింది. చివరకు 482.70 పాయింట్ల లాభంతో 71,555.19 వద్ద స్థిర పడింది. నిఫ్టీ సైతం నిఫ్టీ 127.30 పాయింట్లు పెరిగి 21,743.30 వద్ద స్థిరపడింది. దాదాపు 1,284 షేర్లు పురోగమించగా.. 1,994 షేర్లు పతనమయ్యాయి. మరో 62 షేర్లు మారలేదు. నిఫ్టీలో హిందాల్కో ఇండస్ట్రీస్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, బీపీసీఎల్, దివీస్ లేబొరేటరీస్, అల్ట్రాటెక్ సిమెంట్ టాప్ లూజర్స్‌గా నిలిచాయి. కోల్ ఇండియా, యూపీఎల్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ బ్యాంక్ లాభపడ్డాయి. సెక్టార్ల వారీగా మెటల్ మినహా మిగతా అన్ని సూచీలు బ్యాంక్, హెల్త్‌కేర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, క్యాపిటల్ గూడ్స్ 0.4-1.5 శాతం మధ్య పెరిగాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.2 శాతం చొప్పున వృద్ధిని నమోదు చేశాయి. ఇదిలా ఉండగా.. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ సంక్షోభం నేపథ్యంలో మాతృత సంస్థ వన్97 కమ్యూనికేన్స్ లిమిటెడ్ షేర్లు భారీగా పతనమవుతున్నాయి. మంగళవారం ఒకే రోజు 10శాతం నష్టంతో రూ.380కి చేరింది. ఆర్‌బీఐ తీసుకున్న చర్యల నేపథ్యంలో పేటీఎం షేర్లు ఇప్పటి వరకు 45శాతం వరకు పతనమయ్యాయి.
ముకేశ్ అంబానీ సారధ్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ సరికొత్త రికార్డు నెలకొల్పింది. దేశీయ స్టాక్ మార్కెట్లలో మంగళవారం ట్రేడింగ్ మొదలైన తర్వాత సంస్థ స్టాక్ తాజా గరిష్ట స్థాయిని తాకడంతో రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.20 లక్షల కోట్ల మార్కును దాటేసింది. అంతర్గత ట్రేడింగ్‌లో రిలయన్స్ స్క్రిప్ట్ 1.89 శాతం పుంజుకుని తాజా 52 వారాల గరిష్ట స్థాయి రూ.2,957.80ని తాకింది. గత రెండు వారాల్లోనే రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.లక్ష కోట్లు పెరిగింది. గత జనవరి 29న రూ.లక్ష కోట్ల ఎం-క్యాప్ పెంచుకుని రూ.19 లక్షల కోట్ల మార్కును దాటేసింది. ఈ ఏడాది ప్రారంభం నుంచి సంస్థ షేర్ దాదాపు 14 శాతం పెరిగింది. ముంబై కేంద్రంగా ముడి చమురు నుంచి టెలికం వరకు వివిధ రంగాల్లో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్.. దలాల్ స్ట్రీట్‌లో అత్యధిక సంపద సృష్టికర్తల్లో ఒకటిగా నిలిచింది. 2005 ఆగస్టు నాటికి రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.లక్ష కోట్ల మైలురాయిని దాటింది. రూ.10 లక్షల ఎం-క్యాప్ మైలురాయిని దాటేందుకు 14 ఏండ్లు పట్టింది. 2019 నవంబర్ నాటికి రిలయన్స్ ఎం-క్యాప్ రూ.10 లక్షల కోట్లు దాటింది. తిరిగి మరో రూ.10 లక్షల కోట్ల ఎం-క్యాప్

## జాతీయం అంతర్జాతీయం

### పాకిస్థాన్‌లో రెండు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం!!

**కరాచి,ఫిబ్రవరి13 (జనంసాక్షి) :**
పాకిస్థాన్ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వలేదు. ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ లభించలేదు. ఆ దేశంలో 265 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మాజీ ప్రధాని ఇమ్రాన్ నేతృత్వంలో పాకిస్థాన్ తెహ్రీక్- ఇ-ఇన్సాఫ్ ( పీటీఐ) మద్దతు పోటీ చేసిన ఇండిపెండెట్స్ 101 చోట్లు గెలిచారు. నవాజ్ షరీఫ్ చెందిన పాకిస్థాన్ ముస్లిం లీగ్-ఎన్ (పీఎంఎల్-ఎన్) 75 స్థానాల్లో విజయం సాధించింది. పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) 54 సీట్లు కైవసం చేసుకుంది. పాకిస్థాన్ లో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాలేదు. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పీఎంఎల్-ఎన్, పీపీపీ పార్టీలు సంకీర్ణ సర్కార్‌ను ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నాయి. మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్, మాజీ మంత్రి బిలావల్ భుట్టోలు చేతులు కలిపారు. మరోవైపు పాకిస్థాన్ సైన్యం మద్దతు నవాజ్ షరీఫ్‌కే ఉంది.

# మహారాష్ట్ర కాంగ్రెస్‌లో సంక్షోభం

- చవాన్ బాటలో మరికొంత మంది ఎమ్మెల్యేలు..?

**మహారాష్ట్ర, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :**
మిలింద్ దేవరా, బాబా సిద్ధిక్‌ల ఫిరాయింపుల తర్వాత సీనియర్ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ నిష్క్రమణతో కాంగ్రెస్‌కు అతిపెద్ద దెబ్బ తగిలిందని చెప్పొచ్చు. సోమవారం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన చవాన్ ఫిబ్రవరి 15న బీజేపీలో చేరే అవకాశం ఉంది. కాగా ఆయన రాజీనామా తర్వాత పార్టీ నుంచి మరి కొందరు ఎమ్మెల్యేలు పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఆదర్శ్ కుంభకోణంలో విచారణలో ఉన్న చవాన్ మాస్ లీడర్. చాలా మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కూడా తనకుంది. పార్టీలో ఆయనకు చాలా మంది విధేయులు ఉన్నారని, రానున్న రోజుల్లో వారు తమ నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. చవాన్ రాజీనామా చేసిన వెంటనే శాసనమండలి మాజీ సభ్యుడు అమర్‌నాథ్ రాజుర్కర్ కాంగ్రెస్‌కు రాజీనామా చేయగా, మరో 18 మంది ఎమ్మెల్యేల రాజీనామా చేస్తారని జోరుగా ప్రచారం సాగుతోంది. వీరిలో జితేష్ అంతపుర్కర్, మోహన్ హంబర్డే, నాందేడ్ నుంచి మాధవరావు పవార్, లాతూర్ నుంచి అమిత్ దేశ్‌ముఖ్, ధీరజ్ దేశ్‌ముఖ్, విజయ్ వాడెట్టివార్ ఉన్నారు. ఎన్‌సీపీలో చేరుతున్నట్లు పుకార్లు వినిపిస్తున్న వారిలో బాబా సిద్ధిక్ కుమారుడు జీషన్ సిద్ధిక్, అస్లాం షేక్ కూడా ఉన్నారు. వాడెట్టివార్, షేక్ అమీన్ పటేల్ సోషల్ మీడియాలో ఈ వార్తలను ఖండించారు. చవాన్ షాక్ తర్వాత, రాష్ట్ర కాంగ్రెస్ యూనిట్ చర్యకు దిగింది. బుధవారం తన ఎమ్మెల్యేలందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసింది. బాలాసాహెబ్ థోరట్, పృథ్వీరాజ్ చవాన్ తదితర సీనియర్ నాయకులు శాసనసభ్యులందరినీ సంప్రదించి తాము పార్టీతోనే ఉన్నామని



అందరూ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. వారిలో ఒక్కరు కూడా ఎక్కడికీ వెళ్లడం లేదని మాజీ ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చవాన్ అన్నారు. బీజేపీ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తోందని అన్నారు. పలుస్-కడేగావ్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే విశ్వజీత్ కదమ్ తన గురించి అవాస్తవాలు బయటపెడుతున్నారని పేర్కొన్నారు. "నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయలేదని, ఇంకా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నానని స్పష్టం చేస్తున్నాను. నా నియోజకవర్గ ప్రజలతో చర్చించకుండా నేను ఎలాంటి నిర్ణయం తీసుకోను" అని కదమ్ సోమవారం వీడియో సందేశంలో తెలిపారు. చవాన్‌కు సన్నిహితుడిగా భావించే రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విజయ్ వాడెట్టివార్ కూడా పార్టీ నుండి వైదొలగడం లేదని ఖండించారు. అశోక్ చవాన్ నిర్ణయం దురదృష్టకరం, దిగ్భ్రాంతికరం అని ఆయన అన్నారు. ఇతర పార్టీలను బీజేపీ విచ్ఛిన్నం చేయడంతో ప్రజలు విసిగిపోయారు. వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారు.

### మా భూభాగం నుంచి

# ఐరాస ఏజెన్సీలు తొలగించండి

- ఇజ్రాయెల్ హౌసింగ్, నిర్మాణశాఖ మంత్రి ఆదేశాలు జారీ
- 'యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ'పై ఇజ్రాయెల్ చర్యలు

**గాజా,ఫిబ్రవరి13(జనంసాక్షి) :** గాజాలో పాలస్తీనా యుద్ధబాధితుల పునరావాసం, సాయం కోసం పనిచేస్తున్న ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ 'యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ'పై ఇజ్రాయెల్ చర్యలు చేపట్టింది. తమ భూభాగంలోని ఆ సంస్థ కార్యాలయాలను తక్షణమే మూసేయాలని ఆ దేశ హౌసింగ్, నిర్మాణశాఖ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు.. ఆ సంస్థతో ఉన్న కాంట్రాక్టులనూ నిలిపివేయాలని అందులో పేర్కొన్నారు. ఈ ఆదేశాల ప్రకారం ఆ సంస్థ ఇజ్రాయెల్‌లో లీజుకు తీసుకొన్న, ఉపయోగిస్తున్న భూభాగాలను ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఈ సంస్థ పాలస్తీనా శరణార్థులకు ఆహారం, నీరు వంటివి సరఫరా చేస్తుంది. యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏకు చెందిన మొత్తం 13,000 మంది ఉద్యోగుల్లో 12 మంది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై జరిగిన దాడిలో పాల్గొన్నట్లు ఆధారాలు దొరికాయి. ఓ మహిళ కిడ్నాప్‌లోనూ వీరి హస్తం ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఏజెన్సీ వారిని విధుల నుంచి తొలగించింది. కానీ, దాదాపు డజనుకుపైగా దేశాలు ఈ ఘటనతో అప్రమత్తమై ఆ సంస్థకు 450 మిలియన్ డాలర్ల నిధులను నిలిపివేశాయి. దాని 2024 బడ్జెట్‌లో ఈ మొత్తం సగానికి సమానం. అన్నిటి కంటే ముఖ్యంగా యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ ప్రధాన కార్యాలయం కిందే భారీ సొరంగాన్ని ఐడీఎఫ్ దళాలు ఇటీవలే గుర్తించాయి. దీనిలో హమాస్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ ఉన్నట్లు తేలింది. వీటికి సంబంధించిన సర్వర్లు కూడా ఇక్కడే ఉన్నాయి. భారీగా మందుగుండు, ఆయుధాలను గుర్తించారు. ఈ ఏజెన్సీకి థామస్ వైట్ డైరెక్టర్‌గా వ్యహరిస్తున్నారు. ఈ భవన కాంపౌండ్ నుంచి నిత్యం భారీ ఎత్తున ట్రక్కుల్లో మట్టిని బయటకు తరలిస్తున్నా.. తనకు ఈ సొరంగం గురించి తెలియదనడంపై ఇజ్రాయెల్ ఆగ్రహంగా ఉంది. ఈ నేపథ్యంలో చర్యలు మొదలుపెట్టింది.

# అబుదాబిని ముంచెత్తిన భారీ వర్షాలు

### మంచుగడ్డలతో నిండిపోయిన రోడ్లు

**అబుదాబి,ఫిబ్రవరి13(జనంసాక్షి) :** ప్రధాని మోడీ రెండ్రోజుల పర్యటన నిమిత్తం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కి వెళ్లారు. ప్రస్తుతం ఆయన అబుదాబిలో పర్యటిస్తున్నారు. కానీ అక్కడ పెద్ద ఎత్తున భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలతో పాటు వడగండ్లు కూడా పడడంతో రోడ్లన్నీ మంచుగడ్డలతో నిండిపోయాయి. దీంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఉద్యోగులు తమ ఆరోగ్యం మరియు భద్రతను చూసుకోవాలని కోరింది. భారీ వర్షాల కారణంగా కారు నీళ్లలో కొట్టుకుపోయాయి. ఇక పలు దుకాణాలు నీటిలో మునిగిపోయాయి. దీనికి సంబంధించిన వీడియోలో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇదిలా ఉంటే బుధవారం అబుదాబిలో తొలి హిందూ దేవాలయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించనున్నారు. అనంతరం జాయెద్ స్పోర్ట్స్ సిటీ స్టేడియంలో జరిగే 'అహ్లాన్ మోడీ' కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మోడీ ప్రసంగించనున్నారు. మరోవైపు అబుదాబిలో ప్రతికూల వాతావరణం నెలకొంది. దీంతో అహ్లాన్ మోడీ ఈవెంట్‌పై ప్రభావం చూపించే అవకాశం ఉన్నట్లు నిర్వాహకులులు భావిస్తున్నారు. దీంతో ఈ కార్యక్రమానికి జనాలు హాజరయ్యే విషయంలో సందిగ్ధం నెలకొంది. భారీగా జనాలు తగ్గవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఇక పర్యటనలో భాగంగా మోడీ.. అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ మరియు యూఏఈ వైస్ ప్రెసిడెంట్, ప్రధాన మంత్రి, రక్షణ మంత్రి షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్‌లతో ద్వైపాక్షిక సమావేశాలు జరగనున్నాయి.

# ఉక్రెయిన్‌పై రష్యా జిర్కాన్ క్షిపణిని ప్రయోగం

**గాజా,ఫిబ్రవరి13 (జనంసాక్షి) :** రష్యా తన అమ్ములపొదిలోని అత్యాధునిక అస్త్రాన్ని ఉక్రెయిన్ పై ప్రయోగించింది. ఈ విషయాన్ని మాస్కో బహిర్గతం చేయకపోయినా.. కీవ్ ఫోరెన్సిక్ పరిశోధనా సంస్థ బృందం గుర్తించింది. ఫిబ్రవరి 7వ తేదీన కీవ్‌పై జరిగిన ఒక దాడిలో జిర్కాన్ హైపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణిని వాడినట్లు ఆ బృందం వెల్లడించింది. "సేకరించిన శకలాలు, విడిభాగాల ముక్కలు, దాడి జరిగిన తీరు ఆధారంగా ఇది ఏమిటో గుర్తించాము. యుద్ధంలో తొలిసారి రష్యా జిర్కాన్‌ను ప్రయోగించింది" అని ఆ సంస్థ ప్రకటించింది. కాకపోతే దీనిని ఎక్కడి నుంచి ప్రయోగించారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇప్పటికే మాస్కో నుంచి నిత్యం జరుగుతున్న దాడులతో కీవ్ గగనతల రక్షణ వ్యవస్థ పూర్తిగా అలసిపోయింది. తాజాగా రష్యా జిర్కాన్ క్షిపణుల వినియోగం ప్రారంభించడంతో.. ఉక్రెయిన్ సమస్యలు మరింత పెరిగినట్లైంది. ఒక్కసారి ఈ క్షిపణి గాల్లోకి ఎగరడం మొదలుపెడితే దానిని ప్రపంచంలోని ఏ అత్యున్నత గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకోలేదు. అమెరికాకు చెందిన మిసైల్ డిఫెన్స్ అడ్వొకసి అలయన్స్ అంచనా ప్రకారం ఈ క్షిపణి గంటకు 9,900 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. "వారు చెప్పిన సమాచారం నిజమైతే.. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణి జిర్కాన్. దానిని అడ్డుకోవడం అసాధ్యం. ఈ క్షిపణి ప్రయాణించే సమయంలో వేగానికి చుట్టూ ప్లాస్మా మేఘంతో వలయం ఏర్పడుతుంది.

### ఢిల్లీలో ఏడు లోక్‌సభ స్థానాల్లో

# ఒకటి కాంగ్రెస్‌కు ఇస్తాం

### కాంగ్రెస్‌కు ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆఫర్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి13 (జనంసాక్షి) :**
ఇండియా కూటమిలో దోబూచులాట జరుగుతోంది. విపక్ష పార్టీలన్నీ కూమిటిలో ఉన్నా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. పొత్తులో ఉంటూనే ఎవరికి వారే అభ్యర్థులను ప్రకటించేస్తున్నారు. ఇప్పటికే యూపీలో అఖిలేష్ యాదవ్ అభ్యర్థులను ప్రకటించేశారు. ఇక తృణమూల్ కాంగ్రెస్ కూడా బెంగాల్‌లో కాంగ్రెస్‌తో పొత్తు ఉండబోదని తెలిపింది. ఇకపోతే పంజాబ్, చండీగఢ్‌లో ఆప్ అభ్యర్థులను ప్రకటించేసింది. తాజాగా ఢిల్లీ విషయంలో కూడా అదే జరుగుతుందని చెబుతూనే కాంగ్రెస్‌కు ఒక సీటు ఇస్తామంటూ ఆప్ ప్రకటించింది. ఢిల్లీలో ఉన్న ఏడు లోక్‌సభ స్థానాల్లో ఒకటి కాంగ్రెస్‌కు ఇస్తామని



ఆప్ తెలిపింది. ఆప్ ఎంపీ సందీప్ పాఠక్ మాట్లాడుతూ.. వాస్తవ పరిస్థితుల ఆధారంగా ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా ఇచ్చే అవకాశం లేదని.. కానీ పొత్తు ధర్మాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్‌కు ఒక సీటు ఇస్తామని ఆప్ వెల్లడించింది. సీట్ల సర్దుబాటుపై ఇండియా కూటమిలో ఇప్పటికే వివాదాలు పెరుగుతున్న వేళ ఆప్ ప్రకటన వెలువడటం గమనార్హం. తాజాగా వచ్చిన ఈ ప్రతిపాదనపై కాంగ్రెస్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. ఇటీవల పంజాబ్‌లో జరిగిన ఓ సభలో కేజ్రీవాల్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఢిల్లీలోని ఏడు లోక్‌సభ సీట్లను ఆప్‌కు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. ఇప్పుడు దానికి తగ్గట్లుగానే ఆప్ నుంచి ప్రతిపాదన వచ్చింది. వాస్తవానికి ఇరు పార్టీలు ఢిల్లీలో 4:3 నిష్పత్తిలో సీట్లు పంచుకోవాలని చర్చలు జరుగుతున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. కానీ ఇప్పుడు అందుకు భిన్నంగా పరిస్థితులు ఏర్పడ్డాయి.

# అమెరికా అధ్యక్ష బాధ్యతలకు సిద్ధమే

### ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ వెల్లడి

**వాషింగ్టన్,ఫిబ్రవరి13 (జనంసాక్షి) :**
అమెరికా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించడానికి తాను సిద్ధమేనని ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడించారు. అధ్యక్షుడు జో బైడెన్ జ్ఞాపకశక్తి, వయసుపై తీవ్ర విమర్శలు వస్తోన్న వేళ.. ఆమె స్పందన ఆసక్తికరంగా మారింది. అమెరికా అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి ఏదైనా అనూహ్య పరిస్థితిలో ఆ పదవి నుంచి దిగిపోవాల్సి వస్తే.. ఉపాధ్యక్ష పదవిలో ఉన్నవారు ఆ బాధ్యత చేపడతారు. అలాచూస్తే.. హారిస్ )కే ఆ బాధ్యతలు దక్కుతాయి. అయితే, ఆ బాధ్యతలు చేపట్టే విషయంలో ఆమె సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అనుమానాలను తోసిపుచ్చుతూ..'నేను అధ్యక్ష బాధ్యతలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాను. అందులో ఎలాంటి సందేహం లేదు. నన్ను గమనించిన ప్రతి ఒక్కరికీ నా సామర్థ్యం గురించి తెలుసు' అని



బదులిచ్చారు. వయసురీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు ఇటీవల ఒక నివేదిక పేర్కొంది. దానికి రెండురోజుల ముందు హారిస్ ఇంటర్వ్యూ జరిగింది. 81 ఏళ్ల వయసున్న బైడెన్‌జ్ఞాపకశక్తి చాలా తక్కువగా ఉందని ఆ నివేదిక పేర్కొంది. జీవితంలోని కీలక సంఘటనలను సైతం ఆయన జ్ఞాపకం తెచ్చుకోలేకపోయారని తెలిపింది. కుమారుడి మరణం విషయమూ గుర్తులేదని ఆ నివేదిక పేర్కొంది. బైడెన్‌ను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ స్పెషల్ కౌన్సిల్ రాబర్ట్ హుర్ ఈ నివేదికను రూపొందించారు. దీనిని వైట్‌హౌస్ తీవ్రంగా ఖండించింది. అలాగే హారిస్‌కూడా బైడెన్‌కు మద్దతుగా స్పందించారు. ఎన్నికలు సమీపిస్తోన్న వేళ వెలువడిన ఈ నివేదిక రాజకీయ ప్రేరేపితమని తోసిపుచ్చారు.

## కార్పొరేషన్‌కు సహకరించాలి

**సకాలంలో బిల్లులు చెల్లించాలి.. నగరపాలక సంస్థ కమిషనర్ నాగేశ్వర్**



గోదావరిఖని(జనంసాక్షి):మరింత మెరుగైన సేవలందించడానికి ఇంటి పన్నులు, నల్లా బిల్లులు , లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి సహకరించాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగేశ్వర్ కోరారు. మరో కొద్ది రోజుల్లో 2023-24 ఆర్థిక సంవత్సరం ముగియయనున్న నేపథ్యంలో పన్ను వసూళ్లలో పురోగతి సాధించడానికి స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు.పన్నులు చెల్లించడానికి గడువు తేదీ దాటిపోయిన నేపథ్యంలో జరిమానాతో సహా వసూలు చేస్తున్నట్లు తెలిపారు.మొండి బకాయదారుల ఆస్తులు జప్తు చేయడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## వావిలాల వైద్యాధికారి పర్యవేక్షణలో విటమిన్ ఎ కార్యక్రమం



**జమ్మికుంట, ఫిబ్రవరి 13 (జనం సాక్షి):** తెలంగాణ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి విటమిన్ 'ఎ' ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నది. అందులో భాగంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనజవేరియా పర్యవేక్షణలో ఈరోజు నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు మరియు అంగన్వాడీ కేంద్రాలలో 9 నెలల నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ విటమిన్ 'ఎ' ద్రావణం ఇవ్వడం జరుగుతుందని, 20వ తేదీ మరియు 27వ తేదీలలో ఎన్ డి డి కార్యక్రమం ఉన్నందున ఆ తేదీలలో నిర్వహించ బడదు. 9 నెలల నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ విటమిన్ 'ఎ'ద్రావణం పూర్తి అయ్యేవరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అలాగే తొమ్మిది నెలల నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఐదు సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు విటమిన్' ఎ' ద్రావణం వేసుకోవాలి విటమిన్ 'ఎ' ద్రావణం అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలలో అందుబాటులో ఉంటుందని ఇప్పటికే "విటమిన్ " ద్రావణం ఇవ్వబడి ఉంటే కనీసం నాలుగు నెలలు గ్యాప్ ఉండాలన విటమిన్ అనేది కంటి చూపునకు తోడ్పడే విటమిన్ అని ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డే మమత ప్రసాద్ పెద్దంపల్లి గ్రామంలో విటమిన్ 'ఎ'కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ చిన్నారులకు విటమిన్ 'ఎ'ద్రావణం వేయడం జరిగిందనీ, ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతరలోపు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- గుడి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలి
- నెల రోజుల్లోగా గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, వేములవాడ(జనంసాక్షి):** మార్చి 7 నుండి 9 వరకు నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం వేములవాడలో అదనపు కలెక్టర్ పి.గౌతమితో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను, గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను, గ్రంథాలయ భవన నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో వారు పరిశీలించారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి జాతర లోపు ఆలయ గుడిచెరువులో రూ 90 లక్షలతో నిర్మిస్తున్న శివార్చన స్టేజ్ పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో జాప్యం తగదని, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు శివార్చన స్టేజిని సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గుడిచెరువు ప్రాంగణంలో భక్తుల కోసం షెడ్లు నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. రూ 12 కోట్లతో చేపడుతున్న గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని పర్యాటక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు ఎంతమేరకు పనులు పూర్తయ్యాయనే వివరాలను ఆరా తీశారు. సివిల్ పనులు పూర్తయ్యాయని, రెయి లింగ్ పనులు కొనసాగుతున్నాయని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ల్యాండ్ స్కేపింగ్, ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట వస్తువుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రత్యేక ఆకర్షణ లైటింగ్ అమర్చాలన్నారు.

**నేల లోపు గ్రంథాలయ భవనం పూర్తి చేయాలి**

వేములవాడ తహశీల్దార్ కార్యాలయ అవరణలో పాఠకులు, పోటీ పరీక్షలు సన్నద్ధమయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం రూ 1 కోటి 45 లక్షలతో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతిలో వేగం పెంచి, రాబోయే నెల రోజుల్లోగా గ్రంథాలయ భవనాన్ని సిద్ధం చేయాలని సూచించారు.

**బీటీ రోడ్ విస్తరణ, డ్రైనేజీ, లేయర్ పనులు జాతర లోపు పూర్తి చేయాలి**

వేములవాడలో తెలంగాణ తల్లి చౌరస్తా నుండి కోరుట్ల బస్టాండ్ వరకు 600 మీటర్ల మేర 4 వరుసల రహదారి విస్తరణ, డ్రైనేజీ నిర్మాణం, రోడ్డుపై లేయర్ పనులను మహాశివరాత్రి జాతర లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయ్యాయని సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. బీటీ రోడ్ విస్తరణ, రోడ్డుపై లేయర్ నిర్మాణ పనులను చేపట్టి నిర్దేశిత గడువు లోగా పూర్తి చేస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. అయన వెంట పంచాయితీ రాజ్ ఈఈ సూర్య ప్రకాష్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేష్ కుమార్, ఆలయ ఈఈ రాజేష్, పర్యాటక శాఖ ఏఈ జీవన్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ సత్యనారాయణ, ఏఈ పవనకుమారి,అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యలక్ష్మికాలనీ అభివృద్ధి నూతన కమిటీ..

గోదావరిఖని(జనంసాక్షి) :5వ డివిజన్‌లోని రాజ్యలక్ష్మికాలనీఅభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కొరకు నూతనంగా అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు.కాలనీ అభివృద్ధి కమిటీకి గౌరవ అధ్యక్షులుగా కాలనీ వ్యవస్థాపకులు గాజుల రాజమల్లు, అధ్యక్షులుగా ఊరగోండ రమేష్, ప్రధాన కార్యదర్శిగా దబ్బెట శంకర్, కోశాధికారులుగా గాదె సమ్మయ్య,వేముల రమేష్, ఉపాధ్యక్షులుగా చిప్ప రవి, సాంబయ్య, సహాయ కార్యదర్శులుగా కొండ్ర శంకర్, తోట శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా కల్లేపల్లి రాజ్‌కు మార్, కూర రాజేందర్, వర్మని సురేష్, జనగామ రవి, ఎండి సుకూర్, పుట్ట చంద్రమౌళి, సలహాదా రులుగా ఆర్ల రాజమల్లు, గౌడ రవిని ఎన్నుకున్నారు.

## సమ్మక్క-సారలమ్మ జాతరలో ఏర్పాట్లు పరిశీలించిన జీఎం



**గోదావరిఖని, ఫిబ్రవరి 13, (జనంసాక్షి):** గోదావరినది పరివాహక ప్రాంతంలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్ల గురించి సింగరేణి సంస్థ ద్వారా భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్ల కోసం ఆర్‌జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాసు అధికారులతో పరిశీలించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆర్‌జీ-1 ఏరియా సహకారంతో భక్తుల సౌకర్యార్థం శ్రీసమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణంలో భక్తులకు మంచినీటి సౌకర్యం, అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ప్రత్యేక బ్యారీకేడ్స్, విద్యుత్తు సౌకర్యం, స్నానఘట్టాలు, పరిసర ఆలయ ప్రాంగణమంత లైటింగ్ తదితర ఏర్పాట్ల కోసం సంబంధిత అధికారులతో పర్యవేక్షించారు.గోదావరినదిలో నీరు నిండుగా ఉండటంతో జాతర జరుగు సమయంలో అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తులకు కనీస అవసరాలు కల్పించాలని, తాత్కలిక మౌలికవసతులు కల్పించి త్వరితగతిన కేటాయించిన పనులను పూర్తిచేయలని సంబధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం (సివిల్) నాగేశ్వర్ రావు, డీజీఎం (ఏరియా వర్క్‌షాప్) మదన్‌మోహన్, డీవైఎస్సీ వసంత్‌కుమార్, సీనియర్ సెక్యురిటి అధికారి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## క్రమశిక్షణతో విధులు నిర్వహించండి

**రామగిరి, ఫిబ్రవరి 13, (జనంసాక్షి):** క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లు అన్నారు.సింగరేణి లో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వ్యాలి డేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్‌లకు కారుణ్యనియామకాల ఉత్తర్వులను ఇటీవల జారీ చేయడం జరిగినది.అందులో భాగంగా 178 మంది అభ్యర్థులకు స్థానిక ఎంవి టిసి లో శిక్షణ కొరకు ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మంగళ వారం ఎంవిటిసి నందు నిర్వహించిన కార్యక్రమం లో వారిని ఉద్దేశించి ఏపీఏ జీ.ఎం. కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని, సంస్థ ఇచ్చేటువంటి శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, ఉద్యోగం లో చేరిన తరువాత క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని అన్నారు. అంతేకాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రత తో విధులు నిర్వహించాలని అన్నారు.సింగరేణి సంస్థలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించడానికి ప్రస్తుతం చాలా అవకాశాలు ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకొని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు.సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసమే కాకుండా వారి కుటుంసభ్యుల కోసం కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు.ప్రతి ఉద్యోగి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఎస్‌వో టు జీఎం డి.బైద్య, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్‌రెడ్డి, విటిసి మేనేజర్ మల్లన్న, డివైఎస్‌ఇ ఎ.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేగేటుతో భక్తులకు తీవ్రఇబ్బందులు

**సమ్మక్క-సారలమ్మ భక్తులకోసం తాత్కాలిక మరమ్మత్తులు చేయండి**



**గోదావరిఖని, ఫిబ్రవరి 13, (జనంసాక్షి):** మరో పక్షం రోజులలో ప్రారంభం కానున్న గోలివాడ సమ్మక్క. సారలమ్మ జాతర నేపథ్యంలో. అంతర్గం మండలంలోని పెద్దంపేట గ్రామంలోని రైల్వే గేటుతో భక్తులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని, పెద్దంపేట రైల్వేస్టేషన్ మీదుగా విలేజీ అంతర్గం వెళ్లే రహదారిలో. పెద్దంపేట రైల్వే వంతెన వద్ద అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపడితే.భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని పలువురు భక్తులు కోరుతున్నారు జాతరకు గోదావరిఖని ,రామగుండం, ఎన్టీపీసీ,ఆర్టీసీ బస్సులు,ఆటోలు, కార్లు. ద్విచక్ర వాహనాలలో భక్తులు ఈ రోడ్డు మర్గానా తరలి వస్తుంటారు. మూడవ రైల్వే లైన్ నిర్మాణం పూర్తి అయిన అనంతరం పెద్దంపేట రైల్వే గేటు వద్ద గంటల తరబడి గేటు మూసి ఉండటంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. వేలాదిగా భక్తులు జాతరకు రానుండటంతో. గంటల తరబడి గేటు పడితే కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచి పోయి. ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో ఈ రైల్వే వంతెన వద్ద తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో పాటు. రోడ్డుకు ఇరువైపులా ఎపుగా పెరిగిన తుమ్మ చెట్లు. పిచ్చి మొక్కలు తొలగించి ఈ రోడ్డును వినియోగంలోకి తేవాలని భక్తులు కోరుకుంటున్నారు అధికారులు. జాతర నిర్వాహకులు దృష్టి సాధించాలని భక్తులు. ప్రజలు కోరుతున్నారు.







# జెఈఈ (మెయిన్) ఫలితాలలో అల్ఫోర్స్‌కు పర్సంటైల్ పంట

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 13 (జనంసాక్షి)** ఐఐటి - జెఈఈ (మెయిన్) - 2024 మొదటి విడత పరీక్ష ఫలితాలు మంగళవారం రోజు విడుదల చేయబడ్డాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ... ఈ ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభతో జాతీయస్థాయిలో అత్యద్భుత పర్సంటైల్ సాధించారని తెలుపుతూ... బి.అదిత్యారావు 99.85 పర్సంటైల్తో అగ్రస్థానంలో నిలువగా జి.శ్రీహాస్ 99.74, సుబోద్ చౌధరి 99.59, యమ్. శ్రీరామ్ 99.42, ప్రణీత్ 99.20, నిఖేశ్ చోప్రా 99.08. ఎ. శివవరుణ్ 99.05, సిహెచ్.అనూహ్య 98.99, పి. రఘువీర రెడ్డి 98.96, ఎస్.సత్య అమూల్య 98.95, విశాల్ రెడ్డి 98.94, షఫీక్ 98.94, శివశంకర వరప్రసాద్ 98.91, శ్రీనిధి 98.83, యమ్.ప్రహర్ష 98.83, ఎం.పునీత్ మనోహర్ 98.83, రవి చంద్ర 98.42, ఎ.కార్తీక్ 98.19 సాధించారు. అనేక మంది విద్యార్థులు 90 అ పై పర్సంటైల్ సాధించడం విశేషమని రెండవ విడత ఫలితాలలో కూడ మా అల్ఫోర్స్ విద్యార్థులు అఖండ విజయం సాధిస్తారని పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన, పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘనవిజయం సాధించడం జరిగిందన్నారు. రాబోయే ఐఐటి (అడ్వాన్స్), నీట్ , ఎంసెట్ లో కూడ మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుత ర్యాంకులు సాధిస్తారని విశ్వసిస్తూ... ఐఐటి - జేఈఈ (మెయిన్) ఫలితాలలో అద్భుత పర్సంటైల్ సాధించిన మా అల్ఫోర్స్ ఆణిముత్యాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు.

# జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో పారమిత జయకేతనం

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 13 (జనంసాక్షి)** నగరంలోని స్థానిక పద్మనగర్ లో పారమిత క్షేత్ర కళాశాల విద్యార్థులు జె.ఈ.ఈ మెయిన్స్ లో ప్రభంజనం సృష్టించారని పారమిత విద్యా సంస్థల అధినేత డా.ఇ. ప్రసాద రావు తెలిపారు. వారు మాట్లాడుతూ... అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ, ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రెండో విద్యా సంవత్సరంలోను నర్మల కృష్ణతేజ 98.63, ఎం.దినేష్ రెడ్డి 96.79, జి.మనస్విని 96.47 పర్సంటైల్ తో జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించి తెలుగు రాష్ట్రాల్లోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు. పారమిత క్షేత్ర కళాశాల నుంచి మొత్తం 79 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 8 మంది విద్యార్థులకు 91 పర్సంటైల్ కు పైగా సాధించారు. కాగా గత సంవత్సరం జనవరి 2023 జె.ఈ.ఈ మెయిన్స్ ఫలితాల్లో 98.48 పర్సంటైల్ సాధించగా ఈ సంవత్సరం 98.63 పర్సంటైల్ తో మెరుగైన ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా 2023 ఏప్రిల్ లో జరిగిన ఐఐటీ జేఈఈ మెయిన్స్ సెషన్ 2 లో 99.42 పర్సంటైల్ సాధించగా, ఈ సంవత్సరం కూడా అద్భుత ప్రతిభను కనబరిచి తమ సత్తా చాటారు. అలాగే 2024 ఏప్రిల్ లో జరగబోయే జె.ఈ.ఈ మెయిన్స్ సెషన్ 2 లో మరింత ధృఢ సంకల్పంతో అద్భుత ఫలితాలు సాధిస్తారని విద్యా ర్థులు, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు ఆశా భావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు మాట్లాడుతూ... దృఢమైన అభ్యాసం, పర్యవేక్షణ విజయానికి కారణమని అత్యు త్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, పారమిత - క్షేత్ర కళాశాల అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలల డైరెక్టర్ రశ్మిత, అనుకర్ రావు , ప్రసూన, వి.యు.ఎం. ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, సమన్వయకర్త ఆర్.నాగరాజు పాల్గొన్నారు.



నర్మల కృష్ణ తేజ (98.63)



ఎం.దినేష్ రెడ్డి. (96.79)



జి.మనస్విని (96.47)



## పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ సీటును 'కొప్పుల'కు ఇవ్వాలి

**- 'ఖని' కాంగ్రెస్ లీగల్‌సెల్ న్యాయవాదులు..**

గోదావరిఖని(జనంసాక్షి):పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ ఎంపీ సీటును సీనియర్ కాంగ్రెస్ నాయకులు, లీగల్‌సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్‌కు కేటాయించాలని గోదావరి ఖని లీగల్‌సెల్ న్యాయవాదులు అధిష్టాన వర్గాన్ని కోరారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో వారు మాట్లాడారు.గత 30 సంవత్సరాల నుంచి కొప్పుల శంకర్ కాంగ్రెస్ పార్టీలో ఉంటున్నారన్నారు.పార్టీ పట్ల విధేయుడిగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారని వారు గుర్తు చేశారు.జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శంకర్ అభ్యర్థిత్వాన్ని పరిగణలోకి తీసుకొని ఎంపీ సీటు ఇచ్చే విధంగా చూడాలన్నారు.శంకర్ కాంగ్రెస్ పార్టీలో అంకితభావం,చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు.లీగల్‌సెల్ అధ్యక్షునిగా ఉన్న శంకర్‌కు ఈసారి ఎంపీ సీటు కేటాయించాలని వారు కోరారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ లీగల్‌సెల్ వైస్ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కన్వీనర్ ముక్క రవికుమార్,మహ్మద్‌తాజుద్దీన్, వేల్పుల మురళీధర్‌యాదవ్, సతీష్‌కుమార్, గొట్టె నరేష్, చిదురాల రమేశ్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ డిపిఆర్ఓ బదిలీ




**రాజన్నసిరిసిల్లబ్యూరో.ఫిబ్రవరి 13,(జనంసాక్షి)** సమాచార, పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ హెడ్ ఆఫీస్ కు డిపిఆర్ఓ మామిండ్ల దశరథం బదిలీ అయ్యారు. మంగళవారం ఈ మేరకు ఆ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఎన్నికల బదిలీల నేపథ్యంలో డిపిఆర్ఓ మామిండ్ల దశరథం బదిలీ అయ్యారు.ప్రస్తుతం సమాచార హెడ్ ఆఫీస్ లో అసిస్టెంట్ డైరెక్టర్ హోదాలో మామిండ్ల దశరథం కొనసాగుతూ జిల్లా ఇంచార్జీ బాధ్యతలు చూస్తున్నారు. ఇదే జిల్లా కోనరావుపేట మండలం కొలనూర్ వీరి స్వగ్రామం. రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఐదున్నర సంవత్సరాలు గా మామిండ్ల దశరథం సేవలు అందించారు. సిద్దిపేట, కామారెడ్డి, కరీంనగర్, జగిత్యాల జిల్లా పౌర సంబంధాల అధికారి గానూ పని చేశారు.ఫ్రెండ్లీ ఆఫీసర్ గా పేరుపొందారు. గతంలో కీలకంగా ఉన్న సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల జిల్లాలో సమర్థవంతంగా పని చేశారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలను చైతన్యం చేసేందుకు ప్రత్యేక డాక్యుమెంటరీ లు రూపొందించారు.మీడియా ను ఎప్పటి కప్పుడు సమన్వయం చేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర్చడంలో విశేష కృషి చేశారు. కరీంనగర్ డిపిఆర్ఓ కార్యాలయంలో అదనపు పౌర సంబంధాల అధికారి గా పని చేసిన శారదను ఇక్కడికి బదిలీ చేసి ఇంచార్జీ డిపిఆర్ఓగా నియమించారు.

## 20 నుంచి క్లస్టర్ బస్‌యాత్రలు

**నేడు పార్లమెంటు కార్యాలయం ప్రారంభం: బీజేపీ సీనియర్ నాయకులు హన్మంత్‌గౌడ్..**

గోదావరిఖని(జనంసాక్షి) :ఈ నెల 20వ తేదీ నుంచి 29వరకు క్లస్టర్‌వారిగా బస్‌యాత్రలు ప్రారంభించనున్నామని బీజేపీ సీనియర్ నాయకులు మేరుగు హన్మంత్‌గౌడ్ అన్నారు.మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో బీజేపీ గెలుపునకు శ్రీకారం చుట్టనున్నామన్నారు.నిజామాబాద్, ఆదిలాబాద్, పెద్దపెల్లి క్లస్టర్ యాత్ర 20వ తేదీన ముథోల్‌లో ప్రారంభం కానుందని హన్మంత్‌గౌడ్ పేర్కొన్నారు.క్లస్టర్ ఇంచార్జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ నేతృత్వంలో బస్‌యాత్ర కొనసాగుతుందన్నారు. నియోజకవర్గాల వారిగా రోడ్‌షో, సదస్సులు, బహిరంగ సభలు ఈ సందర్భంగా నిర్వహించనున్నా మన్నారు. జాతీయ నాయకులు సభల్లో పాల్గొని దేశ ప్రధాని నరేంద్రమోడీ సాధించిన




విజయాలను, వివిధ సంక్షేమ పథకాలను వక్తలు సభల ద్వారా ప్రజలకు వివరించ నున్నారని చెన్నూరు అసెంబ్లీ ప్రబారి క్యా తం వెంకటరమణ తెలిపారు.అదే విధంగా పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించనున్నామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దపల్లి రవీందర్, నాయకులు సులువ లక్ష్మీనరసయ్య, మాదరవేణి సమ్మయ్య యాదవ్, జక్కుల నరహరి, సీతకారి చంద్రశేఖర్, జనగామ సాగర్, బొల్లారపు రామకృష్ణ, కుమ్మరి మల్లిఖ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్రాభివృద్ధి దిశగా అత్యుత్తమ సేవలనందించారు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి,ఫిబ్రవరి 13(జనంసాక్షి) : జిల్లాలోని గ్రామాల సమగ్రాభివృద్ధి దిశగా గ్రామీణ శాఖలకు అధిపతులుగా సంబంధిత అధికారులు అత్యుత్తమ సేవలనందించారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు. రాష్ట్రంలో నిర్వహించిన గ్రామీణ పంచాయతీ అధికారుల బదిలీ నేపథ్యంలో బదిలీపై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జడ్పీ సీఈఓలకు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలలో మనం 25 నుంచి 30 సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేస్తామని, చివరకు మనల్ని గుర్తు పెట్టుకునేది ప్రజలతో మనం వ్యవహరించిన తీరు, ఆపదలో వచ్చినప్పుడు



వారికి కల్పించిన ధైర్యం, మనం పని చేసేటప్పుడు మన సహ అధికారులతో, సిబ్బందితో ప్రవర్తించిన తీరును చివరి వరకు జ్ఞాపకం పెట్టుకుంటారని కలెక్టర్ తెలిపారు.డి.పి.ఓ. చంద్రమౌళి జిల్లాలో 263 గ్రామ పంచాయతీలను నిర్వహిస్తూ పకడ్బందీగా ఫైలింగ్ చేస్తూ ప్రతి అంశాన్ని స్పష్టంగా తెలియజేస్తూ కలెక్టర్ పనితీరును సులభతరం చేశారని, పంచాయతీ లలో వినూత్న కార్యక్రమాలు అమలు చేసేందుకు అనేక సలహాలు, సూచనలు అందించారని, పెద్దపల్లి జిల్లాలోని అధికారులు ప్రజలకు మంచి చేసే దిశగా ముందుకు సాగుతున్నారని అన్నారు.అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ప్రభుత్వ విధి నిర్వహణలో బదిలీలు సహజమని, పెద్దపల్లి జిల్లాలో కలెక్టర్ ఆదేశాలతో అధికారులు చిత్తశుద్ధితో చేసిన కృషి వల్ల అన్ని కార్యక్రమాలలో పెద్దపల్లి జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉందని అన్నారు.భవిష్యత్తులో సైతం ముగ్గురు అధికారులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని, వారి కుటుంబ బాధ్యతలు తీర్చుకుంటూ ఒత్తిడి లేకుండా జీవితం సాఫీగా జరిగిపోవాలని, ఉద్యోగ విధులలో సైతం అద్భుత ప్రదర్శన కనబరిచి మంచి సేవలందించాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ బదిలీపై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి సునీతలను సన్మానించారు.పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధుమోహన్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## ప్రజల శ్రేయస్సు కోసమే పీఎం సూర్య ఘర్

ప్రారంభిస్తున్నాం. రూ.75 వేల కోట్ల పెట్టుబడితో తీసుకొస్తున్న ఈ ప్రాజెక్ట్‌తో.. ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించి కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీని కింద అందించే సబ్సిడీలను నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం. రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు బ్యాంకుల నుంచి భారీ రాయితీపై రుణాలు పొందొచ్చు. ప్రజలపై ఎలాంటి వ్యయభారం ఉండదని హామీ ఇస్తున్నాం" అని ప్రధాని మోదీ 'ఎక్స్ (ట్విటర్)'లో వెల్లడించారు.క్షేత్రస్థాయిలో ఈ పథకానికి ప్రచారం తీసుకొచ్చేందుకు.. పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీలకు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. వారు తమ పరిధిలో ఈ రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ప్రోత్సహించాలని సూచించారు. ఈ పథకంతో విద్యుత్ బిల్లులు తక్కువ రావడంతో పాటు ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపారు. "సౌరశక్తిని, స్థిరమైన అభివృద్ధిని మరింత విస్తృతం చేద్దాం. గృహ వినియోగదారులు, ముఖ్యంగా యువత ఈ 'సూర్య ఘర్' పథకాన్ని బలోపేతం చేయాలని కోరుతున్నానన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆట
JANAMSAKSHI DAILY



## ఒకే జట్టు తరపున బరిలోకి ముగ్గురు అన్నదమ్ములు



పాకిస్తాన్ సూపర్ లీగ్ 9వ ఎడిషన్ ఫిబ్రవరి 17 నుంచి ప్రారంభమవుతుంది. ఈ టోర్నీలో 6 జట్లలో ఇస్లామాబాద్ యునైటెడ్, కరాచీ కింగ్స్, లాహోర్ ఖలందర్స్, ముల్తాన్ సుల్తాన్స్, పెషావర్ జల్మీ, ఖ్వెట్టా గ్లాడియేటర్స్ తలపడనున్నాయి. పాకిస్థాన్ సూపర్ లీగ్ సీజన్-9లో నసీమ్ షా సోదరులు అదే జట్టు తరపున ఆడనున్నారు. ఇస్లామాబాద్ యునైటె డ్ ఫ్రాంచైజీ ఈ ముగ్గురు సోదరులను ఎంపిక చేసింది. ఈ విధంగా ఒకే లీగ్‌లో ఒకే జట్టులో అన్నదమ్ములు ఆడేందుకు సిద్ధమయ్యారు. పాకిస్థాన్ సూపర్ లీగ్ సీజన్-9లో నసీమ్ షా సోదరులు అదే జట్టు తరపున ఆడనున్నారు. ఇస్లామాబాద్ యునైటెడ్ ఫ్రాంచైజీ ఈ ముగ్గురు సోదరులను ఎంపిక చేసింది. ఈ విధంగా ఒకే లీగ్‌లో ఒకే జట్టులో అన్నదమ్ములు ఆడేందుకు సిద్ధమయ్యారు. నసీమ్ షాలాగే ఈ ఇద్దరు తమ్ముళ్లు కూడా ఫాస్ట్ బౌలర్లే. పాకిస్థాన్ తరపున నసీమ్ ఇప్పటికే అద్భుత ప్రదర్శన చేశాడు. మరోవైపు, హునైన్ షాకు పలు లీగ్‌లలో ఆడిన అనుభవం ఉంది. చిన్న సోదరుడు ఉబైద్ షా ఇటీవల ముగిసిన అండర్-19 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ తరపున ఆడాడు. ఇప్పుడు ఈ ముగ్గురు సోదరులు ఇస్లామాబాద్ యునైటెడ్ తరుపున కలిసి కనిపిస్తారనే నమ్మకంతో ఉన్నారు. పాకిస్థాన్ సూపర్ లీగ్ 9వ ఎడిషన్ ఫిబ్రవరి 17 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో 6 జట్లలో ఇస్లామాబాద్ యునైటెడ్, కరాచీ కింగ్స్, లాహోర్ ఖలందర్స్, ముల్తాన్ సుల్తాన్స్, పెషావర్ జల్మీ, ఖ్వెట్టా గ్లాడియేటర్స్ తలపడనున్నాయి.

## బంగ్లాదేశ్ కెప్టెన్‌గా స్టార్ బ్యాటర్ నజ్ముల్ హొస్సేన్ శాంటో

బంగ్లాదేశ్ కొత్త కెప్టెన్‌గా స్టార్ బ్యాటర్ నజ్ముల్ హొస్సేన్ శాంటో ఎంపికయ్యాడు. మూడు ఫార్మాట్లలో శాంటోకు జట్టు పగ్గాలను అప్పగిస్తూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) సోమవారం నిర్ణయం తీసుకుంది. తదుపరి 12 నెలలు బంగ్లా కెప్టెన్‌గా శాంటో ఉంటాడని బీసీబీ ప్రెసిడెంట్ నజ్ముల్ హసన్ పపోన్ తెలిపారు. ఈ 12 నెలలు శాంటో సారథిగా తానేంటో నిరూపించుకుంటే.. ఆ తరువాత కూడా కొనసాగే అవకాశం ఉంది. టెస్టు, టీ20ల్లో కెప్టెన్‌గా ఉన్న స్టార్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ రాజకీయాలపై దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన షకీబ్ రీఎంట్రీపై అనిశ్చతి నెలకొంది. మరోవైపు అతడు కంటి సమస్యతో కూడా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో త్వరలో జరగనున్న శ్రీలంక సిరీస్‌కు షకీబ్ దూరమయ్యాడు. సీనియర్ బ్యాటర్ తమీమ్ ఇక్బాల్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నా.. అంతర్జాతీయ క్రికెట్ ఆడుతాడో లేదో అన్నది తెలియదు. వన్డే ప్రపంచకప్ 2023కు ముందు వన్డే కెప్టెన్సీ నుంచి తమీమ్ తప్పుకోగా.. షకీబ్ జట్టు పగ్గాలు అందుకున్నాడు. ప్రపంచకప్ అనంతరం షకీబ్ కూడా వన్డే, టీ20 కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పి.. టెస్టుల్లో మాత్రమే కొనసాగతానని తెలిపాడు. షకీబ్ ఇప్పటిలో రీ ఎంట్రీ ఇచ్చేలా లేదు. ఈ నేపథ్యంలోనే శాంటోను అన్ని ఫార్మట్లలో కెప్టెన్‌గా బీసీబీ నియమించింది. నజ్ముల్ హొస్సేన్ శాంటో గతంలో బంగ్లాకు కెప్టెన్‌గా చేశాడు. గతేడాది సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో జట్టుకు సారథ్యం వహించాడు. అతడి నాయకత్వంలోని బంగ్లా సిరీస్‌ను 1-1తో డ్రాగా ముగించింది.





## టీమిండియా మాజీ కెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్ కన్నుమూత

భారత క్రికెట్‌లో విషాదం చోటు చేసుకుంది. టీమిండియా మాజీ కెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్ కన్నుమూశారు. ఆయన వయసు 95 ఏళ్లు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో మంగళవారం తెల్లవారు జామున బరోడాలోని తన నివాసంలో ఆయన తుది శ్వాస విడిచారు. గత 12 రోజులుగా ఐసీయులో ఉన్న దత్తాజీరావు ఈ తెల్లవారుజామున మరణించినట్లు కుటుంబ సభ్యులు పీటీఐకి తెలిపారు. భారత మాజీ ఓపెనర్, జాతీయ కోచ్ అన్షుమాన్ గైక్వాడ్ తండ్రే దత్తాజీరావు గైక్వాడ్. దత్తాజీరావు గైక్వాడ్ పూర్తి పేరు దత్తాజీరావు కృష్ణారావు. అందరూ ఆయనను దత్తా గైక్వాడ్ అని పిలుస్తారు. 1952-1961 మధ్య భారత్ తరపున 11 టెస్టులు ఆడిన గైక్వాడ్.. 18.42 సగటుతో 350 పరుగులు చేశారు. 1959



## ఇషాన్ కిషన్‌పై వేటు తప్పదా?

గతేడాది డిసెంబర్ నుంచి టీమిండియా వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ భారత జట్టుకు దూరంగా ఉంటున్నాడు. ఈ ఏడాది ఆరంభంలో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లిన ఇషాన్.. సిరీస్ ఆరంభానికి ముందే స్వదేశానికి వచ్చాడు. అప్పటినుంచి బీసీసీఐ, భారత జట్టు మేనేజ్‌మెంట్‌తో టచ్‌లో లేడు. స్వదేశంలో ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ఇషాన్ అందుబాటులో ఉంటాడనుకున్నా.. అది జరగలేదు. చివరి మూడు టెస్టులకు ఇటీవల బీసీసీఐ సెలెక్టర్లు భారత జట్టును ప్రకటించినా.. అతడిది చోటు దక్కలేదు. కేఎస్ భరత్, ధృవ్ జోరెల్‌లు కీపర్‌గా కొనసాగారు.రెండో టెస్టు అనంతరం భారత హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతూ.. ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌కు ఎంపిక కావాలంటే ఇషాన్ కిషన్ కచ్చితంగా రంజీ ట్రోఫీ 2024లో ఆడాల్సిందే అని స్పష్టం చేశాడు. అయితే కిషన్ మాత్రం రాహుల్ వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకోకుండా.. బరోడాలో ఐపీఎల్ 2024 కోసం ప్రాక్టీస్ చేస్తున్నాడు. జార?ండ్ తరపున రంజీ ట్రోఫీ 2024లో బరిలో దిగే అవకాశం ఉన్నా.. కిషన్ ఐపీఎల్ కోసం సన్నద్ధమవుతున్నాడు. ఈ విషయంపై బీసీసీఐ సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఓ నివేదిక ప్రకారం.. ఇషాన్‌పై చర్యలకు బీసీసీఐ సిద్దమైనట్లు తెలుస్తోంది. 2024-25 ఏడాది గాను బీసీసీఐ ఆటగాళ్ల సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను త్వరలో ప్రకటించనుంది. వచ్చే ఏడాదికి ఇషాన్ కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని బీసీసీఐ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గ్రేడ్ సిలో ఉన్న అతడి కాంట్రాక్ట్‌ను పునరుద్ధరించే ఆలోచనలో బీసీసీఐ లేదట. 2022-23లో తొలిసారి ఇషాన్ బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకున్నాడు. ఏడాదికి కోటి రూపాయలు వార్షిక వేతనాన్ని అతడు అందుకుంటున్నాడు. ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ తరపున సత్తాచాటిన ఇషాన్.. జాతీయ జట్టులోకి వచ్చిన విషయం తెలిసిందే. భారత్ తరపున ఇప్పటివరకు ఇషాన్ 2 టెస్టులు, 27 వన్డేలు, 32 టీ20లు ఆడాడు.

## సర్ఫరాజ్ ఖాన్ అరంగేట్రం చేసేనా?

ఫిబ్రవరి 15 నుంచి రాజ్‌కోట్‌లో భారత్-ఇంగ్లండ్ మధ్య మూడో టెస్టు మ్యాచ్ జరగనుంది. మూడో టెస్టుకు కేఎల్ రాహుల్ జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. అతని స్థానంలో దేవదత్ పడిక్కల్‌ను జట్టులోకి తీసుకున్నారు. అలాగే, భారత స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ మొత్తం టెస్ట్ సిరీస్‌కు దూరంగా ఉన్నాడు. మూడో టెస్ట్ మ్యాచ్‌లో, ఇంగ్లండ్ జట్టు పూర్తి లయలో ఉన్నట్లు, చాలా బలంగా కనిపిస్తోంది. కాబట్టి, భారతదేశం బలమైన జట్టుతో మైదానంలోకి దిగవలసి ఉంటుంది. ఈ మ్యాచ్‌లో సర్ఫరాజ్ ఖాన్ అరంగేట్రం చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు.మూడో టెస్టు మ్యాచ్‌లో, యశస్వి జైస్వాల్ మరోసారి రోహిత్ శర్మతో కలిసి భారత ఇన్నింగ్స్‌ను ప్రారంభించనుండగా , శుభ్‌మాన్ గిల్ మూడో స్థానంలో బరిలోకి దిగనున్నాడు. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్‌ల గైర్హాజరీలో సర్ఫరాజ్ ఖాన్‌కు నాలుగో ర్యాంక్‌లో అవకాశం లభించవచ్చు. ఇదే జరిగితే ఈ మ్యాచ్ ద్వారా భారత్ తరపున టెస్టుల్లో అరంగేట్రం చేసే అవకాశం ఉంది. రజత్ పాటిదార్‌కు ఐదో నంబర్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం రావచ్చు, ఆరో స్థానంలో కేఎస్ భరత్ లేదా ధ్రువ్ జురైల్ ఆడే అవకాశం ఉంది.రవీంద్ర జడేజా మూడో టెస్టులో ఆడతాడా లేదా అనే విషయంపై స్పష్టత లేదు. అతను జట్టులోకి రాకపోతే, అక్షర్ పటేల్ ఏడవ స్థానంలో, ఆర్ అశ్విన్ ఎనిమిదో స్థానంలో ఉంటాడు. రెండో టెస్టులో కుల్దీప్ యాదవ్‌కు అవకాశం లభించింది. రాజ్‌కోట్ ట్రాక్, అతని గత ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుంటే, కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం దక్కనుంది. ఈ మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ ఇద్దరు ఫాస్ట్ బౌలర్‌లతో భారత్ రంగంలోకి దిగుతుంది.

## రికార్డుల్లోకెక్కిన భారత బౌలర్ కుల్వంత్ కేజ్రోలియా

భారత బౌలర్, మధ్యప్రదేశ్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ కుల్వంత్ కేజ్రోలియా రికార్డుల్లోకెక్కాడు. రంజీల్లో నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసిన మూడో క్రికెటర్‌గా అరుదైన రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీ 2024 సీజన్‌లో భాగంగా హోల్కర్ స్టేడియం వేదికగా బరోడాతో జరిగిన మ్యాచ్‌లో కుల్వంత్ ఈ రికార్డు నెలకొల్పాడు. బరోడా సెకండ్ ఇన్నింగ్స్ 95వ ఓవర్‌లో కుల్వంత్ ఈ ఘనతను అందుకున్నాడు. 95వ ఓవర్‌లోని 2, 3, 4, 5 బంతులకు కుల్వంత్ కేజ్రోలియా వికెట్స్ పడగొట్టాడు. మధ్యప్రదేశ్ బ్యాటర్లు షెష్వాత్ రావత్, మహేష్ పీతియా, భార్గవ్ భట్, ఆకాశ్ సింగ్‌లను ఔట్ చేశాడు. ఇంతకుముందు ఢిల్లీ బౌలర్ శంకర్ సైనీ (1988), జమ్మూ కశ్మీర్ బౌలర్ మొహమ్మద్ ముదాసిర్ (2018)లు రంజీల్లో వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీశారు. మధ్యప్రదేశ్ తరఫున హ్యాట్రిక్ సాధించిన మూడో బౌలర్‌గా.. రంజీల్లో హ్యాట్రిక్ సాధించిన 80వ క్రికెటర్‌గా కుల్వంత్ రికార్డుల్లోకెక్కాడు. నాలుగో బంతుల్లో నాలుగు వికెట్ల ఘనత అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు కేవలం ఐదుగురు మాత్రమే సాధించారు. శ్రీలంక మాజీ పేసర్ లసిత్ మలింగ, వెస్టిండీస్ వెటరన్ పేసర్ ఆండ్రీ రసెల్, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ అఫ్రిది, ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్, వెస్టిండీస్ ఆల్‌రౌండర్ జేసన్ హోల్డర్ ఈ అరుదైన రికార్డును నమోదు చేశారు. అంతర్జాతీయ క్రికెట్‌లో నాలుగో బంతుల్లో నాలుగు వికెట్ల ఘనత ఏ భారత బౌలర్‌పై లేదు.


## బాలీవుడ్ యాక్షన్ మూవీ త్వరలో ఓటీటీ స్ట్రీమింగ్‌కి !!




హృతిక్ రోషన్, దీపికా పదుకోన్ జంటగా నటించిన బాలీవుడ్ యాక్షన్ మూవీ ఫైటర్. ఈ మూవీకి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించాడు. గతేడాది దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ షారుక్ ఖాన్ హీరోగా తెరకెక్కించిన పఠాన్ మూవీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ అయింది.దీనితో ఫైటర్ మూవీకి విడుదలకు ముందు భారీ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి..భారీ అంచనాలతో ఈ ఏడాది రిపబ్లిక్ డే కానుకగా రిలీజ్ అయిన ఫైటర్ మూవీకి మిక్స్ టాక్ వచ్చింది. 19 రోజుల్లో ఈ మూవీ రూ.340 కోట్లు వసూలు చేసింది. సినిమాకు మిక్స్‌డ్ టాక్ వచ్చినా.. బాక్సాఫీస్ దగ్గర మాత్రం అద్భుతాలు చేయలేకపోయింది. ఇక ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ రిలీజ్ కు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్' ఈ సినిమా ఓటీటీ హక్కులను సొంతం చేసుకుంది.అయితేఫైటర్ మూవీ జనవరి 25న థియేటర్లలోకి రాగా.. రెండు నెలలోపే అంటే మార్చి 21న నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది.అయితే దీనిపై ఇప్పటి వరకూ అధికారిక సమాచారం ఏదీ రాలేదు. ఈ చిత్రంలో అనిల్ కపూర్ ఓ కీలకమైన పాత్ర పోషించారు.ఫైటర్ మూవీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సాహసాల చుట్టూ తిరుగుతుంది. పాకిస్థాన్ కు వ్యతిరేకంగా వచ్చిన మరో బాలీవుడ్ సినిమా కావడంతో ఆ దేశం నుంచి ఈ మూవీపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అయితే వీటికి మూవీ టీమ్ గట్టిగానే సమాధానం ఇచ్చింది.అయితే ఫైటర్ మూవీ ఈ మధ్య వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా ఎవరిపై చిత్రీకరించారో అదే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మూవీ టీమ్ కి పెద్ద షాక్ ఇచ్చింది. ఫైటర్ చిత్రంలో హృతిక్ రోషన్, దీపికా పదుకోన్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ యూనిఫాం ధరించి లిప్ లాక్ సన్నివేశాల్లో నటించారు. దీనిపై అభ్యంతరం తెలుపుతూ ఐఏఎఫ్ అధికారి వింగ్ కమాండర్ సౌమ్యదీప్ దాస్ నోటీసులు పంపించారు. ఐఏఎఫ్ యూనిఫాం కేవలం దుస్తులు మాత్రమే కాదని, విధి నిర్వహణ, దేశ భద్రత మరియు నిస్వార్థ సేవ పట్ల అచంచలమైన నిబద్ధతకు బలమైన చిహ్నామని ఆ నోటీసులో వారు పేర్కొన్నారు.అలాంటి ఉన్నతమైన దుస్తులు ధరించి లిప్ కిస్ పెట్టుకోవడం, శృంగారంతో బంధాలను ప్రోత్సహించే సన్నివేశానికి ఉపయోగించడం అంటే వాయుసేన అధికారులను కించపరచడమే అవుతుందని వారు అభిప్రాయపడ్డారు.



## త్వరలో మరో పోరాటానికి సిద్ధం




యంగ్ టైగర్ ఎన్టీఆర్ మరో వార్ కి రెడీ అవుతున్నాడు.. ఫిబ్రవరి 14 నుంచి దేవర నెక్స్ట్ షెడ్యూల్‌ని స్టార్ట్ చేయడానికి కొరటాల శివ అండ్ టీమ్ ప్రిపేర్ అవుతున్నారు. గత కొంతకాలంగా సైఫ్ అలీ ఖాన్ యాక్సిడెంట్ అయ్యి దేవర షూటింగ్ ఆగింది. ఎన్నికలు, సైఫ్ యాక్సిడెంట్ కారణంగా దేవర ఏప్రిల్ 5 నుంచి వెనక్కి వెళ్లింది. రిలీజ్ వాయిదా పడింది కాబట్టి ఇకపై దేవర షూటింగ్ లేట్‌గా కంప్లీట్ చేస్తారు అనుకుంటే కొరటాల-ఎన్టీఆర్‌లు సైఫ్ లేని పార్ట్‌ని కంప్లీట్ చేయడానికి సిద్ధమయ్యారు. సెకండ్ హీరోయిన్ కూడా ఈ లేటెస్ట్ షెడ్యూల్ లో జాయిన్ అయ్యే అవకాశం ఉంది. దేవర క్యారెక్టర్, సెకండ్ హీరోయిన్, ఇతర కాస్ట్ ఈ షెడ్యూల్ లో జాయిన్ అవ్వనున్నారు.

## మరింత అందంగా శ్రీముఖి

బుల్లితెరపై టాప్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం వరుసగా లు.. ఇటు రియాల్టీ షోలకు హోస్టింగ్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది ఈ అందాల యాంకరమ్మ. జులాయి తో నటిగా కెరీర్ ప్రారంభించిన శ్రీముఖి.. నేను శైలజ తో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్ని చిత్రాల్లో సహాయ నటిగా కనిపించి మెప్పించింది. చివరిసారిగా మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ మూవీలో కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. బుల్లితెరపై టాప్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం వరుసగా లు.. ఇటు రియాల్టీ షోలకు హోస్టింగ్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది ఈ అందాల యాంకరమ్మ. జులాయి తో నటిగా కెరీర్ ప్రారంభించిన శ్రీముఖి.. నేను శైలజ తో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్ని చిత్రాల్లో సహాయ నటిగా కనిపించి మెప్పించింది.చివరిసారిగా మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ మూవీలో కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు.ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో నిత్యం చురుకుగా ఉండే శ్రీముఖి.. ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తూ నెట్టింట సందడి చేస్తుంటుంది. తాజాగా షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి.పర్పుల్ కలర్ డ్రెస్ లో ఎంతో అందంగా మెరిసిపోతుంది రాములమ్మ. స్టార్ మాలో వస్తున్న సూపర్ సింగర్స్ షో కోసం ఇలా ముస్తాబయ్యింది శ్రీముఖి. ఎంతో అందంగా ఉంది కదా.

సినిమా


## ఓవర్సీస్‌లో వంద కోట్లు బిజినెస్‌పై ప్రభాస్ కన్ను



రిలీజ్‌కి దగ్గర పడుతుంటే ఔట్‌పుట్ ఎలా వచ్చింది? సెన్సార్ ఏం ఇచ్చింది? అనే విషయాల మీద ఎంత కాన్‌సెన్‌ట్రేషన్ ఉంటుందో, ఏరియాల వైజ్ బిజినెస్ ఎంత జరుగుతోంది? ఈ హీరోకి ఆయా ఏరియాల్లో ఎంత మార్కెట్ ఉంది? ఇంతకు ముందు అక్కడ ఏ ఏరియాలు టాప్ రేంజ్‌లో బిజినెస్ చేశాయి... అనే విషయాల మీద కూడా ఇంట్రస్ట్ అదే రేంజ్‌లో ఉంటుంది. ఇప్పుడు కల్కి విషయంలో సేమ్ డిస్కషన్ షురూ అయింది. తెలుగు ల ప్రీ రిలీజ్ బిజినెస్‌ల గురించి మాట్లాడుకోవాల్సి వస్తే ట్రిపుల్ ఆర్‌ని ఇగ్నోర్ చేయలేం.
రిలీజ్‌కి దగ్గర పడుతుంటే ఔట్‌పుట్ ఎలా వచ్చింది? సెన్సార్ ఏం ఇచ్చింది? అనే విషయాల మీద ఎంత కాన్‌సెన్‌ట్రేషన్ ఉంటుందో, ఏరియాల వైజ్ బిజినెస్ ఎంత జరుగుతోంది? ఈ హీరోకి ఆయా ఏరియాల్లో ఎంత మార్కెట్ ఉంది? ఇంతకు ముందు అక్కడ ఏ లు టాప్ రేంజ్‌లో బిజినెస్ చేశాయి... అనే విషయాల మీద కూడా ఇంట్రస్ట్ అదే రేంజ్‌లో ఉంటుంది. ఇప్పుడు కల్కి విషయంలో సేమ్ డిస్కషన్ షురూ అయింది. తెలుగు ల ప్రీ రిలీజ్ బిజినెస్‌ల గురించి మాట్లాడుకోవాల్సి వస్తే ట్రిపుల్ ఆర్‌ని ఇగ్నోర్ చేయలేం. దాదాపు 450 కోట్ల బిజినెస్ చేసి చూపించి అందరి చేతా వావ్ అనిపించారు జక్కన్న. తారక్, చెర్రీ హీరోలుగా నటించిన ట్రిపుల్ ఆర్ కు ప్రీ రిలీజ్ క్రేజ్ మామూలుగా లేదు. ఆ కరిష్మాని క్యాష్ చేసుకున్నారు మేకర్స్. ఇప్పుడు అంతకు మించిన క్రేజ్ మాకుంది అని అంటున్నారు కల్కి ప్రొడ్యూసర్స్. ప్యాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్టామినాను కల్కి 2898 ఏడీ ప్రీ రిలీజ్ బిజినెస్‌లతో ప్రూవ్ చేస్తామంటున్నారు. ఒక్క ఓవర్సీస్‌లోనే దాదాపు 100 కోట్లకు పైగా బిజినెస్‌ని టార్గెట్ చేస్తోంది టీమ్.

## అలాంటి పాత్ర ఇవ్వకండి

దయచేసి నాకు మీ లో అవకాశం ఇవ్వకండి అంటూ సందీప్‌రెడ్డి వంగాను ఉద్దేశించి రిక్వెస్ట్ చేశారు కంగనా రనౌత్. చాలా మంది హీరోయిన్లు కెరీర్‌లో కొన్ని లాంగ్వేజె స్‌కి పరిమితమవుతుంటారు. కానీ శోభిత ధూళిపాళ అలా కాదు. నార్త్ కి వెళ్లకముందే, అక్కడివారితో మంచి బాండింగ్ క్రియేట్ చేసుకుంటున్నారు నటి కీర్తి సురేష్. జాన్వీ, కీర్తి మధ్య జరిగిన సంభాషణ ఆకట్టుకుంటో ంది. దయచేసి నాకు మీలో అవకాశం ఇవ్వకండి అంటూ సందీప్‌రెడ్డి వంగాను ఉద్దేశించి రిక్వెస్ట్ చేశారు కంగనా రనౌత్. ఒకవేళ తన మాట కాదని సందీప్ ఛాన్స్ ఇస్తే, ఆయన ల్లోని ఆల్ఫా మేల్ కేరక్టర్లు ఫెమినిస్టులుగా మారిపోవాల్సి వస్తుందని, అలాంటప్పుడులు ఫ్లాప్ అవుతాయని అన్నారు. సందీప్ డైరక్ట్ చేసిన యానిమల్ మీద కంగన విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ఆ మాటలకు స్పోర్టివ్‌గా రియాక్ట్ అయిన సందీప్ రెడ్డి వంగా వ్యక్తిత్వాన్ని ప్రశంసించారు కంగన. చాలా మంది హీరోయిన్లు కెరీర్‌లో కొన్ని లాంగ్వే జెస్‌కి పరిమితమవు తుంటారు. కానీ శోభిత ధూళిపాళ అలా కాదు. ఏ భాషలో ఏ కథ నచ్చితే అక్కడ చేసుకుంటూ ముందుకెళ్తుంటారు. తెలుగు, తమిళ్, హిందీను దాటేసి హాలీవుడ్ తలుపు తట్టేశారు తెలుగమ్మాయి శోభిత.కథ వినగానే డిఫరెంట్‌గా అనిపిస్తే చాలు, ఇంకా కూడా భాషల ను, సరిహద్దులను గురించి ఆలోచించే పరిస్థితి లేదంటు న్నారు శోభిత. లేటెస్ట్ ప్రాజెక్ట్ మంకీ మ్యాన్ తన మీద తనకున్న నమ్మకాన్ని మరింతగా పెంచిందని చెప్పారు. యాక్టింగ్‌కి స్కోప్ ఉన్న కేరక్టర్ చేసినప్పుడు ఆ ఆనందమే వేరుగా ఉంటుందని అంటున్నారు శోభిత. నార్త్ కి వెళ్లకముందే, అక్కడివారితో మంచి బాండింగ్ క్రియేట్ చేసుకుంటున్నారు నటి కీర్తి సురేష్. ఆమె హీరోయిన్‌గా అట్లీ ప్రొడక్షన్‌లో నటిస్తున్న బేబీ జాన్. ఈ టీజర్ గురించి కీర్తి పెట్టిన స్టేటస్‌కి జాన్వీ స్పందించారు. అందులోనూ హీరో వరుణ్‌ధావన్ సెంట్రిక్‌గా ఇంట్రస్టింగ్ కాన్వర్జేషన్ నడిచింది. ఎక్స్ క్యూజ్‌మీ బేబీ జాన్, వాట్ హావ్ యు డన్ టు బేబీ వరుణ్ ధావన్ అంటూ జాన్వీ ప్రశ్నించారు. ఇందుకు... 'దేర్ ఈజ్ నో బేబీ వరుణ్‌ధావన్" అంటూ సరదాగా స్పందించా రు కీర్తి. జాన్వీ, కీర్తి మధ్య జరిగిన సంభాషణ ఆకట్టుకుంటోంది.



జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
14 ఫిబ్రవరి 2024

# కాళేశ్వరం వెళ్లాల్సిన అవసరమేముంది?

- మంత్రులు, ఇంజనీర్లు కాళేశ్వరం నివేదిక ఎప్పుడో ఇచ్చారు
- కోనరావుపేట ప్రజాహిత యాత్రలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై సంజయ్ మండిపాటు





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మంత్రులు హెలికాప్టర్ లో కాళేశ్వరం వెళ్లొచ్చారని, ఇంజనీరింగ్ నిపుణుల బృందం వెళ్లి విచారణ జరిపి నివేదిక కూడా ఇచ్చిందని, కేంద్ర కూడా ప్రాజెక్టును సందర్శించి నివేదిక ఇచ్చిన మళ్లీ సీఎం సహా మంత్రులంతా కాళేశ్వరం వెళ్లాల్సిన అవసరం ఏముందని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రశ్నించారు. కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ పార్టీ,క్రిష్ణా నీటిపై నల్గొండలో సభ పేరుతో బీఆర్ఎస్ పార్టీలు నాటకాలాడుతున్నయన్నారు. విలువైన అసెంబ్లీ సమయాన్ని వృధా చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేశాయన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృదా చేసిన కేసీఆర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పు చేశానని ముక్కు నేలకు రాసి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయనందుకు కాంగ్రెస్ పార్టీ కూడా క్షమాపణ కోరాలన్నారు.మోదీ ప్రభుత్వం 2.4 లక్షల ఇండ్లు తెలంగాణకు ఇస్తే కేసీఆర్ ఒక్క డబుల్ బెడ్రూం కట్టియ్యలేదన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని, రైతులకు రుణమాఫీ రూ 2 లక్షలు, ఎకరాకు రూ15 వేల చొప్పున రైతు బంధు ఇయ్యలేదని, 6 గ్యారంటీలకు దిక్కులేదన్నారు. మీరు ఓట్లేసి గెలిపిస్తే కాంగ్రెస్ చేసిన మేలు ఏందని ప్రశ్నించారు.మోదీ ప్రభుత్వం తెలంగాణ కోసం భారీ ఎత్తున నిధులిచ్చిందని వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి రూ.575 కోట్ల 91 లక్షలిచ్చిందని, ఈ ఒక్క మండలానికి ఉపాధి హామీ కింద రూ 48 కోట్ల 25 లక్షలిచ్చిందన్నారు. రోడ్ల మెటీరీయల్ కోసం రూ 23 కోట్ల 25 లక్షలు, మొక్కల పెంపకానికి 33 కోట్ల 91 లక్షలిచ్చిందని, ఆ నిధులేమైనయని అడిగితే వర్షాలకు మొక్కలు కొట్టుకుపోయాయని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నరు. మీరే ఆలోచించండి. ఇతర పనుల కోసం రూ.19 కోట్ల 52 లక్షలు, చెత్త సేకరణ కోసం రూ.16 లక్షలు, టాయిలెట్ల కోసం 2 కోట్లకుపైగా, కిసాన్ సమ్మాన్ నిధి రోడ్ల కోసం రూ.3 కోట్లు ఇచ్చినమన్నారు.కొనరావుపేట గ్రామానికి రూ.9 కోట్లకు పైగా నిధులిచ్చినమన్నారు. బండి సంజయ్ చెప్పింది తప్పయితే నాపై కేసు పెట్టండని, కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలను మీరేమిచ్చారని నిలదీయందన్నారు. మేం ఇన్ని పనులు చేస్తుంటే.. ఇన్ని నిధులు ఇస్తుంటే బీజేపీకి ఓటేయకపోవడం ఎంత బాధాకరమన్నారు. అసెంబ్లీలో కాంగ్రెసోళ్లు కాళేశ్వరం మీద డ్రామాలాడుతోందని, బీఆర్ఎస్ నేతలు కృష్ణ నీటిపై నాటకాలాడుతున్నరన్నారు. అసెంబ్లీలో నిమిషానికి రూ.20 వేలు ఖర్చవుతుందని, ఈ లెక్కన సభ నిర్వహణ కోసం కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ప్రజా సమస్యలను, వాళ్లకిచ్చిన హామీలను గాలికొదిలేశారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒకరి ముఖాలు ఒకరు టీవీల్లో కన్పించేందుకు పోటీలు పడి డ్రామాలాడుతున్నరని, ఒకరికొకరు తిట్టుకుంటరు తప్ప వాటిపై చర్యలుండవని ప్రజలకు ఇచ్చిన హామీలను పట్టించుకోరన్నారు. 10 ఏళ్ల పాలనలో కేసీఆర్ ఆస్తులు పెరిగినయే తప్ప ప్రజల ఆస్తులు పెరిగినయా, బీఆర్ఎస్ నేతలు గుడిని మింగితే, కాంగ్రెసోళ్లు గుడి లింగాన్ని కూడా మింగేస్తరన్నారు. కృష్ణ నీటిపై బీఆర్ఎస్ సభలు పెట్టి డ్రామాలాడుతోందని, కాళేశ్వరం వెళ్లి కాంగ్రెస్ నాటకాలాడుతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఇప్పటికే కాంగ్రెస్ మంత్రుల బృందం హెలికాప్టర్ లో పర్యటించి వచ్చిందని, ఇంజనీరింగ్ నిపుణుల బృందం వెళ్లి నివేదిక కూడా ఇచ్చిందని, ఇప్పుడు మళ్లీ వెళ్లి ఏం చేస్తారు నాటకాలాడటం తప్ప.. అని ప్రశ్నించారు. కాళేశ్వరం వల్ల రూ.లక్ష కోట్ల ప్రజాధనం వృధా అయ్యింది, అధికారంలోకి వస్తే సీబీఐ విచారణ జరిపిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఆ పని చేయడం లేదన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణకు సీజే అంగీకరించలేదు కాబట్టి తక్షణమే సీబీఐ విచారణ కోరాలని,అప్పుడే చిత్తశుద్ధి నిరూపించారు.నాగారంలో శిక్షణా కేంద్రం పేరుతో యువతకు ఉద్యోగ, ఉపాధి కోసం శిక్షణ ఇస్తుండటం హర్షణీయమన్నారు. ఆయన వెంట రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్, ఎర్రం మహేష్ లతోపాటు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డ్‌లో నియామకాలు చేపట్టాలి

- కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి సిపిఐ(ఎం) బహిరంగ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** కంటోన్మెంట్ బోర్డులో నియామకాలు వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ లో వివిధ హోదాల్లో పని చేస్తూ 102 మంది ఉద్యోగులు చనిపోయారని, వీరిలో 80 శాతం మంది పారిశుధ్య విభాగంలో పనిచేస్తూ చనిపోయిన బలహీనవర్గాల కుటుంబాలకు చెందిన వారేనని పేర్కొన్నారు. చనిపోయిన కుటుంబాలకు చెందిన వారిని కారుణ్య నియామకం కింద ప్రతి ఏటా 5 శాతం మందిని నియమించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ పదేళ్ల బిజెపి పాలనలో ఒక్కరిని కూడా నియమించకుండా కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని గుర్తు చేశారు. కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగుల సంఘం ఆందోళనలు చేసిన సందర్భంగా తక్షణమే నియామకాలు చేపడతామని వాగ్దానం చేసిన రక్షణ శాఖ అధికారులు తమ మాటను నిలబెట్టుకోలేదని, కారుణ్య నియామకాల వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. 2022లో విజ్ఞాపన పత్రమిచ్చామని, నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు తమ నియామకాల కోసం కంటోన్మెంట్ బోర్డు అధికారుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని, త్వరలోనే నియామకాలు చేపడతామని చెబుతూ అధికారులు కాలం వెల్లబుచ్చుతున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిందంటే తమ నియామకాలు ఆగిపోతాయని మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని, ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే కారుణ్య నియామకాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## మంత్రి సీతక్క సహకారంతో పొట్లపురం రోడ్డు



**కొత్తగూడ ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నటువంటి ములుగు నియోజక వర్గంలోని కొత్తగూడ, గంగారం మండలాలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయి. ప్రజల అభిమానంతో ములుగు నుండి గెలిచి మంత్రి హోదాలో ఉన్న సీతక్క చొరవతో కొత్తగూడ మండలం కోనాపూర్ గ్రామం నుండి ములుగు జిల్లా పొట్లపురం గ్రామం కు తాత్కాలిక 18 కిలోమీటర్ల రోడ్డు మార్గం పూర్తి కావడంతో ములుగు జిల్లాలోని మేడారం జాతరకు వెళ్లే భక్తులు తక్కువ సమయంలో మేడారం జాతరకు వెళ్లడానికి అవకాశం ఉండడం తో సమ్మక్క సారక్క భక్తులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ మార్గంతో 25 నిమిషాల్లో ములుగు నియోజకవర్గ కేంద్రానికి చేరుకునే అవకాశం ఉంది.చిరకాలంగా ఎదురు చుసిన రోడ్డు రావడం పట్ల స్థానిక కోనాపూర్ ప్రజలు మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మేడారం భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- ప్రమాద ప్రదేశాలలో హెచ్చరిక బోర్డ్ లు ఏర్పాటు చేయాలి
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క




**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 13 (జనం సాక్షి):** మేడారం జాతర కు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని పంచాయితీ రాజ్, గ్రామీణభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి దనసరి అనసూయ సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా.ఎ.శరత్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్‌తో కలిసి మేడారం హరిత హోటల్‌లో అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ మేడారం జాతరకు వివిధ సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా జంపన్న వాగు పరిసర ప్రాంతాలలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రమాద స్థలాలను ముందుగానే గుర్తించి హెచ్చరిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలని అన్నారు.పారిశుద్ధ్యం, త్రాగునీటి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్టాళ్ళ వద్ద డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని,పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజన సంస్కృతి,సాంప్రదాయాలు ప్రపంచానికి తెలిసే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు, ఫ్లడ్ లైట్లు, త్రాగునీరు, టాయిలెట్ తదితర అన్ని చర్యలు చేపట్టాలన్నారు.క్షౌరశాలలో క్షురకులు భక్తుల నుండి అధిక మొత్తం వసూలు చేయకుండా ఒకే మొత్తంను నిర్ణయించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలన్నారు. భక్తులకు చేపడుతున్న సౌకర్యాల కల్పనలో రాజీపడవద్దని, ప్రతి అంశంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. వన దేవతలను దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా.ఎ.శరత్ మాట్లాడుతూ మేడారం జాతర లో జంపన్న వాగు,చిలకల గుట్ట,అమ్మవార్ల గద్దెల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జాతర విధులు నిర్వర్తించే సిబ్బంది ఎవరికి కేటాయించిన స్థానాలలో మాత్రమే విధులు నిర్వహించేలా సెక్టోరల్,జోనల్ అధికారులు చూడాలని భక్తులు అమ్మవార్లను దర్శించుకునే సమయం లో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతర ప్రతిష్ట గిరిజన సాంప్రదాయాలకు భంగం కలగకుండా జాతర నిర్వహించడానికి ప్రతి ఒక్క అధికారి సహకరించాలని అన్నారు.జాతరలో విధులు నిర్వర్తించే కార్మికులకు విధులు నిర్వహించే చోటే వసతి భోజన సదుపాయం కల్పించాలని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు.ఈ జాతరలో సంబంధిత శాఖల ప్రోటోకాల్ అధికారులను ఏర్పాటు చేసే విధంగా చూడాలని జిల్లా ఎస్పీకి కొరారు. జాతర పరిసర గ్రామాలలోని మూగజీవాలకు ఎలాంటి హాని కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ జాతరలో వైద్య సేవలు అందించడం కోసం 40 బైక్ అంబులెన్స్‌ల ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డీ,దేవాదాయ శాఖ అధికారి రాజేందర్, ఇంజనీ రింగ్ అధికారులు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతర పనులను పరిశీలించిన పరిశీలించిన డాక్టర్ ఎ.శరత్



**తాడ్వాయి - మేడారం, ఫిబ్రవరి 13(జనంసాక్షి) :** మంగళవారం మేడారం జాతర పనులను గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా ఎ శరత్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి పరిశీలించారు. మేడారం అమ్మవార్ల గద్దెల ఆలయ పరిసరాల్లో జాతరకు వచ్చే ముఖ్య అతిథుల కోసం ఏర్పాటుచేసిన కంటైనర్ అతిథి గృహాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణాన్ని క్యూ లైన్ లను పరిశీలించి జిల్లా కలెక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ జాతరకు భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున 60 ఎకరాలలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి భక్తుల కోసం టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. గత జాతరలో 40 ఎకరాలలో ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈసారి మాత్రం మరో 20 ఎకరాలను కలుపుకొని 60 ఎకరాలలో ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ఆరువేల బస్సులను నడపనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, దేవదాయశాఖ అధికారి రాజేందర్, స్థానిక ఎమ్మార్వో రవీందర్, ప్రోటోకాల్ అధికారి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అజిత్ మహమ్మద్‌కు ఘనసన్మానం



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బిల్డింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన , సంరక్ష హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్, డాక్టర్ అజిత్ మహమ్మద్ కు మంగళవారం వరంగల్ సంరక్ష హాస్పిటల్‌లో నిర్వహించారు. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ దొడ్డా రమేశ్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దిడ్డి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అజిత్ మహమ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో స్టేట్ ఐఎంఏతో సంప్రదించి, ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు. అందరి సహకారంతో టిఎస్ఎంసి బిల్డింగ్ నిర్మాణం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో చేపట్టి పూర్తి చేస్తామన్నారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో డాక్టర్లు పోలా నటరాజ్, బందెల మోహన్ రావు, కస్తూరి ప్రమీల, లక్ష్మీదీపక్, శ్రవణ్ కుమార్, రవి, కుమార్,శ్రీనివాస్, హరీష్, మేఘన, శ్రావ్య రెడ్డి, పోలా మహేష్, సురేష్, అభినయ్, విద్యాధరి, క్రిష్ణ, సుమంత్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ అజిత్ మహమ్మద్‌ను ఘనంగా బొకేలతో, శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేసి, మొమెంటోతో సత్కరించారు.

# భక్తుల ఇంటికే మేడారం సమ్మక్క సారలమ్మ ప్రసాదం

- పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టిన టీఎస్ఆర్టీసీ
- ఈ నెల 14 నుంచి 25వ తేది వరకు బుకింగ్ చేసుకునే సదుపాయం




**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** తెలంగాణ కుంభమేళాగా ప్రాచుర్యం పొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లలేని భక్తుల కోసం ఒక పవిత్ర కార్యానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) శ్రీకారం చుట్టింది. గత జాతరలో మాదిరిగానే ఈసారీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తుల ఇంటికి చేర్చే సేవను అందిస్తోంది. ఈ మేరకు దేవాదాయ శాఖతో టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం ఒక ఒప్పందం కుదుర్చుకుంది. దేవస్థానం నుంచి అమ్మవార్ల ప్రసాదంతో పాటు పసుపు, కుంకుమను భక్తులకు సంస్థ అందజేయనుంది. మేడారం మహా జాతర ఈ నెల 21 నుంచి 24వ తేది వరకు జరుగుతుం డగా.. ఈ నెల 14 నుంచి 25వ తేది వరకు ఆన్‌లైన్/ఆఫ్ లైన్ లో అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తులు బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని టీఎస్ఆర్టీసీ కల్పించింది. భక్తులు రూ.299 చెల్లించి సమీపంలోని టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్(కార్గో) కౌంటర్లలో, పీసీసీ ఏజెంట్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ల వద్ద మేడారం ప్రసాదాన్ని బుకింగ్ చేసుకోవచ్చు. https://rb.gy/q5rj68 లింక్ పై క్లిక్ చేసిగానీ లేదా పేటీఎం ఇన్ సైడర్ యాప్ లోనూ అమ్మవార్ల ప్రసాదాన్ని ఆర్డర్ ఇవ్వొచ్చు. “రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకోలేని భక్తులకు ప్రసాదం(బంగారం) అందజేయాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. బుకింగ్ చేసుకునే భక్తులకు ప్రసాదంతో పాటు అమ్మవార్ల పసుపు, కుంకుమను అందజేస్తాం. ఈ బుకింగ్ సదుపాయం తెలంగాణలో మాత్రమే అందుబా టులో ఉంటుంది. బుక్ చేసుకున్న భక్తులకు మేడారం జాతర అనంతరం నేరుగా వారి ఇంటికే ప్రసాదాన్ని సంస్థ అందజేస్తుంది.” అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు.

రాష్ట్రంలోని అన్ని లాజిస్టిక్స్ (కార్గో) కౌంటర్లలో ఈ సేవ అందుబాటులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పీసీసీ ఏజెంట్స్ తో పాటు డిపోల పరిధిలో విధులు నిర్వర్తించే మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లను సంప్రదించి ప్రసాదాన్ని ఆర్డర్ ఇవ్వొచ్చని తెలిపారు. లాజిస్టిక్స్ కేంద్రాలకు వెళ్లలేని భక్తులు ఆన్ లైన్ లో పేటీఎం ఇన్ సైడర్ పోర్టల్ లో గానీ యాప్ లోనూ సులువుగా ప్రసాదాన్ని బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఆన్ లైన్ బుకింగ్ సమయంలో భక్తులు తమ సరైన చిరునామా, పిన్ కోడ్, ఫోన్ నంబర్ ను తప్పనిసరిగా నమోదుచేయాలన్నారు. మేడారం ప్రసాద బుకింగ్ కు సంబంధించిన పూర్తి వివరాలకు సమీపంలోని లాజిస్టిక్స్ కౌంటర్లను గానీ, టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లైన 040-69440069, 040-69440000, 040-23450033 సంప్రదించాలని సూచించారు.

## మూఢనమ్మకాలతో ఇద్దరి తల్లీకొడుకు దారుణ హత్య





**కొత్తగూడ, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** మూఢనమ్మకాలతో మూర్ఖంగా ప్రవర్తించి మంత్రాల నెపంతో తల్లి కొడుకుల ప్రాణాలు తీసిన మూర్ఖుడు ప్రశాంతంగా ఉన్న పల్లెలో చేతబడులు చేస్తున్నారని ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరిని అందరూ చూస్తుండగానే ప్రధాన రహదారిపై కిరాతకంగా హత్య చేసిన ఘటన మహబూబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది.పూర్తి వివరాల్లోకి వెళితే గూడూరు మండలం బొల్లెపల్లి గ్రామానికి చెందిన తల్లి ఆలకుంట్ల సమ్మక్క(50) కొడుకు ఆలకుంట్ల సమ్మయ్య (35)లను అదే గ్రామానికి చెందిన కుమారస్వామి అనే వ్యక్తి ఇనుప కడ్డీతో తలపై అతి కిరాతకంగా కొట్టి ఇద్దరినీ హత్య చేసినట్లుగా తెలుస్తోంది. కొన్ని సంవత్సరాలుగా ఇరు కుటుంబాల్లో గొడవలు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. నిందితుని కుటుంబ సభ్యులపై మంత్రాలు చేస్తున్నారని కక్షతో కుమారస్వామి ఈ హత్యలు చేసినట్లుగా గ్రామస్తులు తెలుపుతున్నారు. హత్య చేసిన నిందితుడు కుమారస్వామిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## జెఇఇ మెయిన్ పరీక్షలో బీసీ ఇంటర్ విద్యార్థుల జయకేతనం

- ఉత్తీర్ణత సాధించిన 50మంది బాలికలు, 48మంది బాలురు
- అభినందించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి, ప్రిన్సిపల్ కార్యదర్శి, ఎంజెపి సోసైటీకార్యదర్శి



E. VAISHNAVI - 96.78 240310363290
G. SREEHITHA-93.5 240310252182
B. VAISHNAVI - 93.5 240310261976
B. MEGHANA - 91.5 240310018333
K. SHIREESHA -89.2 2403106737333
A. MEGHANA - 88.8 240310382598



N. KAVERI - 86 240310097695

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా మొదటి విడతలో జరిగిన జెఇఇ మెయిన్ ప్రవేశ పరీక్షలో బీసీ గురుకుల ఇంటర్ విద్యార్థులు 248 మంది హాజరువఅవ్వగా అందులో 98మంది తమ ప్రతిభను చాటారు. అందులో 50 మంది బాలికలు, 48 మంది బాలురు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఇ.వైష్ణవి (96.78), జి. శ్రీహిత (93.5), బి. వైష్ణవి (93.5), బి.మేఘన (91.5) కె.శిరీష(89.2), ఎ.మేఘన (88.8), ఎన్.కావేరి(86) శాతం మార్కులు సాధించారు. బాలుర విభాగంలో కె. శ్రీనివాస్(97.51), కెవిఎన్. నీహాల్ (95.49), కె.అఖిల్(94.53), బి.నిఖిల్ (94.42) శాతం మార్కులు సాధించారు. అత్యుత్తమ ప్రతిభను చూపిన విద్యార్థినీ, విద్యార్థులను, బోధనా సిబ్బందిని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రిన్సిపల్ కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఐఎఎస్, ఎంజెపి సోసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్యబట్టు అభినందించారు.

## దాడి చేసిన వ్యక్తుల అరెస్టు

**పాలకుర్తి, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** భూ తగాదాలతో వ్యక్తిపై దాడి చేసి హత్య చేసేందుకు యత్నించిన వ్యక్తులను అరెస్టు చేశామని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. పాలకుర్తి సర్కిల్ కార్యాలయంలో పాలకుర్తి ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్‌తో కలిసి నిందితులను అరెస్టు చేశారు. లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన గుట్టి బిక్షపతి పై అదే గ్రామానికి చెందిన మజ్జిగ యాదగిరి, మజ్జిగ వీరస్వామి లు గొడ్డలితో ఈనెల 12న దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించారని తెలిపారు. బిక్షపతి, మెడపై కాలుకు గాయాలయ్యాయని వివరించారు.



Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105